గేదెలకు లంచం ఏసీబీకి చిక్కిన పశు వైద్యాధికారి..! 3

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

వీధి కుక్కలు కరవడంతో విద్యార్థికి తీవ్ర గాయాలు 4

సూర్యాపేట | మంగళవారం | 01-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 218 | పేజీలు: 4 | వెల: రూ.1/-

55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చాం

డిఎస్సీ ఫలితాలు విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డి

# 9న డీఎస్సీ నియామక పత్రాలు

హైదరాబాద్,సెప్టెంబర్30 ( నిజం చెపుతాం

అక్టోబర్ 9వ తేదీన ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ నియామక పత్రాలు అందజేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం సచివాలయంలో డీఎస్సీ పరీక్షల ఫలితాలను సిఎం రేవంత్ విడుదల చేసారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు ఇచ్చామని తెలిపారు. 1:3 నిష్పత్తిలో వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు. అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇస్తామని ప్రకటించారు. పదేళ్లలో గత ప్రభుత్వం ఒకే ఒక్క డీఎస్సీ ఇచ్చిందని విమర్శించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, త్వరలోనే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు.డీఎస్సీ 2024 ఫలితాలను విడుదల చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు పరిస్థితులు ఖాళీలు చూసుకొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ అనేది నిరంతరం సాగేదని అన్నారు. ఇప్పుడు డీఎస్సీ ప్రక్రియ నియామక ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇందులో ఉన్న మిగిలిపోయే ఖాళీలు, కొత్తగా ఏర్పడే ఖాళీలు తెప్పించు కొని డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కచ్చితంగా ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారమే ఉద్యోగాలు నియామకాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఏ ఉద్యోగం కూడా ఖాళీ లేకుండా భర్తీ చేస్తామని అన్నారు. త్వరలోనే గ్రూప్ 1 రిజల్ట్స్ కూడా ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసింది కానీ అక్కడ కనీస వసతులు కల్పించడంలో పూర్తి ఫెయిల్ అయిందన్నారు. పిట్టగూళ్లలో, పౌల్ట్రీ ఫామ్‌లో పేదల పిల్లలను వదిలేశారని ఆరోపించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్ ప్రకటించారు. ప్రతి నియోజకవర్గానికి ఇరవై నుంచి ఇరవై ఐదు ఎకరాలల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనార్టీ విద్యార్థులను ఒకే చోట విద్యను అందించబోతున్నామని తెలిపారు. యూనివర్శిటీ స్థాయిలో ఈ రెసిడెన్సియల్ స్కూల్స్ ఉంటాయని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద ముందుగా కొడంగల్, మధిరలో ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటికే పనులు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. టెట్ తర్వాతనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలోనే గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఉద్యోగాల భర్తీకి కృషి చేశారని అన్నారు. వారికి అభినందనలు తెలిపారు. 26ఆప్షన్ కింద డీఎస్సీ నిర్వహించామని వివరించారు. 1:3ప్రాతిపాదికన ఫలితాల ప్రకటించిన తర్వాత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. దసరా లోపే 9అక్టోబర్ నాడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకే ఒక్క నోటిఫికేషన్ వేసిందని మండిపడ్డారు.

మాజీ సీఎం కేసీఆర్ కేవలం 7, 857 టీచర్లను మాత్రమే నియమించారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి వల్ల పేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మీద పెట్టేది ఖర్చు కాదని తెలిపారు. పది నెలల్లోనే 11062 టీచర్ల భర్తీకి తాము కృషి చేశామని అన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు.తమ ప్రభుత్వం వచ్చిన అనతికాలంలోనే 30వేల ఉద్యోగ పత్రాలు అందజేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. గురుకులాల గురించి కేసీఆర్ చెప్పారని..కానీ మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.oo






# దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి

- శ్రీవారి లడ్డూలో కల్తీ జరిగిందని ఎలా గుర్తించారు
- లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై ఆధారాలు ఉన్నాయా
- వివరాలు తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారు
- ప్రస్తుత పరిస్తితుల్లో సిట్ దర్యాప్తుపై అనుమానాలు
- సుప్రీం ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30( నిజం చెపుతాం

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవు పలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ నెయ్యిని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్ట్ నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మాసనం అభిప్రాయపడింది.

# ప్రాయశ్చిత్త దీక్షను ముగించనున్న పవన్ కళ్యాణ్

- నేటి సాయంత్రి తిరుపతికి రాక..అలిపిరి వద్ద పూజలు
- మెట్ల మార్గంలో రాత్రికి తిరుమలకు చేరుకోనున్న పవన్

తిరుమల,సెప్టెంబర్30నిజం చెపుతాం

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం తిరుమలకు రానున్నారు. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన ఉపము ఖ్యమంత్రి.. ప్రాయశ్చిత్త దీక్ష విరమణ సందర్భంగా తిరుమలకు వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు తిరుమల్లోనే ఉండనున్నారు. సాయంత్రం అలిపిరి పాదాల మండపం వద్ద ప్రత్యేక పూజలు చేయనున్నారు. రాత్రి నడక మార్గం గుండా తిరుమలకు పవన్ చేరుకోనున్నారు. అక్టోబర్ 2 ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.దర్శనాంతరం లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. అక్కడి నుంచి వెంగమాంబ అన్నదాన సత్రానికి చేరుకుని భక్తులకు అందించే అన్న ప్రసాదాలను పరిశీలిస్తారు. క్యూలైన్లను పరిశీలించనున్నారు. అనంతరం టీటీడీ అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. బుధవారం రాత్రి కూడా కొండపైనే బస చేస్తారు. ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష గురువారానికి పూర్తవుతుంది. దీక్ష విరమణ అనంతరం గురువారం సాయంత్రం 4 గంటలకు కొండ కిందకు చేరుకుంటారు. తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన వారాహి సభలో పాల్గొంటారు. అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణమవుతారు. కాగా.. ఏడుకొండలవాడు కొలువైన క్షేత్రం తిరుమలలో ఎంతో పవిత్రంగా భావించే లడ్డూలో అపవిత్ర పదార్థాలు వాడారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ అపచారానికి ప్రాయశ్చిత్తంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 22 నుంచి 11 రోజులపాటు ఆయన ప్రాయశ్చిత దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపట్టారు. దీక్ష విరమణ కోసం తిరుమల కొండకు వెళ్లనున్న పవన్.. స్వామివారిని దర్శించుకుని దీక్షను విరమించనున్నారు.'ఏడుకొండలవాడా..! క్షమించు. అమృతతుల్యంగా... పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం గత పాలకులు వికృత పోకడల ఫలితంగా అపవిత్రమైంది.

# ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్ 30నిజం చెపుతాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి బయల్దేరారు. ఇటీవల జమ్ముకశ్మీర్ ఎన్నికల ప్రచారంలో అస్వస్థతకు గురైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మంగళవారం ఆయన పరామర్శించనున్నారు. ఆ తర్వాత ఢిల్లీలోని పార్టీ ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన తదితర అంశాలపై ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో, ఈ నిర్ణయం తీసుకోవడం వెనక ఉన్న కారణాలను ఆయన అధిష్ఠానానికి వివరించే అవకాశముంది.

# ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్



- రుణామఫీపై రైతులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇందిరాపార్క్ వద్ద దర్నాలో బిజెపి నేతల విమర్శలు

హైదరాబాద్,సెప్టెంబర్ 30( నిజం చెపుతాం

ఇచ్చిన హామీలు మరిచావా? మరిచిపోయినట్లు నటిస్తున్నావా'.. అంటూ భాజపా శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక 1000 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. రైతు హామీల సాధన కోసం భాజపా ప్రజా ప్రతినిధులు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 24 గంటల దీక్ష చేపట్టారు. రేపు ఉదయం పదకొండు గంటల వరకు జరిగే ఈ దీక్షను ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రారంభించారు. అన్నదాతలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, గోడెం నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, పాల్వాయి హరీశ్‌బాబు దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా ఏలేటి మాట్లాడుతూ రైతులు ఓట్లేస్తే కాంగ్రెస్ గెలిచిందని గుర్తు చేశారు.

# మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్

- లక్షన్నర కోట్లు పెట్టి ఏం సాధిస్తారు
- ఇళ్లు ఇస్తామని..ఇప్పుడు కూలుస్తారా
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,సెప్టెంబర్ 30నిజం చెపుతాం)

మూసీ రివర్ ఫ్రంట్ పెద్ద స్కామ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు. లక్షన్నర కోట్లు కర్చు పెట్టి ఎవరిని ఉద్ధరిస్తారని అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మూసీ ప్రాజెక్టు విషయంలో సీఎంని ప్రశ్నిస్తున్నా. మేం మొత్తం దేశంలో ఉండే అన్ని ప్రాజెక్టుల వివరాలు తెప్పించాం. నామామీ గంగే డీపీఆర్, ప్రాజెక్ట్ వివరాలు.. ప్రాజెక్టు పూర్వపరాలు తెప్పించాం. నమామీ గంగే ప్రాజెక్టుపై ఆసక్తితో వివరాలు తెప్పించాను. 2400 కిలోమీటర్ల గంగానది ప్రక్షాళన కోసం కేంద్రం ఈ ప్రాజెక్ట్ స్టార్ట్ చేసింది. ఈ ప్రాజెక్టుకు పెట్టిన బడ్జెట్ రూ.40వేలకోట్లు. 2400 కిలోమీటర్ల గంగా నదికి రూ.40వేలుకోట్లు. 50 కిలోమీటర్ల మూసీ సుందరీకరణ కోసం ఈ ముఖ్యమంత్రి రూ.1.50లక్షలకోట్ల ఖర్చు అవుతుందని సీఎం చెబుతున్నారు. దీన్ని స్కామ్ అనక ఏమనాలి. దీనివెనుక ఉన్న మతలబు ఏంటీ? చెప్పాలి కదా. అనుమతులు ఇచ్చిన ఇండ్లను కూల్చడమంటే ప్రభుత్వానికి తన వ్యవస్థ మీద, తన యంత్రాంగం, పరిపాలనపై తనకే పట్టులేనితనానికి నిదర్శనం కాదా? అని అడుగుతున్నానన్నారు.



# శని,ఆదివారాల్లోనే కూల్చివేతల మతలబు ఏంటి

- కూల్చివేతలకు ముందు ఓనర్లకు సమయం ఇవ్వరా
- చట్టప్రకారం నడుచుకోక పోతే హైడ్రాపైనే స్టే విధిస్తాం
- హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు ఆగ్రహం
- వచ్చేనెల 15 వరకు విచారణ వాయిదా




హైదరాబాద్,సెప్టెంబర్30నిజం చెపుతాం

హైడ్రా తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో కూల్చివేతలపై పలువురు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై సోమవారం విచారణ జరిగింది. విచారణకు హైడ్రా కమిషనర్ రంగానథ్ వర్చువల్‌గా, అమీన్‌పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు. శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాత ఎందుకు కూల్చివేతలు చేపడుతున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆదివారం మీరు ఎందుకు పని చేయాలని ప్రశ్నించింది. సెలవుల్లో ఎందుకు నోటీసులు ఇచ్చి, అత్యవసరంగా కూల్చివేస్తున్నారని అడిగింది.

## హుస్సేన్, రవి, మాధవ రెడ్డికి మిర్యాలగూడ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు




మిర్యాలగూడ సెప్టెంబర్ 30 (నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా గెలిచిన హుస్సేన్ గారికి, ప్రధాన కార్యదర్శి రవి గారికి, కోశాధికారి మాధవ రెడ్డి గారికి మిర్యాలగూడ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ శుభ సందర్భంలో మిర్యాలగూడ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కీలక నాయకత్వం మరియు సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యంగా జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి పుట్ట మోహన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, రాష్ట్ర కార్యదర్శి మద్రి ఎలియాస్, జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ నక్క జానయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముషం లక్ష్మణ్, మిర్యాలగూడ అధ్యక్షులు గంధం నాగరాజు (చక్రి), ప్రధాన కార్యదర్శి పందిరి లక్ష్మణ్, కోశాధికారి చేరుపల్లి నాగార్జున, మిర్యాలగూడ వర్కింగ్ ప్రెసిడెంట్లు సిలివేరు వెంకన్న, కల్లూరి వసంత చారి, టెక్నలజీ విభాగ అధ్యక్షుడు కాలంగి వీరబ్రహ్మం, ఉపాధ్యక్షులు రాజశేఖర్, ఎండి సద్దాం, సెక్రటరీ మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల సైదులు (బన్నీ), బొంగరాల శ్రీనివాస్, మిర్యాలగూడ కార్యవర్గ సభ్యులు పోషమ్ శివ చందు, ప్రేమ్ కుమార్, సంద్ర శంకర్, సుధాకర్, సీనియర్ మరియు జూనియర్ ఫోటోగ్రాఫర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు. మిర్యాలగూడ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్

## శ్రీ రమణేశ్వరంలో 12 అంగుళాల 1008 పంచలోహ సహస్ర శ్రీచక్రాల ప్రతిష్టాపన మహోత్సవం



ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 9 అడుగుల శ్రీ చక్రాల ఏర్పాటు

అమ్మవారి సంకల్ప బలమే ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు

ప్రతిష్టాపన పూజా కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరుకానున్నారు.

సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్ సెప్టెంబరు 30(నిజం చెపుతాం)

భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రమణేశ్వరం ఆలయంలో 12 అంగుళాల 1008 పంచలోహ సహస్ర శ్రీచక్రాల ప్రతిష్టాపన, 9 అడుగుల పంచలోహ శ్రీ చక్రాన్ని అక్టోబర్ 12, 13 తేదీలలో ప్రతిష్టించబోతున్నట్లు సిద్ధగురు రమణానంద మహర్షి తెలిపారు. రమణేశ్వరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...2015 నుండి 2023 వరకు 8 సంవత్సరాలలో 1800 శివలింగాలను, 250 దేవతా విగ్రహమూర్తులను ప్రతిష్టించిన్నట్లు కేవలం 3.1/2 నెలలలో 1008 పంచలోహ శ్రీచక్రాలను 2024 దేవీ నవరాత్రులలో ప్రతిష్ఠించబోతున్నట్లు చెప్పారు. శివలింగం శివునికి ప్రతీక, నిలయమైతే,శ్రీచక్రం జగదంబకు ప్రతీక నిలయమన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయశాఖ – అటవీశాఖ – పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖ,రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్త్రీలు,శిశు సంక్షేమ – గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ విప్ – ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆహ్వానించినట్లు తెలిపారు.

## మిర్యాలగూడ మండలం భగ్య గోపసముద్రం తండాలో దానవత్ పకీరకు కన్నీటి వీడ్కోలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 30 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలం భగ్య గోపసముద్రం తండా గ్రామ పంచాయతీకి చెందిన దానవత్ పకీర గారు అనారోగ్యంతో మరణించిన దుర్వార్త తెలుసుకున్న తర్వాత, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పకీర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన శంకర్ నాయక్ మాట్లాడుతూ, "దానవత్ పకీర్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.పకీర్ కుటుంబానికి బాసటగా నిలుస్తూ పలువురు గ్రామ పెద్దలు, నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్యా నాయక్, హర్యా నాయక్, నాగు నాయక్, చిన్య నాయక్, రవి నాయక్, నరేష్ నాయక్, హాథిరామ్ నాయక్, అనిల్ నాయక్, సుకో శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ దీప్లా నాయక్ కి సీపీఎం నాయకులు ఘన నివాళులు



మిర్యాలగూడ సెప్టెంబర్ 30 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ దీప్లా నాయక్ గారి పార్థివ దేహానికి పలు ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, రాష్ట్ర స్థాయి సిపిఎం నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. పార్టీకి చేసిన ఆయన అంకితభావం, కష్టకాలంలో నాయకత్వం, సానుకూల పాత్రను గుర్తుచేసుకున్నారు.జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, "కామ్రేడ్ దీప్లా నాయక్ పార్టీకి సుదీర్ఘకాలం సేవలందించారు. కార్మిక, రైతాంగ హక్కుల కోసం ఆయన పోరాటం చిరస్మరణీయమైనది" అని తెలిపారు.రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న మాట్లాడుతూ, "ఆయన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, బలమైన నాయకత్వం అందించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను మేము ఎప్పటికీ మర్చిపోలేము" అని చెప్పారు.కామ్రేడ్ దీప్లా నాయక్ గత కొన్నేళ్లుగా పార్టీ కోసం విపరీతంగా కృషి చేసి, పార్టీ మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ, ఎప్పుడూ ప్రజా సంక్షేమానికి పూనుకున్నారని పలువురు సీనియర్ నాయకులు ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## సాధువెల్లి లో సాధనా సూరుల మంత్రజాల విన్యాసాలు



యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 30 (నిజంచెపుతాం) యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి గ్రామంలో సాధన సూరుల విన్యాసాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. సోమవారం గ్రామపంచాయతీ వద్ద పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సాధన సూరులు చేసిన విన్యాసాలు అలరించాయి. మాయలు, మంత్రాలు, కనికట్టులు లేవని సాధన ద్వారానే సాధ్యమని తెలిపారు. రాళ్లతో దేవుళ్ళ తయారీ, తలపై మంటతో పూరీలు కలవడం వంటి విన్యాసాలతో ప్రజలను మై మారపించారు. కేవలం పద్మశాలీ సంఘం వారు ఇచ్చే పారితోషకం తోనే విన్యాసాలు చేస్తామని తెలిపారు.పద్మశాలి కుల పెద్దలు మరియు సంఘం నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన కేదారి గౌడ్



రాజాపేట,సెప్టెంబర్30(నిజంచెపుతాం)

రాజాపేట మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి వెంకటేష్ ఇటీవల మరణించగా. సోమవారం వారి కుటుంబాన్ని స్వాతి చికెన్ సెంటర్ యజమాని నమిల కేదారి గౌడ్ పరామర్శించి. 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో నమిల మహేందర్ గౌడ్,రమేష్ గౌడ్, శ్రీను, బిక్షపతి, ఎల్లయ్య, ప్రశాంత్,శీను,నాని, ప్రసాద్,పురుషోత్తం గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గేదెలకు లంచం ఏసీబీకి చిక్కిన పశు వైద్యాధికారి..!



చింతపల్లి సెప్టెంబర్ 30 నిజం చెపుతాం.

గేదెలకు ఆరోగ్య భీమా ట్యాగ్ వేసేందుకు ఓ రైతు నుంచి లంచం డిమాండ్ చేసి ఏసీబీకి పశు వైద్యాధికారి చిక్కాడు. ఈ సంఘటన నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన ఇరువురు రైతులు ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం స్కీం క్రింద బర్రెల కోసం 10 లక్షల రూపాయల రుణం కింద ఏపీజీవీబీ చింతపల్లి బ్యాంకు నుండి మంజూరయ్యాయి.అయితే బర్రెలకు ఆరోగ్య భీమా కు కోసం పశువైద్యాధికారి డీజే పాల్ ను ఆ రైతులు కలిశారు. రుణం మంజూరై 15 రోజులు కా వస్తున్నప్పటికీ ఫీల్డ్ మీదికి రమ్మని సదరు రైతులు పదే పదే కోరగా ఫీల్డ్ మీదికి వెళ్లి కొనుగోలు చేసిన బర్రెలను పరిశీలించి వాటికి ట్యాగులు కూడా వేశారు.అనంతరం ఆరోగ్య భీమ ధ్రువీకరించడానికి నిరాకరించి 8000 వేల రూపాయలు డిమాండ్ చేయడం జరిగింది. ఏపీజీవీబీ అధికారులు రైతులను ఆరోగ్య బీమా గూర్చి కోరగా వెటర్నర్ డాక్టర్ జీజే పాల్ వద్దకు బ్రతిమిలాడి 6వేల రూపాయల కు ఒప్పందం కుదుర్చుకున్నారు.ఆయన 6000 రూపాయలు ఇస్తామని రైతులు ఒప్పు కున్నప్పటికీ తీసుకోక పోగా రెండు, మూడు రోజుల నుండి వాయిదా వేసుకుంటూ వచ్చారు. ఈ నేపథ్యంలో విసిగిన రైతులు నల్లగొండ ఏసీబీ అధికారులను సంప్రదించారు. సోమవారం రైతుల పేర్లు గోప్యంగా ఉంచి ఉమ్మడి నల్గొండ జిల్లా ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర, ఎస్సైలు, వెంకట్రావు, రామారావు తో కలిసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని లంచం డబ్బులు సీజ్ చేసి విచారణ అనంతరం పశువైద్యాధికారి జీజె పాల్ ను రిమాండ్ కు తరలించనున్నట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణ సార్వత్రిక దూర విద్యను సద్వినియోగం చేసుకోవాలి - అక్టోబర్ 3 వరకు అవకాశం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 30:(నిజం న్యూస్)

తెలంగాణ సార్వత్రిక దూర విద్య ద్వారా పదవ తరగతి (ఎస్ఎస్సి) మరియు ఇంటర్మీడియట్ చదవాలనే అభ్యర్థులకు అక్టోబర్ 3వ తేదీ వరకు ప్రవేశం కోసం అవకాశం కల్పించినట్లు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ ధర్మనాయక్ వెల్లడించారు. ఆయన ఆధ్వర్యంలో ఈరోజు డోర్ టు డోర్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ గురించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మనాయక్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో బడికి దూరమైన వారు, గృహిణులు, ఇతర ఉద్యోగులు మరియు నిరుద్యోగులు దూరవిద్య ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదవగలరని తెలిపారు. దూర విద్య ద్వారా సర్టిఫికెట్లను పొందిన అభ్యర్థులు అన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులవుతారని ఆయన తెలిపారు.ప్రవేశం కోసం అభ్యర్థులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడకు అక్టోబర్ 3వ తేదీ లోపు హాజరు కావాలని, ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని ఫీజు చెల్లించి సంబంధిత అర్హత పత్రాలను ఒరిజినల్ మరియు రెండు జతల జిరాక్స్ తో సమర్పించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం కోఆర్డినేటర్ ధర్మనాయక్ (9959196955) మరియు అసిస్టెంట్ కోఆర్డినేటర్ కొర్ర కృష్ణ కాంత్ నాయక్ (9949003937)లను సంప్రదించాలని తెలిపారు. ఉపాధ్యాయులు ఉపేందర్, తావూర్య, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాస్ ప్రైమరీ పాఠశాలలో బతుకమ్మ సంభూరాలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 30 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని అభ్యాస్ ప్రైమరీ పాఠశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అభ్యాస్ విద్యాసంస్థల అధినేత వంగాల నిరంజన్ రెడ్డి, పుష్పలత హాజరయ్యారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగకు పూజలు చేసి, వారిద్దరూ ప్రత్యేకంగా పాల్గొన్నారు.వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత పండుగ అని ప్రస్తావించారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. బొడ్డెమ్మ ఆరంభం నుండి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను జరుపుకుంటామని, ఈ పండుగకు అత్యంత ప్రీతికరమైన గౌరీ మాతను గుమ్మడి పూలతో అలంకరించి అమ్మవారి పూజలు నిర్వహిస్తామన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఎస్పీ భువనగిరి అసెంబ్లీ ఇంచార్జి గా గుండు కృష్ణ గౌడ్ నియామకం



వలిగొండ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో భువనగిరి అసెంబ్లీ ఇంచార్జి గా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన గుండు కృష్ణ గౌడ్ ను బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ నియామ మించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ నాకు అప్పజెప్పిన బాధ్యతను అందరికీ అందుబాటులో ఉండి బహుజన సమాజ్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పనిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నన్ను నియమించిన అధ్యక్షునికి, బహుజన సమాజ్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలోనే పార్లమెంట్ క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలి ప్రజల సమస్యలు పరిష్కరించాలి



భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రజల సమస్యలు తెలుసుకోవటానికి పర్యటన జరగాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్ సెప్టెంబరు 30(నిజం చెపుతాం)

పార్లమెంట్ ఎన్నికలు పూర్తయి చాలా రోజులు గడుస్తున్నది ఒక నెల రోజులు పార్లమెంటు సమావేశాలు జరిగినవి భువనగిరి పార్లమెంటు పరిధిలో పలు మండలాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చాలా యున్నవి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అయినది. భువనగిరి పార్లమెంటు కేంద్రం మరియు జిల్లా కేంద్రంలో మన ఎంపీ గారి క్యాంపు కార్యాలయం ఇప్పటి వరకు ఏర్పాటు చేసుకొనలేదు ప్రజలు హైదరాబాద్ కు వెళ్లడం ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలు వివరిస్తూ మెమోరాండాలు ఇచ్చి నవెంటనే పరిష్కరించాల్సి ఉన్నది జిల్లాలో గల ప్రధానమైన సాగునీటి సమస్యలు బునాది గాని కాలువ పూర్తి చేయుట గంధ మల్ల రిజర్వాయర్ ముఖ్యమైనది మూసి ప్రక్షాళన పార్లమెంటు పరిధిలో గల పలు పురపాలక సమస్యలు పరిష్కారం చేయుటభువనగిరి పార్లమెంట్ కేంద్రంలో క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా పర్యటనతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎంపీ గారిని కోరుచున్నాము

## నిడమనూరులో రోడ్డు ప్రమాదం: వృద్ధురాలు సుబ్బమ్మ మృతిచెందిన ఘటన



మిర్యాలగూడ సెప్టెంబర్ 30 (నిజం న్యూస్)

నిడమనూరు మండలం పరిధిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గడ్డం సుబ్బమ్మ (60) అనే వృద్ధురాలు ప్రాణాలు కోల్పోయింది. ఈ విషాదకర ఘటన ప్రత్యక్షసాక్షుల వివరాల ప్రకారం జరిగింది. నారమ్మగూడేనికి చెందిన సుబ్బమ్మ తన పని నిమిత్తం మిర్యాలగూడ వెళ్లి ఆటోలో తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఆటో నారమ్మగూడెనికి అర్ధగంట దూరంలో ఉన్న ముదిమాణిక్యం కాలువ వద్దకు చేరుకున్నప్పుడు ఎదురుగా వేగంగా వచ్చిన ఓ గుర్తుతెలియని కారు ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో ముందు భాగంలో కూర్చున్న సుబ్బమ్మకు రెండు కాళ్లలో తీవ్రమైన గాయాలు కాగా, తలకు కూడా తీవ్రమైన గాయాలు తగిలాయి. సమాచారం అందుకున్న ఆమె కుటుంబసభ్యులు సుబ్బమ్మను మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం నార్కెట్పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యలోనే సుబ్బమ్మ చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన వడ్డెర సంఘం నాయకులు



ఆలేరు సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో వడ్డెర మఠానికి చెందిన ఐదు ఎకరాల భూమి అన్యాక్రాంతం అయిందని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎత్తరి గణేష్,వల్లెపు నరసింహులు సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేశారు.అలాగే ఆలేరు ఎమ్మార్వో కు అందజేశారు.కొలనుపాక గ్రామంలో వడ్డెర కులానికి చెందిన వడ్డెర మట్టం నక్క నారాయణ గుడి సర్వేనెంబర్ 86, 87లో 5 ఎకరాల భూమి మా వడ్డెర కులానికి చెందినది.పూర్వం రాజుల కాలం నుండి 10 వ శతాబ్దం మఠాలు దేవాలయాలకు అనుబంధంగా ఉండేవి మఠాలలో ఆచార్యులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తుండేవారు మఠాలన్నీ విద్యా కేంద్రాలే కాకుండా సాంస్కృతిక కేంద్రాలుగా ఉండి ప్రజా సమస్యను పరిష్కరిస్తూ ఉండేవి మా వడ్డెర కులస్తులు నిత్యం నక్క నారాయణ గుడిని పూజించేవారు ప్రస్తుతం వడ్డెర మట్టం మరియు నక్క నారాయణ గుడి సంబంధించిన భూమి అన్యాక్రాంతమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం తెలంగాణ రాష్ట్రంలో మా వడ్డెర కులానికి చెందిన ఏకైక వడ్డెర మట్టం నక్క నారాయణ గుడి మా కులదైవం అట్టి వడ్డెర కులానికి చెందిన వడ్డెర మఠం నక్క నారాయణ గుడి యొక్క భూమిని కాపాడి తిరిగి వడ్డెర మఠానికి ఇచ్చి వడ్డెర కులానికి న్యాయం చేయాలని గుడి నిర్మాణ అభివృద్ధి చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి వినతి%ఎ%పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వల్లెపు నరసింహులు,ఓర్సు నరసయ్య,వల్లభ పరశురాములు, ఒర్సు పెద్ద నరసయ్య,వల్లెపు బాబు,వల్లెపు ఎల్లయ్య, శివరాత్రి మల్లేష్, వల్లెపు బూరు మల్లయ్య, పల్లపు సాయిలు, ఓర్సు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు డబుల్ డెస్క్ బెంచీల పంపిణీ కార్యక్రమం



ఆలేరు సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)

సంఘమిత్ర సేవాసమితి వారి ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని సాయి గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు డబుల్ డెస్క్ బెంచీలు మరియు విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘమిత్ర సేవాసమితి ఆలేరు వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల సంపత్ మాట్లాడుతూ విద్య వైద్యం మౌలిక సదుపాయాల కల్పనలో సమాజానికి సేవ చేయడంలో సంఘమిత్ర సేవా సమితి ముందుంటుందని తెలిపారు.కుటుంబాల భవిష్యత్తును మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉందని ప్రాథమిక విద్య చాలా ముఖ్యమైనదని అందులో భాగంగానే విద్యార్థులకు బెంచీలు మంచినీళ్ల బాటిల్స్ అందించడం జరిగిందని తెలిపారు.అలాగే సమన్వయకులు బైరి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ సాయిగూడెం గ్రామానికి ముఖ్యంగా పాఠశాల పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతోనే సంఘమిత్ర సేవాసమితి వారిని సంప్రదించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు భవిష్యత్తులో కూడా సాయిగూడెం గ్రామానికి సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి,ఉపాధ్యాయురాలు రాణి,సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి కాంతుల శంకర్,సాయిగూడెం పాలకేంద్రం చైర్మన్ ఊదరి రాములు,మాజీ వార్డు మెంబర్ బైరి నర్సయ్య గౌడ్,మాజీ వార్డు మెంబర్ ముద్దేపాక రత్నాకర్,గ్రామ యువకులు కుండే గణేష్,చింతకింది శ్రీధర్,బడుగు జహంగీర్,వడ్డేమాన్ నరేందర్,సంఘీ స్వామి,నల్ల మాస కృష్ణ,బొడ్డు సత్తయ్య,అలేటి నర్సయ్య,సంగి వేణు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ప్రజావాణి కార్యక్రమం: సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ నేతృత్వంలో దరఖాస్తుల పరిశీలన



మిర్యాలగూడ సెప్టెంబర్ 30 (నిజం న్యూస్)

సోమవారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ దరఖా స్తులను స్వీకరించి పరిశీలించారు. ప్రజల సమస్యలను నేరుగా విన్న సబ్ కలెక్టర్, ప్రతి ఒక్క సమస్యపై క్షుణ్ణంగా విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అమిత్ నారాయణ్ మాట్లాడుతూ, “డివిజన్లోని ప్రజలు ఏ సమస్యలకైనా నేరుగా నన్ను కలవవచ్చుని, అలాగే ప్రజావాణి ద్వారా దరఖాస్తులను అందజేసి సమస్యలు పరిష్కరించు కోవచ్చని” సూచించారు. ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని తెలియజేశారు.కార్యక్రమంలోని ముఖ్యాంశాలు:సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ స్వయంగా ప్రజల సమస్యలను స్వీకరించి పరిశీలన.దరఖాస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు.ప్రజలు తమ సమస్యలను నేరుగా వివరిం చుకునే అవకాశం.కార్యక్రమంలో తాసిల్దార్ హరి బాబు,డిప్యూటీ డిఎంహెచ్వో గీతవాణి సహా పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణాన్ని తాకిన గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో శ్రీనివాస్ సెప్టెంబరు 30(నిజం చెపుతాం)

కొండ పోచమ్మ, మల్లన్న సాగర్,నుండి విడుదలైన నీటికి ఆలేరు పట్టణ కేంద్రంలోని పెద్దవాడు దుర్గమ్మ పాదాల చెంతవరకు రావడంతో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దవాగులో గోధారమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి,నూతన చీరను సమర్పించి,హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలానికి కృషి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చిత్ర పటానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ....ప్రతి పక్షాలకు మంచి పని చేస్తున్న ఆరోపణలను చేయడంతో చురకలంటించారు..గత మీ ప్రభుత్వంలో గోదావరి నీళ్లను ఆలేరు నియోజకవర్గనికి తీసుకొని వచ్చారా అని ప్రశ్నించారు.తపాస్ పల్లి నుండి కొన్నే,బొందుగుల, ఇంకా పలు గ్రామాల చెరువులను మీరు ఎప్పుడైనా నింపారా అని ప్రశ్నించారు.పది రోజులపాటు ముఖ్యమంత్రి,మంత్రులు అధికారులను బ్రతిమిలాడుతూ గోదావరి నీళ్లను తీసుకుని వచ్చి ఆలేరు నియోజకవర్గ రైతుల కాళ్లు కడుగుతున్నామన్నార. మీ ప్రభుత్వంలో జల యజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారన్నారు.. గంధమల్లను 1.4టిఎంసి తో ఏ ఒక్కరికి నష్టం కాకుండా ప్రాజెక్టు నిర్మాణం చేస్తామన్నారు. ఇలాంటి ఆరోపణలు చేస్తే మీకు స్థానిక సంస్థ ఎలక్షన్స్ లలో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.

## భువనగిరి పట్టణంలో నిరుపేదలకు పట్టాలు ఇచ్చిన స్థలాలు చూపించాలని..



సిపిఐ ఎం పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 30(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణంలో పట్టాలు ఇచ్చిన వారికి ఇళ్ల స్థలాలు చూపించాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ఉన్నారు ఒక 15,20 సంవత్సరాల క్రితం పట్టాలు ఇచ్చి ఇంతవరకు ఇళ్ల స్థలాలు చూపించలేదు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదు పై అధికారి అయిన జిల్లా అధికారి కలెక్టర్ గారికి సిపిఐ ఎం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చినాము భువనగిరి పట్టణంలో మొగ్గంపల్లి రైల్వే 700 సర్వే నెంబర్లు 105 మందికి పట్టా సర్టిఫికెట్ ఇచ్చినారు హుస్నాబాద్ లోని ఇందిరమ్మ కాలనీలో మూడో విడతల వారికి చూపించే స్థలములో తిమ్మాపురం ఆ స్థలాన్ని కేటాయించి వారికి లేఔట్ చేసి ఇచ్చినారు మేము చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము మరియు 118 68 మందికి పట్టాలి ఇచ్చినారు లేఅవుట్ చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని కలెక్టర్ గారికి దృష్టికి తీసుకెళ్లి నాము ఆ సమస్య ఇంతవరకు పరిష్కరించలేదు పరిష్కరించి ఇళ్లస్థలాలు ఇవ్వాలని సిపిఐ ఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బందెల ఎల్లయ్య వోల్టాస్ అంజయ్య పర్వత్ బాలకృష్ణ కొత్త లక్ష్మయ్య పల్లెపాటి జయమ్మ బండారి నవనీత నర్సమ్మ పర్వత్ దశరథ కూరారం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం చేనేత సహకార సంఘం సాధారణ మహాసభ



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్ 30,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చేనేత సహకారం నందు 49వ, వార్షిక 54వ,సాధారణ మహాసభ పర్సనల్ బొల్ల విట్టలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నారాయణపురం గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్,రుక్మేందర్,పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సూరపల్లి జెన్నయ్య,సంఘం మాజీ అధ్యక్షులు చిలుకూరి అంజయ్య,దేవస్థానం అధ్యక్షులు సూరపల్లి కుచేల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో చేనేత కార్మికులకు సంబంధించిన వివిధ పథకాల గురించి చర్చించారు.ప్రభుత్వం నుండి రావలసినటువంటి పథకాల గురించి,కార్మికుల సంక్షేమం గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు సంగిశెట్టి లక్ష్మీనారాయణ,వంగరి రఘు,సురపల్లి శివాజీ,ఏలె నరసింహ,మేనేజర్ విడం వెంకటేశం,ప్రొడక్షన్ ఇంచార్జ్ గుర్రం సత్యనారాయణ,కార్మికులు తదితరులు,పాల్గొన్నారు.

## షరుతులు లేకుండా రైతులందరికీ ఋణ మాఫీ వెంటనే అమలు చేయాలి



రామన్నపేట సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు ధర్నా కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ చిరుమర్తి లింగయ్య. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ఋణ మాఫికి 18 వేల కోట్లు ఇఛాం, ఇంకా 13 వేలకోట్లు ఇవ్వాల్సి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు. మిగిలిన రైతులకు డబ్బులు సమకూరే వెసులుబాటును బట్టి డేట్ ఇస్తాం అన్నారు. ఋణ మాఫీపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేశాం అని మాయ మాటలు చెప్తున్నారని, ఒక్కో మంత్రి ఒక్కో రకంగా పొంతన లేకుండా సమాధానం చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఎటువంటి నిబంధలను లేకుండా రెండు లక్షల రూపాయల ఋణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు లేవని రైతులకు రుణ మాఫీ చేయకపోవడం చాలా దుర్మార్గం అని వానాకాలం సీజన్ ముగుస్తున్న ఇంత వరకు రైతుబంధు రైతుల అకౌంట్లలో వేయలేదని, వెంటనే రైతులందరికీ రైతు బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఆరు గ్యారంటీలు అమలు చేయలేక హైడ్రా పేరుతో అమాయకుల ఇళ్లను పడగొడుతూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రామన్నపేట మండల పార్టీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెల్వర్తి పెద్ద చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



వలిగొండ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)

మూసి పర్యవేక్షణలో భాగంగా సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండలంలోని వెల్వర్తి గ్రామంలో పెద్ద చెరువును పరిశీలించారు. చెరువు నుండి కాలువ నీళ్లు ఏ ఏ గ్రామాలకు వెళుతున్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మొగిలిపాక చెరువుకు వెళ్లే పంపు మోటార్లను పరిశీలించారు. అంతకుముందు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య, వెల్వర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు సైదులు, ఉపాధ్యక్షులు పిట్టల గణేష్, ప్రచార కార్యదర్శి చెవ్వ నాగరాజు, యూత్ అధ్యక్షులు చెవ్వ రాజు, ఉపాధ్యక్షులు మల్లం ఉపేందర్ సీనియర్ నాయకులు ఎడవెల్లి యాదగిరి, బూడిద బిక్షం, పిట్టల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ ఎంబిబిఎస్ సీటు సాధించిన సమస్థాన్ యువతి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 30,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఇడుకుల్ల సురక్షితం కూతురు ఇడుకుల్ల గాయత్రి పటాన్ చెరువులోని మహేశ్వర మెడికల్ కాలేజీలో ఫ్రీ ఎంబిబిఎస్ సీటు సాధించింది.

## ఎం ఈ ఓ కత్తుల రవీందర్ కు ఘనంగా సన్మానం



మునుగోడు సెప్టెంబర్ 30 (నిజం న్యూస్): మునుగోడు మండల నూతన ఎంఈఓ గా నియామకమైన కత్తుల రవీందర్ ను మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది స్థానిక మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మరియు ఎంఈఓ గా నియమితులు కావడంతో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్, జిల్లా నాయకులు దుబ్బ విజయభాస్కర్, మండల అధ్యక్షులు మేడి అశోక్, స్థానిక ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పందుల మల్లేష్, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్ ,కురుపాటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యా వాలంటరీకి గౌరవ వేతనం అందజేసిన శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది.చంద్రకళ వెంకట్ రాంరెడ్డి



వెూటకొండూరు: సెప్టెంబరు 30(నిజం చెపుతాం)

వెూటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో సోమ వారం రోజు శశిధర్ రెడ్డి పౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి నాంచారి పేట గ్రామానికి చెందిన గంధమల్ల మౌనిక విద్యా వాలంటరీకి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.రజిత ఆధ్వర్యంలో గౌరవ వేతనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత సమావేశంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులు 70 మంది ఉన్నారని టీచర్స్ ఇద్దరమే కాబట్టి మాకు కొంచెం విద్యావాలంటరీని ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే స్పందించిన మేము విద్యా వాలంటరీ పెట్టుకోమని మా ఫౌండేషన్ నుంచి 6 నెలల విద్యా వాలంటరీ వేతనాన్ని అందజేస్తామని చెప్పడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కవి రచయిత గాయకుడు చేయూత పౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గఫర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎం.సుభద్ర,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొడిగె శాంతమ్మ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై ఏ ఒక్క జర్నలిస్టు మీద అక్రమ కేసులు పెట్టాలని చూస్తే మీ రాజకీయ భవిషత్తు కేల్ కతం

**తెలంగాణ యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్**



మునుగోడు సెప్టెంబర్ 30 (నిజం న్యూస్ ప్రతినిధి): సెప్టెంబర్30:తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇక భారత దేశంలోనీ ఏ రాష్ట్రంలో కూడా ప్రతిఒక్క ఛానల్,పేపరు లలో పని చేసే ఏ ఒక్క జర్నలిస్టుల మీద ఇకపై అక్రమ కేసులు పెట్టాలంటే జర జాగ్రత్తగా ఒక్కటీ కి వంద సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు,వివిధ అక్రమ దందాలు చేసే వ్యాపారులకు తెలంగాణ యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా వెలికి తీసి ప్రజలకు తెలియజేస్తే “డబ్బులు”డిమాండ్ చేశారని,బెదిరించారని ఇష్టం వచ్చినట్లు జర్నలిస్టుల మీద అక్రమ కేసులు బనాటేస్తే సహించేది లేదని, నీతి,నిజాయితీ తో శాంతి బద్రతలతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న పోలీస్ వారిని మాకు శత్రువులుగా చిత్రీకరించే వివిధ రాజకీయ పార్టీల నాయకులకు,అక్రమ వ్యాపార దందా యాజమాన్యాలకు ఒక్కటే మీరు మారాలి...

## మాదాపూర్ అయ్యప్ప సొసైటీ లోని శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి..లింగంగౌడ్ డిమాండ్

ధర్నా,పోలీసుల అరెస్ట్

మిర్యాలగూడ సెప్టెంబర్ 30 (నిజం న్యూస్)

మాదాపూర్ అయ్యప్ప సొసైటీ లోని శ్రీ చైతన్య కళాశాల ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారని వెంటనే ఆ కళాశాల ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు వెంటనే మూసివేయాలని అఖిల పక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో బ్రాంచ్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకున్నా లక్షలకు లక్షల రూపాయలు వసూలు చేస్తు మౌళిక సదుపాయాలు కూడా కల్పించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.నాలుగు రోజుల క్రితం అయ్యప్ప సొసైటీ లోని అక్షర క్యాంపస్ లో ఫుడ్ పాయిజన్ అయి దాదాపు 120 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. అయినా విద్యా శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని లింగంగౌడ్ ప్రశ్నించారు. అనంతరం ధర్నా చేస్తున్న విద్యార్థులను బలవంతంగా అరెస్ట్ చేసి మాదాపూర్ పోలీసు స్టేషన్ కి తరలించారు ఈ కార్యక్రమంలో తెలంగాణా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, తెలంగాణా స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నర్సింహ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వనర్ వీరబోయిన లింగయ్య యాదవ్, తెలంగాణా స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు వలమల్ల సూర్య ప్రకాశ్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నామ సైదులు మామిండ్ల రవి తదతరులు పాల్గొన్నారు.

## జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)

హుజూర్ నగర్ లోనీ జేకె హాస్పిటల్ లో ఏ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని మౌనిక జనచైతన్య ట్రస్ట్ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో

వెంటనే స్పందించిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు ఏ పాజిటివ్ డోనర్ కటారి లిఖిత్ తో మాట్లాడి, కోదాడలోని తిరుమల బ్లడ్ బ్యాంక్ వద్దకు తీసుకెళ్లి రక్తదానం చేపించడం జరిగిందిసకాలంలో స్పందించిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు మరియు రక్తదానం చేసిన కటారి లిఖిత్ లను పేషెంట్ బంధువులు ప్రత్యేకంగా అభినందించడం జరిగిందిఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ రక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని, ప్రాణం నిలిపే సాయంరక్తదానం అని అన్నారు . ఈ కార్యక్రమంలొ జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పిల్లి శివశంకర్,పారా సాయి దగ్గుపాటి రమేష్, కాశివిశ్వనాధ్, ఇంజమూరి జయంత్, కుక్కడపు సాయి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న రణపంగ శ్రవణ్ పూలే



పెన్ పహాడ్ సెప్టెంబర్ 30 నిజం చెపుతాం: మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన రణ పంగా శ్రవణ్ పూలే సామాజిక కార్యక్రమాలను గుర్తించి. భారతీయ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా సంస్థ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును ప్రకటించిన విషయం తెలిసింది. ఈ అవార్డును హైదరాబాదులోనిసరస్వతి ఆడిటోరియంలో సెప్టెంబర్ 29 శ్రవణ్ కు అందజేసినట్టుతెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో శ్రవణ్ మాట్లాడుతూ. నన్ను గుర్తించి ప్రకటించిన సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు... రాబోయే రోజుల్లో మహనీయుల బాటలో నడుస్తూ ఎన్నో స్ఫూర్తిదాయకమైన. సేవ కార్యక్రమాలు చేస్తానని ఆయన అన్నారు..

## అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి నెమ్మాది వెంకటేశ్వర్లు




సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్ పహాడ్ సెప్టెంబర్ 30 నిజం చెపుతాం:

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాగులపాటి అన్నారం లో జరిగిన సిపిఎం గ్రామ శాఖ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు . ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు వాగ్దానాలను తక్షణమే అమలుపరచాలన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడం సరైనది కాదన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూల్చొద్దని ఇప్పటికే కూల్చిన వారికి పునరావసం కల్పించాలని, సూర్యాపేట పట్టణంలోని సద్దాల చెరువు , పుల్లారెడ్డి చెరువు చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు మార్కింగ్ చేయడం సరైంది కాదని అక్కడ పేద ప్రజలు కొన్ని సంవత్సరాలుగా పట్టాలు పొంది జీవనాలు కొనసాగిస్తున్నారన్నారు. ప్రజల్ని భయాందోళన కు గురి చేయడం సరై%శీ% ది కాదన్నారు. పేదల జోలికొస్తే ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు . సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దనియాకుల శ్రీకాంత్ వర్మ, మండల కార్యదర్శి రణప %శీ% గా కృష్ణ, వీరబోయిన రవి, అయితబోయిన సత్యం, అయితబోయిన వెంకన్న,తరమ్మా, ధనియాకుల శ్రీనివాస్ నకిరేకంటే నరసయ్య, నకిరేకంటి సత్యం, అభిలాష్ చెరుకుపల్లి వెంకన్న, సాయి, ముత్తయ్య పాపయ్య, వీరస్వామి,తదితరులు పాల్గొన్నారు

## కట్టెల వంట... కళ్ళకు మంట



పెన్ పహాడ్ సెప్టెంబర్ 30 నిజం చెపుతాం:

తరసు కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనం వండే నిర్వాహకుల పరిస్థితి ఆగమన గోచరంగా తయారైంది మండలంలో 29 గ్రామపంచాయతీలలో పాఠశాలల్లో సరైన వంటగదులు లేక చెట్ల కింద కొన్ని చోట్ల ఉన్న చిన్నగా ఉండడంతో పొగకు ఇబ్బందులు పడుతూ ఉన్నారు ఇటీవల ముసురు కురిసిన రోజుల్లో ధూపహాడ్ ప్రాథమిక పాఠశాలలో చిన్న వంట గదిలో వంట చేస్తూ పొగకు ఇబ్బంది పడుతూ నిజం న్యూస్ కంటపడింది ఈ విషయంపై మధ్యాహ్న భోజన వంట నిర్వాహకురాలు అందే వెంకటమ్మను వివరణ కోరగా వర్షం వచ్చిన సమయంలో కట్టెలు తడిసి వంట చేయడం ఇబ్బందిగా ఉంది అన్నారు మధ్యాహ్న భోజన కార్మికులకు వంటగ్యాసు అందించవలసి ఉన్న గ్యాస్ సౌకర్యం ఏర్పాటు అనేది ప్రభుత్వ నిర్ణయం పై ఆధారపడి ఉందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి మధ్యాహ్న భోజన నిర్వహకులకు వంటగ్యాసు అందించాలని ఆమె ప్రభుత్వాధికారులను కోరినారు...

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం




స్వచ్ఛ కోదాడగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి-

కోదాడ, సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా జీవిస్తామని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. సోమవారం స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ కార్యాలయం నుండి రాజీవ్ చౌరస్తా వరకు మున్సిపల్ సిబ్బంది, కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, నీరు భవిష్యత్ తరాలకు అందించాలంటే ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరించారు.పట్టణ ప్రజలు చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్త సేకరణకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరు,వేరుగా చేసి అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా కోదాడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కమిషనర్ రమాదేవి, యాదగిరి, వీరయ్య, మున్సిపల్ సిబ్బంది కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుందాం



బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్-

కోదాడ, సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం)

బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుందామని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల అన్నారు. సోమవారం బాయ్స్ హై స్కూల్ నందు పట్టణంలోని మహిళలు బతుకమ్మ ఆడెందుకు జరుగుతున్న పనులను పరిశీలించి మాట్లాడారు. 2వ తారీకు నుంచి జరిగే బతుకమ్మ వేడుకలకు మున్సిపాలిటీ తరపున కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు అన్ని ఏర్పాట్లును చేస్తున్నట్లు తెలిపారు. ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు యాదగిరి, వంటిపులి శ్రీను మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి కుక్కలు కరవడంతో విద్యార్థికి తీవ్ర గాయాలు



పెన్ పహాడ్ సెప్టెంబర్ 30 నిజం చెపుతాం: మండలం లో చీదెళ్ళ గ్రామంలో వీధి కుక్కలు సైరవిహారం చేస్తూ ఉన్నాయి విద్యార్థులు పాఠశాలకు పోయి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు గ్రామంలో సోమవారం విద్యార్థులు పాఠశాలకు పోయి వస్తుండగా వీధి కుక్కలు విద్యార్థులపై ఎగబడటంతో కుక్కలు అన్నెం నరేందర్ కుమార్ కుమారుడు నిహాల్ గౌడ్ కుక్కలు ఎగబడి కరవడంతో విద్యార్థికి తీవ్ర గాయాలైనాయి కిందపడి లేచి పరిగెత్తుతున్న విద్యార్థి కుక్కలు ఎగబడి కరవడంతో తీవ్రంగా గాయాలైనవి చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు గమనించి వీధి కుక్కల వెంట పడి గెదవడంతో విద్యార్థి కి పెను ప్రమాదం తప్పినది పిల్లలు పాఠశాలకు పోయే పరిస్థితి లేదు పిల్లలు బజారులో ఆడుకునే పరిస్థితి లేదు గ్రామపంచాయతీ వారికి తెలియజేయగా వారు పట్టించుకోవడం లేదు ఇలా ఉంటే చాలా ఇబ్బందికి గురి కావాల్సి వస్తుంది గ్రామ ప్రజలు భయపడుతున్నారు గ్రామములో ఇప్పటికీ ఒక కుక్క ఎనిమిది మందిని 8 మందిని కరిసిన పట్టించుకునే నాధుడు లేడని వీధి కుక్కలను అరికట్టకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని రాష్ట్ర గీతా కార్మిక సంఘం నాయకులు మడ్డి ఆంజనేయులు తన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు గ్రామాలలో కుక్కలు లేకుండా అరికట్టాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## పురపాలక సంఘ కార్యాలయం ఆధ్వర్యంలోపౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం




హుజూర్ నగర్ సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం )

పురపాలక సంఘ కార్యాలయం హుజూర్ నగర్ సోమవారం రోజున పౌర హక్కుల దినోత్సవమును పురస్కరించుకొని స్థానిక 2వ వార్డులో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమము నిర్వహించుట జరిగినది ఇట్టి కార్యక్రమములో వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి కమీషనర్ షేక్ యాకూబ్ పాషా, సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. ముత్తయ్య వార్డు కౌన్సిలర్లు జక్కుల శంబయ్య కొమ్ము శ్రీను అమరబోయిన సతీష్ సీనియర్ అసిస్టెంట్లు, ఐసి శానిటరి ఇన్స్ పెక్టర్, వార్డు అధికారులు, మెప్మా ఆర్ పి లు, పురపాలక సంఘ సిబ్బంది మరియు 2వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ లిఅధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.




సూర్యాపేట టౌన్ సెప్టెంబర్30 నిజం చెపుతాం లి )

సూర్యాపేట జిల్లా కేంద్రంలో హైడ్రా పేరుతో అధికారులు చేస్తున్న సర్వేపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆందోళనలో ఉన్న ప్రజలకు భరోసాని వ్వాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రి భాయ్ పూలే జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైడ్రా హైదరాబాద్ పరిధి వరకు మాత్రమే ఉంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేసినప్పటికీ, సూర్యాపేట జిల్లా కేంద్రంలో అధికారులు సర్వే చేయడం ప్రజలకు ఆందోళన కలిగిస్తుంది అన్నారు. రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సైతం హైడ్రా కూల్చివేతలు సూర్యాపేటలో ఉండవని ప్రకటించినప్పటికీ ప్రజల్లో భయాందోళనలు తగ్గలేదన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు రియల్ ఎస్టేట్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ కార్యదర్శి సహాయ కార్యదర్శి సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ సూర్యాపేట పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేత



సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 30 నిజం చెపుతాం:

సూర్యాపేట తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ శాఖ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కి రేషన్ డీలర్ ల సమస్యల పరిష్కారం కొరకు తమ ద్వారా తెలంగాణ ప్రభుత్వమునకు వినతి పత్రం అందజేశారు. డీలర్ల సంక్షేమం కోరకు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 5000/- గౌరవ వేతనం ప్రకటించాలి. ఒక క్వింటాకి 300. రూ.రూపాయలు కమిషన్ పెంచాలి. 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ అమలు చేయాలి. అలాగే హెల్త్ కార్డులు ఇవ్వాలి. డీలర్ చనిపోతే దహన సంస్కారాల 50,000/- రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు, చక్రహరి నాగరాజు, జిల్లా కోశాధికారి పోలా రంగనాయకమ్మ, డివిజన్ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మండల అధ్యక్షులు గోవర్ధన్, శివరాం, శ్రీనివాస్,ఖాజా, కృష్ణ, ఎండీ ముంతాజ్, శైలజ స్వప్న ,పద్మ, అన్నపూర్ణ,జానీ,వీరేందర్ డీలర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషికి ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,సెప్టెంబర్ 30(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య కార్యకర్త సమావేశం మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కౌన్సిలర్లు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థికి ప్రణవ గ్రూప్ చైర్మన్ బూరుగు రవికుమార్ ఆర్థిక సహాయం....

చింతపల్లి. సెప్టెంబర్ 30 నిజం చెపుతాం.



చింతపల్లి మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన ముదిగొండ అనిల్ కు గత సంవత్సరం ఎంబిబిఎస్ లో సీట్ సాధించాడు. ఈ సందర్భం గా నిరుపేద కుటుంబానికి చెందిన ముదిగొండ అనిల్ తల్లిదండ్రులు రాజా దాస్, తల్లి మేరెమ్మలు ఎంబీబీఎస్ లో సీటు సాధించిన విద్యార్థిని చదివించలేమని దిగులుతో ఉండడంతో ఆ నిరుపేద విద్యార్థి విషయాన్నీ తెలుసుకున్న ప్రణవ గ్రూప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొదటి సంవత్సరం 50వేల రూపాయలు ఆర్థిక సాయం గా అందజేయడం జరిగింది. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం కూడా ఆ విద్యార్థికి ఆదివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రణవ చారిటబుల్ ట్రస్ట్ గ్రూప్ అధినేత పొడుగు రవికుమార్ ముదిగొండ అనిల్ కుమార్ కు మరో 50 వేల రూపాయలను అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రణవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బూరుగు రవికుమార్, బూరుగు రాంబాబు, మాజీ ఎంపిటిసి బూరుగు ధనమ్మ, గార్లపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ అంగిరేకుల నాగభూషణం, జి.శ్రీనివాస్ రెడ్డి బూరుగు రాజ మల్లయ్య, బూరుగు వీర మల్లయ్య, బూరుగు బాల మల్లయ్య గ్రామ పెద్దలు బిజెపి కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## గన్ మెన్లను వెనక్కు పంపిన అనంతపురం ఎమ్మెల్యే?



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 30 :

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన గన్ మెన్లను వినకు పంపారు.రాప్తాడు వైసిపి నేత మహానంద రెడ్డికి ప్రభుత్వం గన్ మెన్లను కేటాయించడంతో నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మహానంద రెడ్డి గతంలో ముగ్గురి హత్య కేసులో నిందితుడు. దీంతో సంఘ విద్రోహల వ్యక్తులు, జిల్లా బహిష్కరణ చేయాల్సిన వ్యక్తులకు గన్ మెన్ లను ఎలా కేటాయిస్తారు అంటూ ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం

## తిరుమల ధర్మ పరిరక్షణ శోభాయాత్ర (పాదయాత్ర)

**తిరుపతి ఆధ్యాత్మిక సౌరభం పునర్నిర్మాణం దిశగా..**




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 29::జనసేన నేత ఉమ్మడి కూటమి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు జనసేనలో సంఘీభావంగా దోష ప్రాయశ్చితార్ధం లోకకళ్యాణార్ధం సనాతన వైభవంగా జరుగుతోంది. తిరుపతి లడ్డు విషయంలో జరిగిన ఘోర తప్పిదానికి ప్రాయశ్చిత్తం కోరుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో విశిష్ట కార్యక్రమాలు...కోరుకొండ కొండపైకి వెళ్లే 660 మెట్లను శుభ్రపరిచి, పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టే పవిత్ర కార్యక్రమం..జనసేన అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాన్ చేపట్టారు డానికి సంగిభావం తెలుపుతూ గతంలో టీటీడీ శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా, తిరుపతి ఆధ్యాత్మిక వైభవం పునర్నిర్మాణం దిశగా.. రాజానగరం నియోజకవర్గంలో (గౌరవ శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక పర్యవేక్షణలో వారి ఆధ్వర్యంలో) ...కోరుకొండ మండలం, కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో పూజలు..30-9-2024అనగా సోమవారం ఉదయం 8:00 గంటలకు..... కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయం వద్ద నుండి..భాజా భజంత్రీలు, కోలాటాల నృత్యాలతో ఆధ్యాత్మిక శోభతో స్వామివారికి (స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి) సంప్రోక్షణ జలాలు, పట్టు వస్త్రాలు, పూలమాలలు, తులసి మాలలు, పూజ అభిషేకాలు, అర్చన, అలంకరణ, దీప దీప నైవేద్య సామాగ్రితో.. వందలాదిమంది మహిళామూర్తులతో, మరియు పసుపు పంచే, ఎర్రకండువా ధరించిన దీక్ష పరులతో... కోరుకొండ “”స్వయంభు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి”” వారి పాదాల చెంతకు శోభాయాత్రగా (పాదయాత్రగా) వెళ్లే ఈ కార్యక్రమం అత్యంత శోభయమానంగా వీనుల విందుగా జరుగును...ఈ పుణ్య కార్యక్రమాలను తరించి, పుణ్యం పొంది, తీర్ధప్రసాదాలు స్వీకరించి.....తిరుమల, తిరుపతి ధర్మ పరిరక్షణ, లడ్డు పవిత్రత కల్తీ ప్రాయశ్చిత్తం కోసం జరిగే ఈ కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాల్గొని తిలకించవలసిందిగా కోరుచున్నాము.రాష్ట సుభిక్షం, లోక కళ్యాణం కోరుకుంటూ అందరూ ఎల్లప్పుడూ బాగుండాలని కోరుకునే..రాజా నగరం శాసనసభ్యులు బత్తుల బాలరామకృష్ణ తెలిపారు.

## అనంతపురంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక




నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 30

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతపురం ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి విన్నతులను స్వీకరిస్తున్నారు.

## శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించి మొక్కుబడి చెల్లించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 29 :పెద్దాపురం నియోజకవర్గం, వాలు తిమ్మాపురంలో స్వయంభూ శ్రీ అ%శీ%జనేయ స్వామి దేవస్థానంలో అనపర్తి శాసనసభ్యులుగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఘన విజయం సాధించడంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుకురి సత్తిరాజు 108 కొబ్బరికాయల మొక్కును సోమవారం చెల్లించు కున్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదుకురి సత్తిరాజుతో కలిసి శ్రీ అ%శీ%జనేయ స్వామి వారిని దర్శించుకుని మొక్కుబడిని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు చెల్లించుకొన్నారు. ఈ కార్యక్రమంలో వాలు తిమ్మాపురం, మర్రిపూడి గ్రామ %చీణూ% నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 1న ఆదోని పట్టణంలో మహా ర్యాలీ

ఆదోని సెప్టెంబర్ 30 (నిజం చెబుతాం)

గత కొద్ది రోజులుగా జరుగుతున్న తిరుమల లడ్డు వివాదం నేపథ్యంలో విశ్వహిందూ పరిషత్, హిందూ ధార్మిక సామాజిక సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలో అక్టోబర్ ఒకటవ తేదీన మహా ర్యాలీ నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు ఎస్ ఈరన్న రావు తెలిపారు సోమవారం పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిషత్ నాయకులు మాట్లాడుతూ ర్యాలీలో మఠాధిపతులు, పీఠాధిపతులు వెంకటేశ్వర స్వామి భక్తులు యావత్తు హిందూ బంధువులందరు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హనుమంత రెడ్డి, ఉపాధ్యక్షు లు తలారి ఆంజనేయులు మరియు భీమ్ రెడ్డి మరియు నగర ఉపాధ్యక్షుడు మరియాని చెన్న బసప్ప జిల్లా కోశాధికారి కొంగే పంపాపతి, జిల్లా సహాయ కార్యదర్శి సాయికిరణ్ వర్మ, రాముడు భీమ లింగారెడ్డి, బజరంగదళ్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## “వన సంరక్షణ మహొూత్సవ ర్యాలీ” లో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 29:అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం, వడిశలేరులో బృందావనం, హెల్పింగ్ హ్యా%శీ%డ్స్ ట్రస్ట్ మరియు వడిశలేరు శాఖ పిరమిడ్ స్పిరిచువల్ ఆధ్వర్యంలో “వన సంరక్షణ మహొూత్సవ%శీ%” సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అనపర్తి శాసనసభ్యులు పాల్గొని ప్రశంసలు అందచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా “వన సంరక్షణ మహొూత్సవ ర్యాలీ” లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా పిరమిడ్ స్పిరిచువల్ అధ్యక్షులు విజయభాస్కరరెడ్డి, రంగంపేట మండల %చీణూ% నాయకులు, వడిశలేరు శాఖ పిరమిడ్ స్పిరిచువల్ సభ్యులు, వడిశలేరు గ్రామ %చీణూ% నాయకులు,కార్యకర్తలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సి ఎం సార్ కర్నూలు పశ్చిమ ప్రాంత సమస్యలను పరిష్కరించి ఇక్కడ అడుగుపెట్టండి ..




ఆదోని సెప్టెంబర్ 30 (నిజంచెబుతాం)ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు కర్నూలు పశ్చిమ ప్రాంతం పత్తికొండ పట్టణానికి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (%చీూఖ×%) ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ కళాశాలలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యదర్శి నవీన్ కుమార్,డివిజన్ అధ్యక్షుడు బాలు,కార్యదర్శి వంశీ మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతం రాయలసీమలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమని ఈ ప్రాంతంలో అన్ని పార్టీలు పాలించిన ఇక్కడ ప్రజలజీవన పరిస్థితులు మారడం లేదని కావున ఇప్పటికైనా కర్నూలు పశ్చిమ ప్రాంతంపై దృష్టి సారించి ఇక్కడ ప్రభుత్వరంగ వ్యాపార సంస్థలు,నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేయాలి అని ఇక్కడే వేదావతి, తుంగభద్ర,హంద్రీనీవా మరియు ఆర్డీఎస్ కుడి కాలువ చెంతనే పారుతున్న కూడా ఇక్కడి ప్రజలు వలస బాట పడుతున్నారు. అలాగే చదువుకోవాలని ఆసక్తి ఉన్న పేద విద్యార్థులు మధ్యలోనే విద్యాభ్యాసం వదిలేసి ప్రభుత్వ విద్య అందక కూలీ పనులు చేస్తున్నారు అని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బల్లేకల్ నవీన్ కుమార్,డివిజన్ అధ్యక్షుడు బాలు,కార్యదర్శి వంశీ,ఉపాధ్యక్షులు తరుణ్,దేవేంద్ర కార్యదర్శులు వాసు,వినోద్,విజయ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య భద్రత కార్డు పై అడ్మిట్ చేసుకోవడానికి నిరాకరించిన ఆసుపత్రి సిబ్బంది.. పోలీస్ ఆఫీసర్ మృతి



యూసఫ్‌గూడ 1వ బెటాలియన్లో పోలీసు అధికారి జనార్ధన్ శ్వాస సమస్యతో యశోద హాస్పిటల్స్ సోమాజీగూడకి తీసుకు వెళ్లారు.

ఎమర్జెన్సీ డాక్టర్లు వెంటనే స్పందించి

చికిత్స ప్రారంభించారు 30 నిమిషాల తరువాత డాక్టర్లు మమ్మల్ని కౌన్సిలింగ్ రూమ్ లోకి పిలిచి పేషంట్ ని అడ్మిట్ చేసి ట్రీట్మెంట్ చేయవలసిన అవసరం ఉంది మీకు ఏమైనా ఇన్స్యూరెన్స్ ఉందా అని అడగారు. వెంటనే అతను %ూ=ా×% గా పనిచేస్తున్నారు ఆరోగ్య భద్రత వర్తిస్తుంది అని తెలియజేశారు.. అయితే వెంటనే డాక్టర్ ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఇక్కడ రూమ్స్ అందుబాటులో లేవు అని చెప్పారు. అయిన పేషంట్ ఇప్పుడు స్టేబుల్ గానే ఉన్నాడు అని మాట మార్చి

మీరు వెంటనే ఎమర్జెన్సీ నుండి తీసుకెళ్ళమని చెప్పారుఅక్కడి నుంచి మరో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. హెల్త్ కార్డ్ ఉన్నా తమకు తగిన గుర్తింపులేకుండా పోయిందని ఆవేదన చెందుతున్న పోలీస్ ఆఫీసర్ కుటుంబ సభ్యులు.పోలీసు అరోగ్య భద్రత కార్డు పై చాలా ఆసుపత్రిలో సేవలు నిలిపివేయడం జరిగిందినెల నెల ఆరోగ్య భద్రత అమౌంట్ కట్ అవుతున్న కానీ మెజారిటీ ఆసుపత్రిలు సేవలు నిలివేశాయి.

## రాజకీయేతర వ్యక్తుల చేతికే టీటీడీ..!!



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 29: తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త చైర్మన్ ఎంపికలో చంద్రబాబు మారుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. ప్రతి సారి అది రాజకీయ పదవిగానే భర్తీ చేస్తున్నారు. కానీ ఈ సారి మాత్రం రాజకీయాలకు అతీతంగా అధ్యాత్మిక ప్రముఖుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వారికి.. పరిపాలన అనుభవం ఉన్న వారికి.. దేవదేవునిపై వంక పెట్టలేనంత భక్తి ఉన్న వారికి అవకాశం ఇవ్వాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. శ్రీవారి ఆలయ చైర్మన్ గా వైసీపీ నియమించినట్లుగా సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంటి వాళ్లను నియమిస్తే ఇబ్బందులు వస్తాయి. టీటీడీ చైర్మన్ గా చేయాలని శ్రీవారికి సేవ చేసుకోవాలని ఎంతో మంది ప్రయత్నిస్తూంటారు. వీరంతా తిరుమల శ్రీవారి సన్నిధిలో చిన్న తప్పు జరిగినా మహా పాపం అనుకుంటారు. అలాంటి వారు పాలనా పగ్గాలు చేపడితే పక్కాగా అన్ని కార్యక్రమాలు జరిగి పోవడానికి ప్రాధాన్యం ఇస్తారని.. అవకతవకలకు అవకాశం ఉండదని అంచనా వేస్తున్నారు. అధ్యాత్మికతతో పాటు కొంత పాలనా సామర్థ్యం కూడా అవసరమని భావిస్తున్నారు. ఆ దిశగా మెరుగైన చాయిస్ ఎవరైతే వారిని నియమించే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుత వివాదం కారణంగా హిందూత్వ సంస్థలు, అధ్యాత్మిక వాదులూ కూడా మెచ్చేలా టీటీడీ చైర్మన్ ను నియమించాల్సి ఉంది..భవిష్యత్లో మాట పడకుండా...?

## మహిళా చైతన్యంతో అభివృద్ధి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం, సెప్టెంబర్ 30(నిజం చెపుతాం ప్రతినిధి) : మహిళలు చైతన్యవంతులైతే ఆ ప్రాంతం, నియోజకవర్గం, రాష్ట్రం, దేశం అనుకున్న విధంగా అభివృద్ధి చెందుతుందని శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర అన్నారు. పెద్దబండపల్లిలో సాక్షం అంగన్వాడి కార్యక్రమంలో విజయ్ చంద్ర సోమవారం పాల్గొన్నారు. నేటి పిల్లలు రేపటి భావి భారత పౌరులని, వారు మంచి ఆరోగ్యం కలిగి ఉంటే దేశం బాగుంటుందని అన్నారు. పిల్లలు పౌష్టికాహార లోపానికి గురి కాకుండా ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంచి పౌష్టికాహారం అందిస్తున్నాయని అన్నారు. గత పాలనలో పాడైన పాలు, కోడిగుడ్లు పంపిణీ చేసిన రోజులు ఉన్నాయని, కూటమి ప్రభుత్వంలో పిల్లలు సంపూర్ణ ఎదుగుదలకు అవసరమైన ఆహారం అందిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. పరిసరాలు శుభ్రంగా ఉండాలని, మంచి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, పిల్లల మనోవికాసానికి అవసరమైన సామాగ్రి అందించడం వంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని చిన్నారులు ఉన్నతంగా ఎదుగుటకు కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. పెద్దబొండపల్లి గ్రామంలో గత ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు దేవాదాయ శాఖ మంత్రిని కలిసి గ్రామానికి కళ్యాణ మండపం, వెంకటేశ్వర ఆలయం నిర్మాణం కోసం ప్రయత్నం చేసి విజయవంతం అయ్యామన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించారని గ్రామస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు చేసిన ప్రయత్నం ఫలించిందని ఎమ్మెల్యే వివరించారు. రాష్ట్రంలోనే పెద బొండపల్లి ఒక ఆదర్శ గ్రామంగా మార్చాలని ఆలోచనతో ఉన్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అందరు సమష్టి కృషితో దానిని సాకారం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస రావు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మీడియాపై దాడులు ఆగాలి:రాష్ట్ర అధ్యక్షులు మునిబాబు




నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 29:తూ గో జిల్లా లో మీడియా పైన ఇసుకమాఫియా కత్తుల తో దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసిస్తూ విలేకరులకు న్యాయం జరిగే అంత వరకు నిరసన తెలియజేస్తూ పోరాటం సాగిస్తామని, అలాగే ఈ దాడుల పైన సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు బూసి మునిబాబు పేర్కొన్నారు. సోమవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పాత్రికేయులపై దాడి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయచేస్తామని తెలిపారు. కత్తులతో మీడియాపై దాడికి యత్నించిన ఇసుక మాఫియా నిడదవోలు మండలం పదలపర్రు ఇసుక ర్యాంప్ లో మీడియాపై దాడికి పాల్పడిన ఇసుక మాఫియా అనధికారికంగా ర్యాంప్ నుంచి ఇసుక తరలిస్తున్నారని పేర్కొంటూ ఫోటోలు తీసిన మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడ్డారని తెలిపారు. స్థానిక గ్రామస్థులు మీడియాకు సమాచారం అందివ్వడంతో, ర్యాంప్ కు చేరుకున్న మీడియా ప్రతినిధి వీడియో చిత్రీకరిస్తున్న సమయంలో ఒక్కసారి కత్తులతో దాడికి ఇసుక మాఫియా గుండాలు పాల్పడ్డారని వివరించారు.వెంటనే డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వడంతో, ఘటన ప్రాంతానికి చేరుకున్న ఎస్సై మరియు సిబ్బంది చేరుకొన్నారని, రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ యూనియన్ బుసి మునిబాబు తెలిపారు.

## అక్రమ మద్యం, గంజాయి రవాణా కట్టడి చేస్తాం: ఎక్సైజ్ సీఐ రమేష్



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)30- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పొన్నూరు, కాకుమాను, పెద్ద నందిపాడు మండలాల్లో అక్రమ మద్యం గంజాయి రవాణాలను కట్టడి చేస్తామని పొన్నూరు ఎక్సైజ్ సీఐ ఎం.రమేష్ అన్నారు. సోమవారం కార్యాలయంలో నూతన బాధితులు స్వీకరించి మీడియాతో మాట్లాడారు ప్రభుత్వం ప్రవేశ పెట్టబోతున్న నూతన మద్యం పాలసీని సక్రమంగా నిర్వర్తించేందుకు సిబ్బంది సమన్యాయంతో పనిచేస్తానని పేర్కొన్నారు. పలువురు సిబ్బంది సీఐ కు పుష్పగుచ్ఛాలందించారు.

## కరకుదురు లో సమస్యలు అడిగి తెలుసుకున్న కూటమి నాయకులు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా) సెప్టెంబర్ 29: కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం, కరకుదురు గ్రామంలో కొన్ని వార్డుల్లో బాగోలేని సిమెంట్ రోడ్లు డ్రైన్లు నీటి ఇబ్బందులు గురించి గ్రామ ప్రజలను కూటమి నాయకులు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ సింగినీడి నాగ తిరుపతిరావు ( దత్తుడు ) తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి సాన శ్రీను వీరిద్దరూ మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కరకుదురు గ్రామంలో ఏ సమస్యలు ఉన్నాయో, వాటిని పరిశీలించి ఒక నివేదిక తయారు చేసి ఎమ్మెల్యే కి అందజేయడం జరుగుతుందని, కరకుదురు గణేష్ నగర్ లో ఉన్నటువంటి పనులు గ్రామంలో ఉన్న పనులు అన్ని గుర్తించి గత ప్రభుత్వం ఏ పనులు చేయకుండా కుంటుపడిపోయిందిని, రోడ్లు, డ్రైన్లు, కుళాయిలు ఏవి కూడా సరిగ్గా లేవని, అవి అన్ని చూసి తీర్మానం చేసి గ్రామ సచివాలయానికి ఇచ్చి గ్రామాన్ని పూర్తిగా డెవలప్మెంట్ చేసుకోవాలని ఉద్దేశంతో ఇబ్బంది పడుతున్నారని, కాబట్టి వారి సమస్యలు తెలుసుకోవడానికి కూటమి నాయకులు ప్రజలు సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు, గత ప్రభుత్వంఐదు సంవత్సరాలు కూడా గ్రామాన్ని ఏమి అభివృద్ధి చేయలేదు కాబట్టి మా కూటమి ప్రభుత్వం తరఫున ప్రజలు సమస్యలు తెలుసుకుంటున్నామని, గత ప్రభుత్వంలో గ్రామంలో గుప్పెడు మట్టి ఎక్కడ వెయ్యలేదని, మూడు నెలల్లోనే 30 లక్షల రూపాయలు సిమెంట్ రోడ్లు వేయడానికి శాంక్షన్ అయిందని, త్వరలో గ్రామంలో ఉన్న రోడ్లు డ్రైన్లు బాగు చేసి వాటర్ ప్రాబ్లం అనేది లేకుండా కూడా చూస్తామని, అలాగే గ్రామంలో రెండు చెరువులు ఉన్నాయని ఆ చెరువుల దగ్గర ఒక పార్క్ కింద తయారు చేసి ఉదయం సాయంత్రం వాకింగ్ చేసుకుని విధంగా అభివృద్ధి చేయమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కోరడం జరిగిందని, మొదలు పెట్టడం జరుగుతుందన్నారు, అలాగే గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా కూడా వాటిని పరిష్కరించి గ్రామాన్ని అత్యంత డెవలప్మెంట్ గా కరకుదురు గ్రామాన్ని తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కారణం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో సింగనీడి దత్తుడు, సాన శ్రీను, సాన రాంబాబు, నక్క వెంకన్న, తోటకూర చక్ర దొరబాబు, చలికి శ్రీనివాస్, సాన వీరబాబు, ఆనాలబ్రహ్మం, పాఠం శెట్టి వెంకట్రావు, బత్తుల సత్తిబాబు, నరాల శెట్టి రాజు, గుండ సోమలమ్మ, కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కాఫీ దినోత్సవం



నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు (సెప్టెంబర్ 30)

అంతర్జాతీయ కాఫీ దినోత్సవం అక్టోబర్1వ తారీఖున జరుపుకోబోతున్న సందర్భంగా కాఫీ రైతులకు గిరిజన సహకార సంస్థ (జీసీసీ)అధికారులకు మరియు కాఫీ బోర్డు అధికారులకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని రామగోపాల్ గడుతూరి అధ్యక్షుడు, భారతీయ ఆదివాసుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ అన్నారు. పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు కాఫీకి ప్రసిద్ధి చెందింది, దీనిని సుమారు రెండు లక్షల ఎకరాలలో లక్షకు పైగా గిరిజన కుటుంబాలు పండిస్తున్నాయని తెలియజేసారు. కాఫీ దాని గొప్ప రుచి మరియు సువాసనకు ప్రసిద్ధి చెందింది మరియు అంతర్జాతీయ గుర్తింపును గెలుచుకుంది. గిరిజన రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులు లేకుండా సేంద్రియ పద్ధతుల్లో కాఫీని పండిస్తారు. అరబిక అరకు కాఫీని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంలో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) కీలక పాత్ర పోషించింది. జీసీసీ రైతులను ఏకతాటిపైకి తెచ్చి కాఫీ సాగు చేసేలా ప్రోత్సహించడంతో వారి ఆదాయం పెరిగింది. అరకు కాఫీని, రైతులను ఆదుకుంటున్న గిరిజన సహకార సంస్థ కృషిని ప్రధాని ప్రశంసించారు. జీ-20 ప్రతినిధులకు బహుమతిగా అరకు కాఫీని కూడా ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అరకు కాఫీని దాని నిర్వచించే ఉత్పత్తిగా ప్రదర్శిస్తూ, అల్లూరి సీతారామరాజు జిల్లా "ఒక జిల్లా ఒక ఉత్పత్తి" అవార్డును 2023 సంవత్సరానికి గెలుచుకుంది. ఇది గిరిజన కాఫీ రైతులకు లభించిన గొప్ప విజయం మరియు వారు గర్వించదగిన క్షణం. గిరిజన కాఫీ రైతులు పండించే కాఫీని జీసీసీ కొనుగోలు చేయకముందు మధ్య దళారీలు కొనుగోలు చేసి పెద్ద పెద్ద కంపెనీలకు అమ్ముకొని లాభాలు గడించేవారు. 2016- 17 సంవత్సరాల నుండి గిరిజన కాఫీ రైతులు నుండి కాఫీని అంతర్జాతీయ ధరలను అనుసరించి కొనుగోలు చేస్తుంది. ఐటిడిఎ పాడేరు కాఫీ పల్పింగ్ యూనిట్ ను చింతపల్లిలో ఏర్పాటు చేసి తామే గిరిజన రైతులు నుండి కొనుగోలు చేసిన కాఫీని శుద్ధి చేసి అమ్మకాలు జరుపుతుంది. జీసీసీ, ఐటిడిఎ గిరిజన కాఫీ రైతులకు రుణాలు మంజూరు చేసి అంతర్జాతీయ మార్కెట్ ధరలకు కాఫీ కొనుగోలు చేసి గిరిజన కాఫీ రైతులు ఆర్ధికంగా ఎదిగేందుకు వారిని ప్రోత్సహించాలి. ఐటిడిఎ అల్లూరి సీతారామరాజు జిల్లా లో కాఫీ తోటల విస్తీర్ణం పెంచడానికి కృషి చేయాలని రామగోపాల్ గడుతూరిఅధ్యక్షుడు,భారతీయ ఆదివాసుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## చాటపర్రు గ్రామంలో మన ఇల్లు -మన గౌరవం కార్యక్రమం



ఏలూరు సెప్టెంబర్ 30 ( నిజం పత్రిక ప్రతినిధి) : దెందులూరు నియోజకవర్గం ఏలూరు రూరల్ మండలం చాటపర్రు సచివాలయంలో సర్పంచ్ గుడిపూడి రఘు ఆధ్వర్యంలో శనివారం మన ఇల్లు మన గౌరవం పరిజ్ఞాన అవగాహన కార్యక్రమం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన నిర్మాణాలకు సంబంధించిన మంజూరు కానీ బిల్లులు లబ్ధిదారులకు మంజూరు కావడానికి నిర్మాణాలు పూర్తికాని ఇళ్లను మార్చి 2025 లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం లబ్ధిదారులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమం నిర్వహిస్తుందని చాటపర్రు కార్యదర్శి శ్రీనివాస వర్మ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛతాహి సేవ, 2047 స్వర్ణాంధ్ర విజన్ ప్రభుత్వ కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు నాగరాజు, మండల హౌసింగ్ ప్రత్యేక అధికారి నాగమణి, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిక్కవోలు పోలీస్ వారి విజ్ఞప్తి మరియు హెచ్చరిక

నిజం న్యూస్ ( అనపర్తి నియోజకవర్గం ) సెప్టెంబర్ 29

1.ఈ మధ్యకాలంలో బిక్కవోలు పరిసర ప్రాంతాలలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున మీ నగలు, మోటార్ సైకిల్,విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్త వహించవలెను2. మీరు ఊరు వెళ్ళేటప్పుడు ఇంట్లో విలువైన నగలు వస్తువులు ఉంచరాదు 3. మీరు ఊరు వెళ్ళేటప్పుడు మీ నగలు మరియు మోటార్ సైకిల్స్ విలువైన వస్తువులు మీకు నమ్మకమైన వారి ఇంట్లో భద్రత గల ప్రదేశంలో పెట్టవలెను 4. మీ నగలు నగదు బ్యాంకు లాకర్లో ఉంచవలెను

5. మోటార్ సైకిల్ కు వీల్ లాకర్లు చేయించుకోవలెను 6. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొనవలెను అలాగే గ్రామ పెద్దలు అందరూ మాట్లాడుకుని మీ ఊర్లో అవసరమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు మరియు గుర్కాలను ఏర్పాటు చేసుకోనవలెను 7. ఊరు వెళ్లినవారు తమ ఇంటికి బయటకి కనిపించే విధంగా తాళాలు వేయరాదు మరియు బయట లైటింగ్ వేసి ఉంచవలెను 8. ఊరు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు లేదా ఆటోలో కూర్చున్నప్పుడు మీతో పాటు ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు మీ నగలు,నగదు మరియు ఫోను, బ్యాగ్ లను దొంగలించే అవకాశం ఉన్నది కావున తగు జాగ్రత్తలు తీసుకోవలెను14.అనుమానితులు నగలు అమ్మటానికి వచ్చినప్పుడు లేదా తాకట్టు పెట్టేటప్పుడు అనుమానం ఉన్నట్లయితే పోలీసులకు తెలియ పరచవలెను

## జర్రెల హాస్పటల్లో "స్వచ్ఛ భారత్" కార్యక్రమం ఘనంగా



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 30) జీకే వీధి మండలం జర్రెల పంచాయితీ జర్రెల పి హెచ్ సి లో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఉద్యోగ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచల రామకృష్ణ , ముర్ల వెంకటరమణ మాస్టారు వారి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది.ఇందులో భాగంగా జనసేన, బిజెపి, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొని హాస్పటల్ ప్రాంగణం మొత్తం కూడా శుభ్రం చేయడం జరిగింది. అలాగే హాస్పిటల్లో బెడ్స్ కొరత ఉండటంతో రామకృష్ణ మాస్టర్ మరియు ముర్ల వెంకటరమణ మాస్టారు వారు ఆరు బెడ్స్ ని హాస్పటల్ స్టాఫ్ కు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు వైసిపి సీనియర్ నాయకులు అడపా విష్ణుమూర్తి ఎంపిటిసి లోవకుమారి సర్పంచ్ వీరోజు నాగరాజు జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి సిహెచ్ అశోక్, కోటేశ్వరరావు, ఈశ్వరరావు, అబ్బాయి దొర రాజారావు, రామచందర్ వివిధ శాఖల్లో పనిచేస్తున్న నాయకులు కూడా పాల్గొనడం జరిగింది

# కాఫీ పల్పింగ్ కాఫి కన్సలిడేషన్ స్కీం అప్లికేషన్ల పై రైతులకు అవగాహన




నిజం న్యూస్ జీకే విధి చింతపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 30)

చింతపల్లి కరాటే క్లబ్ ఆఫీస్ కేంద్రంగాకాఫి కన్సలిడేషన్ స్కీం ద్వారా రైతులకు సంబందించిన కాఫీ కళ్ళలు,కాఫీ గెఫ్ ఫిల్లింగ్, భూస్ కటింగ్ అప్లికేషన్స్ కొరకు కొంతమంది రైతులు అవగాహనా లేక పెట్టలేక పొయ్యము అని తెలియజేయ్యగా మ జి. బి. ఎస్ టీమ్ సభ్యులు ద్వారా రైతుల దగ్గర నుండి అప్లికేషన్స్ తీసుకొని సర్టిఫికెట్స్ జతపరిచి స్వయంగా చింతపల్లి కాపీ బోర్డు ఆఫీస్ అధికరి వారికి సబ్మిట్ చెయ్యడం జరిగింది. సహకరించిన చింతపల్లి కాపి బోర్డ్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.చింతపల్లి, గూడెం మండలాల సంబందించిన జి. బి. ఎస్ సభ్యులకు కరాటే క్లబ్ లోకి ఆహ్వానించి ప్రత్యేకంగా అందరికి అభినందిస్తున్నట్లు

కరాటే అసోసియేషన్ స్టూడెంట్స్ కోఫుకాన్ కరాటే క్లబ్ చిఫ్ ఇన్ స్ట్రక్టర్.ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు గారు తెలిపారు.

## అనపర్తి పోలీస్ వారి విజ్ఞప్తి మరియు హెచ్చరిక

నిజం న్యూస్ ( అనపర్తి నియోజకవర్గం ) సెప్టెంబర్ 29

ఈ మధ్యకాలంలో అనపర్తి పరిసర ప్రాంతాలలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున మీ నగలు, మోటార్ సైకిల్,విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్త వహించవలెను మీరు ఊరు వెళ్ళేటప్పుడు ఇంట్లో విలువైన నగలు వస్తువులు ఉంచరాదు మీరు ఊరు వెళ్ళేటప్పుడు మీ నగలు మరియు మోటార్ సైకిల్స్ విలువైన వస్తువులు మీకు నమ్మకమైన వారి ఇంట్లో భద్రత గల ప్రదేశంలో పెట్టవలెను

మీ నగలు నగదు బ్యాంకు లాకర్లో ఉంచవలెను మోటార్ సైకిల్ కు వీల్ లాకర్లు చేయించుకోవలెను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొనవలెను అలాగే గ్రామ పెద్దలు అందరూ మాట్లాడుకుని మీ ఊర్లో అవసరమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు మరియు గుర్కాలను ఏర్పాటు చేసుకోనవలెను

ఊరు వెళ్లినవారు తమ ఇంటికి బయటకి కనిపించే విధంగా తాళాలు వేయరాదు మరియు బయట లైటింగ్ వేసి ఉంచవలెను ఊరు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు లేదా ఆటోలో కూర్చున్నప్పుడు మీతో పాటు ఉన్న గుర్తు తెలియని వ్యక్తులు మీ నగలు,నగదు మరియు ఫోను, బ్యాగ్ లను దొంగలించే అవకాశం ఉన్నది కావున తగు జాగ్రత్తలు తీసుకోవలెను

# ప్రజా నాయకుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చల్లగా ఉండాలి



మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదిగి ఉన్నత పదవులు పొంది ప్రజా సేవ చేయాలి

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 30)

విజయవాడలో మొక్కుబడి తీర్చుకున్న అల్లూరి జిల్లా జనసేన పార్టీ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్:

ఆదిపరాశక్తి కి మొక్కుబడి తీర్చుకున్న జనసేన పార్టీ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్:లి వివరాల్లోకి వెళితే పుట్టుకతో మొదలైన అభిమానం, నా కడా శ్వాశ వరకు పవన్ కళ్యాణ్ తోనే నా ప్రయాణం జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గా!! శ్రీ పవన్ కళ్యాణ్ ఎప్పటికైనా ఉన్నత మైన స్థాయికి ఎదగాలని, ఆ తల్లి చల్లని ఆశీస్సులతో అఖండ విజయం సాధించి ప్రజలకోసం నిరంతరం ఆలోచన చేసే మా అభిమాన నటుడు అలాగే రాజకీయ నాయకులు పవన్ కళ్యాణ్ గారు 2024లో ఆయన ఎమ్మెల్యే అవ్వాలని, మేము ఆశించిన స్థాయికన్న మరెంతో మమ్మల్ని అనంద పడేలా చేసిన అమ్మల గన్న అమ్మ దుర్గమ్మకు, మొక్కు తీర్చుకోవడం జరిగింది... 2014 నుండి మేము పడిన కష్టాలు, పవన్ కళ్యాణ్ పడిన కృషికి, మరెన్నో అవమానాలు ఎదుర్కొన్నారు అని, విశాలమైన జీవితం వదులుకొని ప్రజల కష్టాలకు తోడు నీడగా అంటూ అనేక సందర్భాల్లో వర్షం అనక ఎండ లెక్క చేయకుండా ప్రజలలో మార్పు రావాలని, దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన అమవీరుల స్ఫూర్తితో బలంగా ముందుకు వెళ్తున్న పవన్ కళ్యాణ్ గెలుపుకి ప్రతి జనసైనికుడు అండగా ఉండాలని కోరుకోవడం జరిగింది... అయితే ఇన్ని దశాబ్దాలు గడిచినా నా కోరిక ఎప్పుడు తీరుతుంది అని వెయ్యి కళ్ళతో ఎదురు చూసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు...ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీకు ఆ ఆదిపరాశక్తి ఆశీస్సులు మీపై ఏళ్ల వేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని ఆనందం వ్యక్తం చేశారు.. అలాగే నా ఈ యొక్క మొక్కుబడి పూర్తయ్యేలా నాకు సహాయ సహకారాలు అందించిన జనసేన నాయకులకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూన్నా అని వివరించారు

## అంగన్వాడి పిల్లలలో సమగ్ర అభివృద్ధి సాధించుటకు అవగాహన కార్యక్రమం




నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 30 ) గూడెం కొత్తవీధి న్యూస్ మూడు నుండి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లల్లో సమగ్ర అభివృద్ధి సాధించుటకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈరోజు జీకే వీధి మండలం పూజారి పాకలు అంగన్వాడి కేంద్రం నందు పోషణ మా లో భాగంగా ఆఖరివారము సాక్ష్యం వీక్ గా పరిగణిస్తూ సెప్టెంబర్ 30వ తేదీన సాక్ష్యం అంగన్వాడి కేంద్రాలు ఇనాగరేషన్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా సాక్ష్యం అంగన్వాడి కేంద్రాల్లో జరగబోవు కార్యకలాపాల గురించి వివరించి చెప్పడం జరిగినది. ఈ యొక్క సాక్ష్యం అంగన్వాడీల్లో ముఖ్య విషయం అయిన బాల్య ఆరంభ దశ సంరక్షణ మరియు విద్య, పోషణ వాటిక, ఎల్ఈడి టీవీ, మంచినీటి శుద్ధ కారణాం మిషన్ (రోమో మచిన్ ), పిల్లల శారీరక మానసిక మరియు భావనాత్మక అభివృద్ధి అవసరమైన విషయాల వివరించి వాటి యొక్క ప్రాధాన్యతను గురించి చెప్పి వాటిని ఆవిష్కరించడం జరిగింది. ఇందులో భాగంగా కూటమి సభ్యులు టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్ సీనియర్ టిడిపి నాయకులు కొర్ర బలరాం ఎక్స్ ఎంపీటీసీ నళిని , జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు సిద్ధార్థ మార్క్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వలసమ్మ మహిళా సంరక్షణ కార్యదర్శి, గర్భవతులు, బాలింతలు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# 9వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)30-సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలోని తొమ్మిదవ వార్డులో సోమవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పర్యటించారు. వార్డు లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా పై ప్రజలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ల్లో సైడుకాలువలు మరమ్మతుడు చేయాలని అక్కడక్కడ నంబర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో సమస్యలు లేకుండా చూసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం ప్రతి ఒక్కరి భాద్యత

- శ్రమదానంతో బాగు చేసుకుందాం
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (సెప్టెంబర్ 30: )ఈ నెల 14 నుండి సెప్టెంబర్ ఒకటి వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన రేపు మంగళవారం అన్ని కార్యాలయాలు, విద్యాసంస్థలు, వసతి గృహాలు, బస్ డిపోలు, ప్రధాన రహదారులు, హైవేలు, పరిసరాలు, ఖాళీ స్థలాలు, త్రాగు నీటి వనరులు, పర్యాటక ప్రదేశాలు, మతపరమైన స్థలాలు, ప్రజా మరుగుదొడ్లు, తదితరాలను శ్రమదానంతో బాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతి ఒక్కరూ భాద్యత వహించాలని, శ్రమదానంకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పాటశాలలు, కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు వారి వారి గదులను వసతి గృహాల గదులను శుభ్రపరచాలని, డిస్ ఇన్ఫెక్షన్ చేయాలని, సూచించారు. ప్రతి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రతి ఉద్యోగి, అధికారి శ్రమదానంలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అరకు డిగ్రీ విద్యార్థుల సత్తా చాటారు




నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 30 )

స్థానిక అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పి.పవన్ కుమార్ 100 మీటర్ ప్రథమ స్థానం టీ గోపాలకృష్ణ ప్రథమ స్థానలలో సత్తా చాటి రాజమండ్రిలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్షిప్ అక్టోబర్ 4 5 6 తేదీన జరగబోవు పోటీల్లో అరకు డిగ్రీ కళాశాల నుంచి ఇద్దరూ పాల్గొనబోతున్నారు. వీరిద్దరని ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ గ అభినందించారు కళాశాల స్పోర్ట్స్ ఇన్చార్జి పి.నాగబాబు ఫిజికల్ డైరెక్టర్ ఎస్.అప్పారావు కళాశాల సిబ్బంది విద్యార్థులు అభినందించారు

## అమాత్యులకు ఈ సమస్య కనపడదా!..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)30- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం లోని టిట్కో గృహాలకు వెళ్లే ప్రధాన రహదారి ఎస్ టి కాలనీ వద్ద నెలల తరబడి త్రాగునీరు పైపులైను పగిలి నీరు వృధాగా పోతుంది. టిట్కో గృహాలకు వెళ్లాలంటే ఇదే రహదారిపై మంత్రులు, ఎమ్మెల్యే ,కమిషనర్ వివిధ జిల్లా స్థాయి అధికారులు రాకపోకలు సాగిస్తుంటారు. అయినా అమాత్యులకు ఈ సమస్య కంటపడలేదనటం ఆశ్చర్యం కలిగిస్తుంది. వార్డు సచివాలయ సిబ్బంది పదుల సంఖ్యలో రోజు రాకపోకలు సాగిస్తున్న ఒక్క అధికారి కూడా సమస్యపై దృష్టి సారించకపోవడం వారి విధి నిర్వహణలో అలసత్వం స్పష్టంగా కనబడుతుంది. 2 వేల మంది గృహ వాసులు ఈ రహదారిలో రోజు ప్రయాణం సాగిస్తూ ఈ ప్రాంతంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వార్డు సచివాలయ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా సమస్యను పరిష్కరించడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఇంకుబేషన్ సెంటర్ ప్రారంభం




నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)30-సెప్టెంబర్

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్ డిపార్ట్మెంట్, యూఎస్ఏఐడీ, సిఫార్, వరల్డ్ ఆగ్రోఫారెస్ట్రీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ట్రీ బేస్డ్ ఎంటర్ప్రైజ్ ఇంకుబేషన్ సెంటర్‌ను (టీబీఈఐసీ)" సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఇంకుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండియాలోని యూఎస్ఏఐడీ జనరల్ డెవలప్‌మెంట్ ఆఫీస్ డైరెక్టర్ టెగెన్‌ఫెల్డెట్ మార్క్ హాజరై సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ వైస్ చాన్స్లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ట్రీ బేస్డ్ ఎంటర్ప్రైజ్ ఇంకుబేషన్ సెంటర్‌ను ప్రారంభించిన ఘనత విజ్ఞాన్స్ యూనివర్సిటీకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా విజ్ఞాన్‌లో ఏర్పాటు చేసిన సెంటర్ దేశంలోనే రెండవ అత్యధికమైన ఇంకుబేషన్ సెంటరని తెలియజేసారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి



## - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29జిల్లా ప్రజావాణి ఫిర్యాదులతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఉదయం అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్ తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు తమ సమస్యల పరిష్కారానికై ముఖ్యమంత్రి ప్రజావాణిలో చేసుకున్న ఫిర్యాదులను అక్టోబర్, 3 నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి నుండి జిల్లాకు ఇప్పటి వరకు ఆయా శాఖలకు సంబంధించిన 297 ఫిర్యాదులు రావడం జరిగిందని, వాటిని సంబంధిత శాఖలకు పంపించగా ఇప్పటి వరకు 114 ఫిర్యాదులు పరిష్కారం అయ్యాయని ఇంకా 183 ఫిర్యాదులు ఆయా శాఖల్లో పెండింగ్ లో ఉన్నట్లు తెలియజేశారు. ఎక్కువగా రెవెన్యూ శాఖలో పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడమే కాకుండా ఫిర్యాదు దారుని పూర్తి వివరాలు, సమస్య పరిష్కారంతో ఫిర్యాదు దారుని మనోభావాలు, స్పందనను సమర్పించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా జిల్లా ప్రజావాణి ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ రోజు మొత్తం 55 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా అధికారులు, మండలాల నుండి వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపీడీఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 12 ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్, ఐపీఎస్ గారు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు. భార్యాభర్తల ఫిర్యాదులు 02పరస్పర గొడవలు 03భూ తగాదాలు 07

# డిఎక్స్ యూత్ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల మండప శంకుస్థాపన



తంగళ్లపల్లి, సెప్టెంబర్ 30, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని 4వ వార్డులో ప్రతి సంవత్సరం మాదిరిగానే డిఎక్స్ యూత్ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించే దేవీ శరనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మండప శంకుస్థాపన కార్యక్రమం సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చేర్మెన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి -నవ్య దంపతులు, సభ్యుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి అతిథులుగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ (టోని), మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నేరెళ్ల నర్సింగం, మాజీ ఎంపీపీ పడిగేల మానస రాజు, కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఏగుర్ల కరుణాకర్, డిఎక్స్ యూత్ సంఘ సభ్యులు శేఖర్, చందు, ప్రశాంత్, శ్రీకాంత్, మహేష్, దిలీప్, గణేష్, వేణు, చరణ్, మహిళలు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు




తంగళ్లపల్లి, సెప్టెంబర్ 30, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన ఏనుగుల మల్లేశం (41) వారం రోజుల క్రితం గుండె పోటుతో మరణినించడం జరిగింది, ఆయనకు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు, వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించి, కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయాన్ని నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిచేయడం తేలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు ప్రవీణ్ జె టోనీ గ్రామ శాఖ నాయకులు, మండల నాయకులతో పాల్గొనడం జరిగింది.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై ధ్వజమెత్తిన పెబ్బేరు పట్టణ గులాబీ దళం




(నిజం న్యూస్) పెబ్బేరు మండలం సెప్టెంబర్ 30 కాంగ్రెస్ పార్టీ రైతులకు అందించవలసినటువంటి రైతుబంధు మరియు రైతు రుణమాఫీ విషయంలో ఎన్నికల ముందు అమలు కానీ హామీలు ఇచ్చి నేడు రైతులను మోసం చేస్తున్నటువంటి అధికార పార్టీ వైఖరికి నిరసిస్తూ నేడు సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో పెబ్బేరు పట్టణ మరియు మండల రైతుల మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రైతుబంధు కార్యక్రమం తో వేలసంఖ్యలో రైతు కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం బడాబడా నాయకులకు కోమ్ముకాస్తూ పేద,మధ్య కుటుంబాలపై ఉక్కుపాదం మోపుతున్నారని రైతులకు అందించాల్సినటువంటి రైతుబంధుఇప్పటివరకు అందించలేదని అలాగే ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తామని అబద్ధపు హామీలు నమ్మబలికి నేడు రైతులను నట్టేట ముంచారని ఇటువంటి మోసపు నాయకులకు ప్రజలే సరైన బుద్ధి చెప్తారని అన్నారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ఎల్లప్పుడు ముందుండి ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రజలకు అందాల్సినటువంటి ప్రతి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చ విధంగా అహర్నిశలు కష్టపడతామని అన్నారు. అనంతరం ర్యాలీగా తహసిల్దార్ ఆఫీస్ దగ్గరకు వెళ్లి ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ మరియు మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# విద్యుత్ అధికారులతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్ష



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ సెప్టెంబర్ 30 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణం లోని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అన్ని మండలాల విద్యుత్ శాఖ అధికారులు (ఏ ఈ డి , ఏ ఈ )తో సమీక్ష నిర్వహించారు. ఎక్కడెక్కడ ఏయే సమస్యలు ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల హైదరాబాద్ లో సీఎండీ ని కలిసి నియోజకవర్గానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరిన విషయం గుర్తు చేశారు. తదుపరి ఇటీవల తలకొండపల్లి మండలం పరిధిలోని వీరన్నపల్లికి చెందిన 22 యేళ్ళ సుప్రీత్ రెడ్డి ఆకస్మిక మరణానికి చింతిస్తూ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కడ్తాల మండల ఎంపీపీ కమ్లీ భర్త, మండల ముఖ్య నాయకుడు మోత్య నాయక్ దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టడాన్ని సహించేది లేదు




## - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
## - పేదల ఇండ్లను కూల్చడం సరైన పద్ధతి కాదు - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్.

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ సెప్టెంబర్ 30 ( నిజం చెపుతాం ):-తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి నాయకత్వంలో పేద ప్రజల ఇండ్లను కూలుస్తూ పేదోడి బాధ పెడుతున్న తరుణంలో మహిళలు రోడ్డు పై కి వచ్చి వాళ్ల కడుపు బాధను వాళ్ల చెప్పుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ని వారి కుటుంబాన్ని దూశిస్తు, వారీ ఆర్త నార్థాలు వెళ్ళబుచ్చుకుంట్టే ఈరోజు తెలంగాణ బిఆర్ఎస్ కార్యకర్తల మీద అక్రమ కేసులు పెట్టి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బయ బయపేడతాం అంటే బిఆర్ఎస్ పార్టీ ఇలాంటి అక్రమ కేసులకి భయపడేది లేదు. పేదోడికి అండగా నిలబడడమే బిఆర్ఎస్ నాయకుల లక్ష్యం, కేసులతో ప్రజా వ్యతిరేకతను అనగా తొక్క లేరు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి బూతులు నేర్పిన నాయకుడు మరి మీ పైన కొన్ని వందల కేసులు నమోదు చేయాలి ఖబర్దార్ రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నరేష్ గౌడ్ అక్రమ అరెస్టు పైన స్పందించిన రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉప్పల వెంకటేష్,దశరథ్ నాయక్ ,గంప వెంకటేష్,ఎల్ న్ రెడ్డి , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితులకు 4 సంవత్సరాల జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా



## - వనపర్తి జిల్లా ఎస్పీ

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 పోలీస్ స్టేషన్ పానగల్ కేసు నెంబర్ 16/ 2024 %ఖ%/సెక్షన్ 307 ఐపిసి . కోర్టు కేసు నెంబర్ (ఎస్సీ) 23 /2024 .ఈ సందర్భంగా పానగల్ ఎస్సై శ్రీనివాసులు గారు కేసు యొక్క వివరాలు తెలుపుతూ తేదీ 01..02.2024 రోజున పానగల్ మండలం కేతపల్లి గ్రామానికి చెందిన గాలి గళ్ళ మునిస్వామి తన ఇంటి దగ్గర బాత్రూం గుంత గురించి, నవ్వల్ల శేఖర్ కేతపల్లి గ్రామస్తుడైన అతను అతను పాత కక్షలు మనసులో పెట్టుకొని బాత్రూం మోరి కాల్వ గురించి తన ఇంట్లో ఉన్న గొడ్డలి తీసుకుని వచ్చి మునిస్వామి భార్య మైబుసమ్మ తలపై కొట్టగా రక్తదాయము అయినది మునిస్వామి అడ్డము పోయినచో అతనిని కూడా కొట్టినాడు అని ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ వెను కేసు నంబరు 16/2024 %ఖ/౦% 307 ఐపిసి (ఎఫ్ ఐ ఆర్) నమోదు చేయడం జరిగినది. తదుపరి ఎస్ఐ వేణు విచారణ చేసి నేరస్తుని పై కేసు కు సంబంధించిన చార్జిషీట్ గౌరవనీయులైన సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు ఛార్జ్ షీట్ వేయడం అయినది అప్పటినుండి ఇప్పటివరకు కేసు విచారణ జరుగుతున్నది.. అప్పటినుండి సీనియర్ సివిల్ కోర్టు వనపర్తి ఈ కేసు నడుస్తున్నది 12 సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ రవీందర్ గారు, మరియు కోర్టు లైసెన్ చిన్నారెడ్డి, %౧ఙ% 1818 కానిస్టేబుల్ స్వామీ, పీసీ 2455 గారు సాక్షులను జడ్జి గారి ముందర ప్రవేశపెట్టి వాదోపవాదములు విన్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రజనీ గారు కేసు నేరస్తుని పై నేరము రుజువు కావడంతో నేరస్తునికి 4 సంవత్సరాలు జైలు శిక్ష, మరియు 1000 రూపాయలు జరిమానా విధించడం జరిగినది. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపిఎస్ ఆదేశానుసారం సీఐ వనపర్తి శ్రీ నాగభూషణం రావు మరియు ఎస్సై పానగల్ గార్లు కు సాక్షులను కోర్టులో సాక్ష్యం ఏ విధంగా చెప్పాలో మోటివేట్ చేయడం జరిగింది. ఆరోజు నుండి ఈరోజు వరకు వనపర్తి సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు లో కేసు విచారణ జరిగింది. ఈరోజు సీనియర్ సివిల్ జడ్జ్ వనపర్తి శ్రీమతి రజనీ గారు ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తని పై నేరం రుజువైన అందున నిందితుడికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష 1000 రూపాయల జరిమానా విధించడం జరిగినది. నేరస్థునికి శిక్ష పడడానికి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవికుమార్ గారు, తన వాదనలు వినిపించారు, కోర్టు కానిస్టేబుల్ స్వామీ కోర్టు వర్టికల్ ఇంచార్జ్ సహకరించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ గారు కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీస్ అధికారులను మరియు ప్రాసిక్యూషన్ సమయంలో సపోర్ట్ చేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి ని సన్మానించిన దాడి యోగానంద రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని,సరోజని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, అధినేత ఈ.భరత్ కుమార్ రెడ్డి ఎంబిబిఎస్ బి ఎన్ బి(ఆర్తో)వనపర్తి జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వైస్ ప్రెసిడెంట్ గా,ఎన్నికైన శుభ సంధర్భంగా శాలువా,పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేసిన,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి యోగానంద రెడ్డి, తాటిపాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం విష్ణు

# సి.యం.ఆర్. బియ్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సి.యం.ఆర్. రైస్ సేకరణ పై సమీక్ష నిర్వహించారు. గత సమీక్ష సమావేశంలో మిల్లర్ల నుండి రోజువారీగా సేకరించాల్సిన బియ్యం సేకరించేకపోవడం పై కలక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యం ఇవ్వని రైస్ మిల్లులలో తనిఖీ చేయాలని ఖరీఫ్ సీజన్ లో ఇచ్చిన వడ్లు వాస్తవంగా ఉన్నాయా లేవా? అనేది తనిఖీ చేసి సరిగ్గా నిల్వలు లేకుంటే కేసులు బుక్ చేయాలని ఆదేశించారు.రైస్ మిల్లుల తనిఖీ రెండు రోజుల్లో పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని, రైస్ మిల్లర్ల నుండి రైస్ ఇప్పించే బాధ్యత డిప్యూటీ తహసీల్దార్లు తీసుకోవాలని ఆదేశించారు. కాలయాపన చేసిన నిర్లక్ష్యం చేసిన చర్యలు తప్పవని సివిల్ సప్లై డి.టి.లను హెచ్చరించారు.అక్టోబర్ 5న వరి కొనుగోలు పై జిల్లా స్థాయి సమావేశానికి ఏర్పాట్లు చేయాలి వరి కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల ఇన్చార్జి లకు, లారి ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు, వ్యవసాయ విస్తీర్ణాధికారులకు అక్టోబర్ 5 వ తేదీన జిల్లా స్థాయి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పి.ఏ.సి.ఎస్, ఐ.కే.పి., మెప్మా, ట్రాన్స్పోర్ట్ తదితర సంబంధిన వారు ఎవరెవరిని, ఎంతమందిని పిలవాలో ప్రణాలిక చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వరి దొడ్డు రకమా లేదా సన్న రకామా అనేది సాంకేతికంగా తెలుసుకోడానికి కొత్తగా డైల్ మైక్రో యంత్రాన్ని ప్రతి పి. ఏ.సి.ఎస్ కు ఒకటి చొప్పున కొని వాడకం పై శిక్షణ ఇప్పించాలని ఆదేశించారు. ఈసారి సన్న రకం వడ్లకు ప్రభుత్వం తరపున క్వింటాలుకు రూ.500 చొప్పున ప్రోత్సాహకం ఇస్తున్నందున గతంలో కంటే రెండు మూడింతలు అధిక వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున దాదాపు 300 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన మేరకు గన్ని బ్యాగులు, తమ కొలిచే యంత్రాలు, తూకం వేసే యంత్రాలు, తాలు వేరు చేసేందుకు ఫ్యాన్ లు సమకూర్చుకోవాలని సూచించారు.అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లయి అధికారి కాశి విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, జిల్లా తూనికలు కొలతల అధికారి డి. సత్యనారాయణ, డి.పి.యం. అరుణ, డి.యం. ఇర్ఫాన్, సివిల్ సప్లై డి.టి లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో బిజెపి పార్టీ తలపెట్టిన రైతు హామీల సాధన దీక్షలో పాల్గొన్నా:-లోక్ నాథ్ రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర రైతు దీక్ష సమావేశానికి వనపర్తి జిల్లా నుండి హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి ,మాజీ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, మరియు వనపర్తి టౌన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు బచ్చు రాము, తదితరులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ మరియు మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు గారితో పాటు ఈ ధర్నాలో పాలు పంచుకోవడం జరిగింది.

# ఉపాధి హామీ కూలీలకు అత్యధిక పనిదినాలు కల్పించేందుకు ప్రణాళికలు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్29 సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా పరిషత్, మండల అభివృద్ధి అధికారులు, ఎపీఒలతో సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-26 సంవత్సరానికి పనుల ఎంపికకు తయారు చేయవలసిన ప్రణాళిక, తయారులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పనుల ఎంపిక గ్రామ సభల నిర్వహణ పై అదనపు కలక్టర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఉమాదేవి, జెడ్పి సీఈవో యాదయ్య, అడిషనల్ డి ఆర్ డి ఓ రామ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈవోలు, టిఏలు, మరియు ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్ చోటు ఔదార్యం




తంగళ్లపల్లి, సెప్టెంబర్ 30, (నిజం చెపుతాం) కొన్నీ రోజుల క్రితం మరణించిన తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన బొమ్మేన నర్సయ్య కుటుంబానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ గడ్డం మధుకర్ (చోటు), తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేసారు. ఈ సందర్భంగా గడ్డం మధుకర్ (చోటు)కి కృతజ్ఞతలు తెలిపిన బొమ్మేన నర్సయ్య కుటుంబ సభ్యులు, ఈ కార్యక్రమంలో భాగంగా గుంటుక విజయ్, బైరీ వేణు, మద్దికుంట తిరుపతి, కొంతం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది



## - పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్

రామగుండం సెప్టెంబర్ 30,నిజం న్యూస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 06 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు,బాధ్యత పెరుగుతుందని,పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం,మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని,మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్,సుందర్ రావు,ఆర్ఐ లు దామోదర్, మల్లేశం,వామన మూర్తి, సంపత్,శ్రీనివాస్ లు సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి,మనోజ్ కుమార్,గౌస్,రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# సంజయ్ గాంధీ నగర్ లో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

## - ఎనిమిది అరెస్ట్, రూ.8040/-నగదు,05 సెల్ ఫోన్ లు స్వాధీనం





రామగుండం సెప్టెంబర్ 30,నిజం న్యూస్.రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా,ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ లో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్,ఎస్ఐ మరియు సిబ్బందితో పేకాట స్థావరం పైన రైడ్ చేసి,8,040 రూపాయల నగదు,05 సెల్ ఫోన్ పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.పట్టుబడిన నిందితుల వివరాలు 1.నాయక్ చందు, సన్నాఫ్,రుద్ధర్,31 సంవత్సరాలు,ఎస్ సి,మాల,సంజయ్ గాంధీ నగర్ .2.సునాని రాము సన్నాఫ్,పురుషోత్తం సునాని,28 సంవత్సరాలు, ఎస్ సి, హరిజన్, సంజయ్‌గాంధీ నగర్,3.మైరాజు నాయక్, సన్నాఫ్,హరిశ్చంద్ర నాయక్,28 సంవత్సరాలు,ఎస్ సి - మాదిగ,సంజయ్ గాంధీ నగర్ 4.మంత్రి సాగర్ సన్నాఫ్,గోపాల్,60 సంవత్సరాలు,ఎస్టి- ఒడియా,సంజయ్ గాంధీ నగర్, 5.తాండి శివ, సన్నాఫ్,నేత్రో,34 సంవత్సరాలు, ఎస్సి, సంజయ్ గాంధీ నగర్. 6.డి.ఉపేందర్,సన్నాఫ్నదీప్,37 సంవత్సరాలు, సంజయ్ గాంధీ నగర్. 7.కృష్ణరావు సన్నాఫ్ సాన్వీ రావు,48 సంవత్సరాలు, సంజయ్ గాంధీ నగర్ 8.రాజేశం దుర్గ,సన్నాఫ్, పాలేశ్వర్ దుర్గ,47 సంవత్సరాలు, సంజయ్ గాంధీ నగర్ అన్ని ఆర్/ఓ గోదావరిఖని.పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు,05 సెల్ ఫోన్ లు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం,ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

# ఆఫీస్ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలి



## - డాక్టర్ జి మురళీధర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,( నిజం న్యూస్)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్, ఆధ్వర్యంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ని సీనియర్ అసిస్టెంట్ లకి, ఆఫీస్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సీనియర్ అసిస్టెంట్ ని ఉద్దేశించి మాట్లాడుతూ, నేషనల్ హెల్త్ ప్రోగ్రాం సంబంధించిన, నిధులనుఅవసరాలకుఉపయోగించుకోవాలని, స్టాఫ్ అందరి సర్వీస్ బుక్కులలో ఎంట్రీస్ ఎప్పటికప్పుడు ఎంట్రీ చేయాలని ఇంక్రిమెంట్ సంబంధించిన వివరాలను నమోదు చేయాలని, సర్వీస్ బుక్కులలో వివరాలను అప్డేట్ చేయాలని పేర్కొనడం జరిగింది. ఆఫీస్ సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగపాణి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆఫీస్ సూపరిండెంట్ వల్లీ మహమ్మద్, డిపిఎంఓ రవీందర్రావు, హెల్త్ సీద్యుకేటర్స్ కె.వి.రాజు, పురుషోత్తం, శారద సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఐ సి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, సీనియర్ అసిస్టెంట్లు ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించిన రామగుండం పోలీస్ కమిషనర్

రామగుండం సెప్టెంబర్ 30,నిజం న్యూస్. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి పదవి విరమణ పొందిన అధికారులను సన్మానించి జ్ఞాపకాలు అందజేసిన సిపి.అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ఎస్ఐ మరియు ఎ ఆర్ఎస్ఐ లను ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి)పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా,పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈరోజు పదవీ విరమణ పొందిన కె.పోచయ్య ఎస్ఐ,సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ 1984 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి 40 సంవత్సరముల విధులను నిర్వర్తించడం జరిగింది. ఎ ఆర్ ఎస్ఐ కె. శ్రీనివాసులు,సి ఏ ఆర్,రామగుండం ,1984 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 40 సంవత్సరముల విధులను నిర్వర్తించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ





పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు.పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు.తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు,ఎఆర్ ఎసిపి ప్రతాప్,సుందర్,ఏఓ అశోక్ కుమార్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్,వామన మూర్తి,సంపత్, శ్రీనివాస్,మల్లేశం, సూపరింటెండెంట్ ఇంద్ర సేనా రెడ్డి,మనోజ్ కుమార్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం,స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 నిజం న్యూస్ సంగెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ మంచినీటి సరఫరా కుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు మరియు శాంతి మండల సమైక్య మహిళా ప్రగతి భవనంలో నిర్వహించిన శాంతి మండల సమైక్య వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా కోర్టుపై దృష్టి పెట్టిందని ప్రతి గ్రామంలో రక్షిత మంచినీరు అందించాలని లక్ష్యంతో పని చేస్తున్నారని గ్రామ మంచినీటి సహాయకులు అవగాహనతో ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. గ్రామంలో మంచినీటి పైపులైన్ నిర్వహణ వాటర్ నీటి నాణ్యత పరీక్షలు క్లోరినేషన్ ప్రక్రియ పై నాలుగు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు గ్రామ సైనికులకు శిక్షణ నిచ్చే గ్రామంలో ఏమైనా చిన్న చిన్న రిపేర్లు ఏమైనా వస్తే వాటిని గ్రామ సహాయకులు రిపేరు చేసుకోవాలన్నారు గ్రామాల్లో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అలాగే గ్రామ ప్రజలకు సరఫరా చేసే మంచినీరు నిలుషితం కాకుండా ప్రజలకు అందించాలని అన్నారు గ్రామంలో 100% మిషన్ భగీరథ నీరు అందించాలని లక్ష్యంతో పని చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. శాంతి మండల సమైక్య మహిళా ప్రగతి భవనంలో నిర్వహించిన శాంతి మండల సమైక్య వార్షిక మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి





మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమని ఆధిశక్తి పరాశక్తి మహిళా శక్తి అని అన్నారు 1994 పూర్వం మహిళలు వంటింటికే పరిమితమైన బయటకి రావాలంటే భయపడే స్థాయి నుండి నేడు కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో పాటు దేశ ఆర్థిక పరిస్థితిని మార్చే స్థాయికి మహిళలు ఎదిగారని అన్నారు మహిళలు పట్టుదలతో నిజాయితీతో పని చేస్తే అభివృద్ధి సాధ్యమని మహిళ సమైక్యల అభివృద్ధి తాను అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి మండల నాయకులు మెట్టుపల్లి రమేష్ మాజీ సర్పంచి కందగట్ల నరహరి మండల నాయకులు అచ్చ నాగరాజు మండల ప్రజా ప్రతినిధులు అధికారులు శాంతి మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు శాంతి మండల సమైక్య మండల స్టాఫ్ అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

## - బిల్ట్ ఫ్యాక్టరీ పై చేసిన ఆరోపణలకు కాంగ్రెస్ పార్టీ కి మంత్రి సీతక్క కి సంబంధం లేదు

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

మంగపేట,సెప్టెంబర్,30 (నిజం న్యూస్)మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిధిగా మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ.మంగపేట మండలములోని కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ దగ్గర జరిగిన సంగటనకు కాంగ్రెస్ పార్టి కి ఎటువంటి సంబందమ్ లెదని మండల కాంగ్రెస్ పార్టి అద్యక్షులు మైల జయరామ్ రెడ్డి అన్నారు రాధ స్టీల్స్ యాజమాన్యానికి కాంగ్రెస్ పార్టీ కి ఎటువంటి సంబంధం లేధు కావాలని కాంగ్రెస్ పార్టీ పై కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ప్రచారాలు చెస్తున్న బిఆర్ ఎస్ పార్టీ నాయకుల తీరు మార్చుకోవాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని మండిపడ్డారు మండలములో ప్రతి ఒక్క విలేకరి సోదరులతో అన్నదమ్ముల బంధం వలె కలిసి మెలిసి మెలిగే బంధం మాదని మాపై మా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేసినంత మాత్రాన అది నిజం కాదని ఆయన



అన్నారు అధికారం కోల్పోయాక బి, ఆర్, ఎస్,నాయకులకు ఎం చేయాలో అర్థం అవ్వక ఇలా ప్రవర్తిస్తున్నారని అన్నారు విద్యుత్ అధికారులపై నిజంగా దాడి జరిగితే చట్టపరంగా అక్కడ జరిగిన విషయాన్ని పరిశీలించి తప్పు చేసిన వ్యక్తులకు ఎటువంటి శిక్ష వేసిన మేము సహకరిస్తామని అంతే కాని నోటికొచ్చిన కారు కూతలు కూస్తే ఊరుకోబోమని అక్కడ జరిగిన విషయానికో పార్టీకి ఎటువంటి సంబంధం లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో .జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ తుడి భగవాన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహా రావ్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మైబూబ్ ఖాన్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల సీనియర్ నాయకులు...మాజీ సర్పంచ్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షులు జంగం భాను చందర్, యువజన కాంగ్రెస్ నాయకులు.ఎడ్ల నరేష్, బట్ట రామారావు, మల్యాల నరేష్,మూగల చంటి,బూర్గుల సతీష్, తదితరులు పాల్గొన్నారు...

# నిరుద్యోగ యువతీ యువకులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళ

## - జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏ.బి ఫంక్షన్ హాల్ లో ఈనెల తేది: 08:10:2024 మంగళవారం నాడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,మహబూబాబాద్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ జాబ్ మేళా థర్డ్స్ ఇట్ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 40o కంపెనీలకు పైగా పాల్గొనడం జరుగుతుంది. కనీస వేతనం 12000/- నుంచి మొదలు ఉంటుందని, 10వ తరగతి, ఇంటర్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హత కలిగిన యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ ఉంటుంది అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే యువతి, యువకులు బయోడేటా ఫామ్ తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్



ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, టౌన్ సీఐ దేవేందర్, బయ్యారం సీఐ రవి, రూరల్ సీఐ సరవయ్య, ఎస్.బి సీఐ చంద్రమౌళి, థర్డ్స్ ఇట్ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారు చందర్, సందీప్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు

**- విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి. - ఎస్ఐ సుధాకర్**

**- వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల అందజేత.**




జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 30: జయశంకర్ భూపాలపల్లి జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్, అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకను పురస్కరించుకొని కళాశాల మరియు పాఠశాలలో వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు భూపాలపల్లి ఎస్సై సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక కొమురయ్య భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూపాలపల్లి ఎస్ ఐ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహనీయుల చరిత్రలను చదవాలని, మంచి సమాజం కోసం పాటుపడాలని విద్యార్థులను కోరారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా కంటే చదువుల్లో పోటీ పడి ఉన్నత స్థాయిలో వుండాలని కోరారు. విద్యార్థులు, యువకులు గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర చాలా గొప్పదని కొనియాడారు. అనంతరం వ్యాసరచన పోటీలో గెలిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రైజ్ మనీతో పాటు బహుమతులను అందజేశారు. మంచి కార్యక్రమాలు నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోత్కు.ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు క్యాతరజు సతీష్, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, పోతుల పవన్,ఓద్దులసాకేత్ రెడ్డి, కొమ్మెర రమేష్ చారి, రాజుల శివ, గోలి లావణ్య, గడ్డం స్వరూప విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డులు పంపిణీ చేసిన ఎంపీ కడియం కావ్య ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు




వరంగల్ సెప్టెంబర్ 30 నిజం న్యూస్ వరంగల్ ఐనవోని మండలంలో కస్తూరిబా పాఠశాలలో విద్యాశాఖ మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యార్థుల హెల్త్ కార్డు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ ఎంపీ కడియం కావ్య హెల్త్ కార్డులు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది . ఎంపీ కడియం కావ్య కె ఆర్ నాగరాజు ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు విద్యార్థులు శరీరక మానసిక ఆరోగ్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు థైరాయిడ్ పిసిఒడి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు విద్యార్థులు సోషల్ మీడియాకు అట్రాక్టివ్ అవ్వకుండా చదువు పైన దృష్టి పెట్టాలని సూచించారు అయినా ఊరిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు తన కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఆరోగ్య సిబ్బంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అపెక్స్ బ్యాంకు చైర్మన్ మారినేని రవీందర్రావు డీఈవో వసంత డిఎం అండ్ హెచ్ ఓ లలిత దేవి ఎమ్మార్వో విక్రం విద్య ఆరోగ్యశాఖ అధికారులు విద్యార్థులు ఉపాధ్యాయులు ఆరోగ్యశాఖ అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రెండవ తేదీ నుండి 14వ తేదీ వరకు దసరా సెలవులు ప్రిన్సిపాల్ పి.అపర్ణ

వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 నిజం న్యూస్ వరంగల్ పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల యందు సెప్టెంబర్ రెండవ తేదీ నుండి 14వ తేదీ వరకు దసరా సెలవులు ఇవ్వడం జరిగిందని. ప్రిన్సిపాల్ పి అపర్ణ తెలియజేయడం జరిగింది. ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు దసరా సెలవులు 2 వ తారీకు నుండి 14 వ తారీకు వరకు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు దసరా సెలవులు ఆరవ తారీఖు నుండి 13 వ తారీకు వరకు ప్రకటించబడ్డాయి 14వ తారీకు మళ్లీ ఇంటర్మీడియట్ పిల్లలు హాస్టల్ కు రావాలి కావున 5వ తారీకు నాడు ఇంటర్మీడియట్ పిల్లల తల్లి లేదా తండ్రి హాస్టల్ వద్దకు వచ్చి పిల్లలను తీసుకువెళ్లాలని ప్రిన్సిపాల్ తెలపడం జరిగింది . దసరా సెలవుల సందర్భంగా మీ యొక్క పిల్లలను తల్లి లేదా తండ్రి వచ్చి పిల్లలను తీసుకపోవాలని పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి. అపర్ణ తెలపడం జరిగింది.

## మా ఊరికి ఆర్టీసీ బస్సుసౌకర్యం కల్పించండి



**- మాజి ఎంపీటీసీ రమ బాయిరాథోడ్**

చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 30(నిజం న్యూస్ ) ఉమ్మడి ఎల్లాయిగూడెం గ్రామ ప్రజల సౌకర్యం కొరకు గౌరవ ఎమ్మెల్యేబస్ సౌకర్యం కల్పించాలని సంబంధిత ఆర్టీసీ డిపో అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగిందినర్సంపేట నుండి వయా జల్లి ఎల్లాయిగూడ్ , చేరువుకొమ్ము తండ ,16 చింతల తండ ,మాణిక్యం తండ గ్రామాల ప్రజలకు చదువుకొనే విద్యార్థులకు నిత్య అవసరాలకు నర్సంపేట కు వెళ్లి రావాలంటే బస్ సౌకర్యం లేక ఇబ్బంది పడ్తున్నారు. కావున మా గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు . ఇట్టి కార్యక్రమం లో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ,మాజి ఎంపీటీసీ రమ బాయి రాథోడ్ తో పాటు మాజి ఉపసర్పంచ్ మోహన్ నాయక్ ,సుఖ్య నాయక్ ,శ్రీను నాయక్ పాల్గొన్నారు

# కార్పొరేట్ శక్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగంచేస్తుంది

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాసు.**

కురవి,నిజంచెపుతాం, సెప్టెంబర్,30:కార్పొరేట్ శక్తులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని పేదలను విస్మరిస్తున్నారని,సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాసు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు.సోమవారం కురవి మండలంలోని తట్టుపల్లి గ్రామంలో సిపిఎం గ్రామశాఖ పదవ మహాసభలు కామ్రేడ్ కొల్లూరు సత్యం కామ్రేడ్ నక్క ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభలకు సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ,పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు.,దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్ట పట్టిస్తున్నారని వారు విమర్శించారు.రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు.అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలక సంవత్సరానికి 12,000 రూపాయల ఇస్తామని చెప్పి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని,విద్యా ఉద్యోగ నియమకాలను పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదని వారు విమర్శించారు.రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది.,40 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని,గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది.ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామాల్లో పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, ప్రజానాట్య మండల జిల్లా కార్యదర్శి నక్క సైదులు,పార్టీ మండల కార్యదర్శి మల్రెడ్డి కోటయ్య,తాడేపల్లి గ్రామ కార్యదర్శి పోతుగంటి మల్లయ్య,కొంపల్లి వీరయ్య, యాదవ్ బిక్షం,గుంతలు అమ్మబొమ్మని, సుశీల,కొల్లూరు ఉపేంద్ర,ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- ప్రత్యేక అధికారులు విద్యా, వైద్యం,శానిటేషన్,లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి,**

**- క్రమం తప్పకుండా వసతి గృహాల సందర్శన, తనిఖీలు చేయాలి,**

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,( నిజం న్యూస్) కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉన్న వాటిని గుర్తించి నిజమైన పేద లబ్ధిదారులకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు, సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ 14, డిఆర్డిఓ 14, ఎస్టీ వెల్ఫేర్ 9, తహసిల్దార్ మరిపెడ 8, కేసముద్రం 6, డిపిఆర్ఓ 6, ఎస్సీ కార్పొరేషన్ 5, ఆర్డీవో మహబూబాబాద్, 5, పోలీస్ 4, వైద్య ఆరోగ్యశాఖ 4, ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం దరఖాస్తులు (131) అందాయని, సంబంధితవిభాగాలకుపంపడంజరిగిందనితెలిపారు,అనంతరం ప్రధాన సమావేశ మందిరంలోప్రజావాణిదరఖాస్తుల పరిశీలన పరిష్కారం, మండలాల ప్రత్యేక అధికారులతో విద్యా, వైద్యం, సానిటేషన్, వసతి గృహాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు,మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం సానిటేషన్, వైద్యం, విద్య వసతి గృహాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు,క్షేత్రస్థాయిలో వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలుతనిఖీనిర్వహించాలన్నారు, విద్యాసంస్థలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉత్తమమైన బోధనలతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు,ప్రతి విభాగం ప్రజలకు పారదర్శకంగా వేగంగా సేవలు అందించాలని%జూ% అన్ని శాఖల అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నర్మద, డిఆర్డిఓ మదన్మోహన్ రాజు, డిపిఓ హరిప్రసాద్, డి డబ్ల్యు ఓ వరలక్ష్మి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాహసిల్దార్ సునీల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు..

**- భూ"తగాదాలలో తాసిల్దార్ వ్యక్తిగత జోక్యం.**

**- హైకోర్టు ఆర్డర్ తో నాకు సంబంధం లేదు.... నేను చెప్పిందే వేదం.**

**- డబ్బులు ఇస్తే చాలు ఎవరికైనా రక్షణ కల్పిస్తా..!?**

**- హైకోర్టు ఆర్డర్ నాకు సంబంధం లేదు... చస్తే చావండి.**

**- కురవి తాహసిల్దార్ చెప్పిందే ఫైనల్..! అట.**

**- న్యాయం కోసం వెళ్లిన బాధితులపై... బూతు పురాణం.**

**- పురుగుల మందు తాగి చచ్చిపోండని ఉచిత సలహా**

**- తహసిల్దార్ వ్యాఖ్యలపై మహబూబాబాద్ కలెక్టర్ కు ఫిర్యాదు.**

**- తహసిల్దార్ పై హైకోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలి.**

**- కలకలం రేపుతున్న తహసిల్దార్ పై ఫిర్యాదు.**

**- గిరిజన రైతులపై జులుం ఎంటి??**

**- విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్ 30:భూవివాదంలో సర్వోన్నత న్యాయస్థానం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తనకు సంబంధం లేదని,కురవి తహసిల్దార్ ఉప్పల సునీల్ రెడ్డి అన్నారని బాధిత గిరిజన రైతులు తేజావత్ రాందాస్,ఉంమ్ల లు ఆరోపించారు. ఇదే మండలంలోని నారాయణపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 131 లో తమకు వారసత్వంగా 30 సంవత్సరాల నుండి భూమిని సాగు చేసుకుంటున్నామని అట్టి భూమిపై మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బంధువుల కన్ను పడడంతో భూమి మొత్తం తమదేనంటూ ప్రతివాదులు తేజావత్ సతీష్ ఇతర వ్యక్తులతో తప్పుడు హద్దులను సృష్టించి కోర్టును తప్పుదోవ పట్టించి కేసు నంబర్ ఓఎస్ 102/2024 ఏ.03/2024 ద్వారా తాత్కాలిక ఇంజక్షన్ ఆర్డర్ తీసుకురావడం జరిగిందని ఇంజక్షన్ ఆర్డర్ అమలు కొరకు తహసిల్దారు ఉప్పల సునీల్ రెడ్డి తో పాటు ఎస్సై బైరు గోపి కలిసి భూమిపై వచ్చి అట్టి భూమిలో బాధితులు వెళ్ళవద్దని తమకు ఆదేశించారని... అప్పటినుండి అట్టి భూమిపై బాధితులు వెళ్లకుండా అధికారుల గౌరవ మేరకు ఉన్నామని తెలిపారు.ఈ క్రమంలో భూమి కబ్జాకు గురైందని కబ్జాదారులకు రక్షణ కల్పించవద్దంటూ తెలుపగా అవేమీ పట్టించుకోకుండా భూ ఖబ్జాదారులకు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బంధువులకు రక్షణ కల్పించారు. దీంతో మీరు కూడా కోర్టులను ఆశ్రయిస్తే కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు రక్షణ కల్పిస్తామని మోఖా పై వచ్చిన అధికారులు తమకు హామీని ఇచ్చారన్నారు.మూడు నెలల తర్వాత బాధితులు తేజావత్ రాందాస్, ఉమ్లా సోదరులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా అట్టి భూమిపై తెలంగాణ హైకోర్టు ఆర్డర్ సీఆర్పి2896/2024 ఆదేశాలు ఇచ్చినప్పటికీ హైకోర్టు ఆదేశాలతో నాకు సంబంధం లేదని నేను మొఖాపై ఏదైతే చెప్పాను అదే ఫైనల్ అంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు.ఈ క్రమంలో తహసిల్దార్ అక్రమంగా శంకర్ నాయక్ బంధువుల వద్ద నుండి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని ఈ ఘాతుకానికి పాల్పడుతున్నట్లు బాధితులు ఆరోపించారు. అయితే ఎవరి హద్దులను వారికి చూపించి సమస్య పరిష్కారం చేయాల్సిందిగా బాధితుల పక్షాన ఉమ్ల కుమారుడు తాహాసిల్దార్ ఉప్పల సునీల్ కుమార్ రెడ్డిని కలిసి ఇద్దరు పెద్ద మనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించాలని వేడుకొనుగా సదరు పెద్దమనుషుల ఆధ్వర్యంలోనే పరిస్థితి తీవ్రతరంగా ఉన్నదని తాము సర్వే చేసి ఎవరి హద్దులు వాళ్లకు చూపించాలని చెప్పారు. దీంతో అట్టి వివాదం కేసులో ఉన్నందున కోర్టు ఆదేశాలు తీసుకొస్తే పటిష్టంగా అమలుపలస్తానని చెప్పడం జరిగిందన్నారు, జరిగిన పరిణామాల్లో భాగంగా తమకు హైకోర్టు ఆదేశాలు స్టే ఆర్డర్ వచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం జరిగింది.హైకోర్టు ఆదేశాలనే పక్కన పెడతారా అంటూ పలువురు విస్మయానికి గురి అవుతున్నారు.ఈ విషయమై సోమవారం తాహసిల్దార్ కార్యాలయానికి బాధితుడు రాందాస్ వెళ్లగా ఆయనపై తాహసిల్దార్ విషం కట్టినట్లు మాట్లాడుతూ..కులాహంకార ధోరణితో మాట్లాడినట్లు బాధితుడు రాందాస్ తెలిపారు.ఈ విధంగా తహసిల్దార్ గిరిజన రైతులపై నివారించి బూతు పురాణాలు అందించిన సునీల్ రెడ్డి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితులు తెలిపారు.




### తాహసిల్దార్ సునీల్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఫిర్యాదు:

జరిగిన ఘటనపై సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గారిని సోమవారం ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. న్యాయం కోసం తహసిల్దార్ కార్యాలయానికి వెళితే పురుగుల మందు తాగి చచ్చిపోండని ఉచిత సలహా ఇస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాహసిల్దార్ సునీల్ రెడ్డిపై కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆవేదన వెళ్లగక్కారు.ఈ ఘటనపై కలెక్టర్ విచారణకు ఆదేశించినట్లు వారు తెలిపారు.

# ఓపెన్ ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చరయ్యాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్.**

ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సోమవారం అదనపు కలెక్టర్ తన చాంబర్ లో విద్యాశాఖ మరియు సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోని మాడల్ స్కూల్ బండారుపల్లి లో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, పదవతరగతి కి సంబంధించి సెంటర్ నందు 129 మంది విద్యారులు, ఇంటర్మీడియట్ కు సంబంధించి సెంటర్ నందు 106 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయి0చాలన్నారు. పరీక్షలో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఎన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరిక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవిన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ నుండి అడిషనల్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ జయదేవ్, పోలీసు శాఖ నుండి ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి.రఫీక్, తపాలా శాఖ నుండి లోకేష్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ నుండి వెంకటేశ్వర్లు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ విజయభాస్కర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## భవన నిర్మాణ కార్మికుని ప్రభుత్వం ఆదుకోవాలి..



**-బీసీడబ్ల్యూఎఫ్-సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య**
**-కార్మికుని పరామర్శించిన ప్రజా సంఘాలు**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 30 నిజం న్యూస్ మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు షేక్ అమీన్ సాబ్ అనారోగ్య కారణాలతో అనుకోకుండా ఆపరేషన్ అయిందన్నారు .అతను పనికి పోయే పరిస్థితిలో లేరని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని బీసీ డబ్ల్యూ ఎఫ్ (సి ఐ టి యు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, సిఐటియు జిల్లా సహా కార్యదర్శి దుండి వీరన్న లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బురహాన్ పురం గ్రామంలో ఆయనను ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఓదార్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కార్మికునిగా సేవలందించారని, అనుకోకుండా అనారోగ్యంగా చిక్కిపోయిన ఆయనకు ఇటీవల కాలంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో మేజర్ ఆపరేషన్ జరిగిందన్నారు. కడుపులో పేగు కు గడ్డలు కావడంతో గడ్డలు తొలగించే ఆపరేషన్ సక్సెస్ అయినప్పటికీ, దానికి క్యాన్సర్ ఎటాక్ అయిందని తెలిపారు. ఆపరేషన్ ఖర్చులు సుమారు ఐదు లక్షలు ఖర్చు అయినప్పటికీ ఈ వైద్యం ఆరోగ్యశ్రీలో లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం స్పందించి అతనికి వైద్య ఖర్చుల డబ్బులు వచ్చే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, బీసీ డబ్ల్యూ ఎఫ్- (సిఐటియు) మండల నాయకులు జినక సైదులు, బుష్పాక ముత్తయ్య, మాగ్బుల్, సూరబోయిన బిక్షం, మిడతపల్లి ఎల్లయ్య, తప్పెట్ల కిరణ్, బానోతు శంకర్, తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గంగరబోయిన రఘు

**- ఇన్స్టాగ్రామ్ రఘుకు సహాయ సహకారాలు అందించడంలో విదేశీయులు.**

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,30:కురవి మండలం నెరడ శివారు చంద్రుతండా కి చెందిన గిరిజన మహిళా మౌనిక కరోనాతో గత ఎడాది మృతి చెందింది.,అనాథగా మారిన తన పిల్లల గురుంచి విషయం తెలుసుకున్న కురవి కి చెందిన యువకుడు ఇన్స్టాగ్రాం రఘు తన ఫాలోవర్స్ నీ సంప్రదించి,వారికి గత వారం రోజుల క్రితం నిత్యవసర వస్తువుల దుస్తువులు కొంత ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది.ఇంకా ఏమైన కావల అని బాబుని అడగగా సోమవారం విదేశీయుడు చందు,సోదరి సౌజన్య జన్మదినం సందర్భంగా ఆ పిల్లలకు ఏదోఒకటి సహాయ చేయాలని అని రఘుకి తెలపగా స్వయంగా మళ్ళీ వారి ఇంటికి వెళ్లి కావాల్సిన తలుపు,ఫ్యాన్,బిందె,వంట పాత్రలు,బోజన ప్లేట్స్ మరియు కొంత ఆర్థిక సహాయం అందించారు.మాకు కావాల్సిన వస్తువులు అందించిన రఘు కి చిన్ని చేతులతో నమస్కారం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గంగరబోయిన సత్యాన్స్,గూడూరు సంతోష్, బండారి కార్తీక్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.ప్రజావాణిలో మొత్తం.51 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఈ ఓ పాణిని, సి పి ఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహీ సేవా 2024 లో భాగంగా రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వేస్ట్ టు ఆర్ట్ వస్తువుల ప్రదర్శన




రామగుండం సెప్టెంబర్ 30,నిజం న్యూస్. స్వచ్ఛతా హీ సేవా -2024 లో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ అన్ ఆధ్వర్యంలో వేస్ట్ టు ఆర్ట్ వస్తువుల ప్రదర్శన,మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. చెడిపోయిన వస్తువులను వృధాగా పార వేయకుండా సృజనాత్మకతతో ఆలోచించి పనికివచ్చే ఇతర వస్తువులలాగా కళాత్మకంగా రూపొందించవచ్చని గతంలో స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించగా ప్రభావితులైన కొందరు మహిళలు తయారు చేసుకువచ్చిన వాటితో నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు.అలాగే గౌతమి నగర్ లోని డ్రై రీసోర్స్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం,హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ ,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ గద్దె బాబు



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి బొల్లికుంట గ్రామంలో గవర్నమెంట్ హై స్కూల్ నూతన రూమ్స్ లో జరుగుతున్న ఫ్లోరింగ్ ఎలక్ట్రికల్ వర్క్స్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ గద్దె బాబు మాట్లాడుతూ స్కూల్ నూతన రూమ్స్ లో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి సంబంధిత అధికారులతో మరియు కాంట్రాక్టర్ తో మాట్లాడి నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలుపుతూ అదేవిధంగా స్కూల్ యొక్క ఆవరణంలో పిల్లలు ఆటలు ఆడుకునే విధంగా ట్రాక్టర్ డోజర్ సాయంతో గ్రౌండ్ క్లీనింగ్ చేయించడం జరిగింది. స్కూల్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ స్కూల్లో ఉన్నటువంటి సమస్యలు అడిగి స్కూల్ పిల్లలకు మంచి భోజనం నీరు వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు స్కూల్లో ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకుని చిన్నచిన్న సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే నా వంతు సహాయ సహకారాలు చేస్తానని అన్నారు. రాబోయే బతుకమ్మ దసరా పండుగ దృష్టిలో పెట్టుకొని డివిజన్ పరిధిలో జంక్షన్ లైట్స్ మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఎంసీ మాజీ డైరెక్టర్ తుమ్మ రవీందర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు సుధాకర్ పసునూరి రవీందర్ మున్సిపల్ సిబ్బంది ఎలక్ట్రికల్ సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఆఫీస్ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలి

**- డాక్టర్ జి మురళీధర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,( నిజం న్యూస్)జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్, ఆధ్వర్యంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ని సీనియర్ అసిస్టెంట్ లకి, ఆఫీస్ సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సీనియర్ అసిస్టెంట్ ని ఉద్దేశించి మాట్లాడుతూ, నేషనల్ హెల్త్ ప్రోగ్రాం సంబంధించిన, నిధులనుఅవసరాలకుఉపయోగించుకోవాలని, స్టాఫ్ అందరి సర్వీస్ బుక్కులలో ఎంట్రీస్ ఎప్పటికప్పుడు ఎంట్రీ చేయాలని ఇంక్రిమెంట్ సంబంధించిన వివరాలను నమోదు చేయాలని, సర్వీస్ బుక్కులలో వివరాలను అప్డేట్ చేయాలని పేర్కొనడం జరిగింది. ఆఫీస్ సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రమీల, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ సారంగపాణి, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆఫీస్ సూపరిండెంట్ వల్లీ మహమ్మద్, డిపిఎంఓ రవీందర్రావు, హెల్త్ సీద్యుకేటర్స్ కె.వి.రాజు, పురుషోత్తం, శారద సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఐ సి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, సీనియర్ అసిస్టెంట్లు ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రామచంద్రాపురం గ్రామ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

**- అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి.**

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సోమవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తన ఛాంబర్లో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ తో కలిసి రామచంద్రాపురం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రాపురం గ్రామానికి చెందిన భూ సమస్యల గుర్తింపు విషయంలో గతం లో దరఖాస్తులు స్వీకరించడం జరిగినదని, దాదాపు 500 పైబడిన దరఖాస్తులు కంప్యూటరీకరణ కూడా జరిగినదని తెలిపరిచినారు.ప్రస్తుతం గతములో దరఖాస్తులు చేయని రైతుల యొక్క భూసమస్యలను గుర్థించుటకు మరియు వారి నుండి మాత్రమే దరఖాస్తులను స్వీకరించుటకు గాను ప్రత్యేక బృందాలు రామచంద్రాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద వుండి దరఖాస్తులను స్వీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. తెలిపారు.ఇట్టి బృందాలు వారికి కేటాయించిన గ్రామ పంచాయతీల్లో 01-10-2024 నుండి 3.10.2024 వరకు పర్యటించి తదనంతరం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేస్తారని అన్నారు. అట్టి నివేదికల ఆధారంగా సమస్యల ను దశల వారిగా పరిశరించి భూమి పై హక్కులను కల్పించుటకు చర్యలు తీసుకోబడునని అన్నారు. కొన్ని అంశాలపై ప్రభుత్వంకు నివేదిక పంపడం జరుగుతుందని తెలిపారు.

## గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి



ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ ఏటూర్ నాగారం సెప్టెంబర్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి.చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (30) దరఖాస్తులనుచిత్రా మీశ్రా ఐటీడీఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగినది.

1.దానవై పేట గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా కి చెందిన కోరం కిరణ్ తండ్రి పేరు శ్రీను ప్రభుత్వ ఆశ్రమం పాఠశాల నందు రోజు వారి కూలి పని చేయుటకు ఐ. టి. డి. ఏ, ఏటూరునాగారం గారి దెగ్గర నుండి అనుమతి ఇప్పించుట గూర్చి దరఖాస్తు చేసినారు

2.గుమ్మడి దొడ్డి గ్రామం వాజీడు మండలం ములుగు జిల్లా కి చెందినా విరప వెంకట నర్సమ్మ భర్త పేరు పాపా రావు కేసు నెంబర్/2023 నాడు వాయిదా పూర్తి అయినప్పటికీ తుది తీర్పు కోసం ఎదురు చూస్తున్న దాని గూర్చి విన్నపం.

3.ఆకుల వారి ఘనపురం ఏటూరునాగారం మండలం ములుగు జిల్లా కి చెందిన బి. లక్ష్మి భర్తపేరు రాములు నా యొక్క కుమారుడికి చదువు అర్హత చూసి అటెండర్ గా ఐ. టి. డి. ఏ పరిధి లో ఇప్పించుట గూర్చి దరఖాస్తు చేసినారు.

4.రాజోలు గ్రామం మహబూబాబాద్ జిల్లా కి చెందిన్నా యాలం బుచ్చమ్మ భర్త పేరు పాపయ్య మరణించినందున కుమారుడైన ఆలం లక్ష్మయ్య తండి పాపయ్య ఉద్యోగం ఇప్పించుతా గూర్చి దరఖాస్తు చేసి యున్నారు.

5.తాడ్వాయి గ్రామము తాడ్వాయి మండలం ములుగుజిల్లా కి చెందినా ఆలేం నవీన్ కుమార్ తండ్రి రామయ్య గిరివికిషం బోరు కు కరెంటు కనెక్షన్ అభ్యన్తరం గూర్చి దరఖాస్తు చేసినారు.

6.మల్లూరు గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందిన కోరం సంధ్య రాణి తండ్రి వెంకన్న భూమి మడి వెంకన్న తండి ఎర్రయ్య పేరు మీద ఉన్న. భూమి ని కుమార్తే అయినా కోరం సంధ్యా రాణి భర్త పేరు చిన్న బాబు పేరు నా మార్చుటా గూర్చి దరఖాస్తు చేసినారు.

7.గంగారం గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చేందిన వీరాపురం గ్రామస్థులు వీరపూర్ గ్రామ నగరం చెరువు మత్తడి తాత్కాలిక మార్మాత్తుల గూర్చి దరఖాస్తు చేసినారు.

8. ఆకుల వారి ఘనపురం ఏటూరునాగారం మండలం ములుగు జిల్లా కి చేందిన గండేపెల్లి నర్సయ్య షెడ్యూల్ తెగలు మరియు ఇతర సంప్రదాయాల హతవి హక్కుల చట్టం 2006 నాకు లో బడి మేము సాగు చేస్తున్నాము భూమి హక్కు పత్రాలు ఇప్పించుట గూర్చి దరఖాస్తు చేసినారు

9. చల్వాయి గ్రామం గోవిందరావు పేట మండల ములుగు జిల్లా కి చేందిన హాపిని లక్ష్మి నారావునా తండ్రి సమ్మయ్య 8 అంగన్వాది కేంద్రం పనులు యొక్క బిల్లు డబ్బులు ఇప్పించుతా గూర్చి దరఖాస్తు చేసి యున్నారు.

10. పస్రా గ్రామం గోవిందరావు పేట మండలం ములుగు జిల్లా కి చెందిన యేసు జయ ప్రకాష్ తండ్రి నాగేశ్వర్ రావు ఏటూరునాగారం.ఐ.టి. డి. ఏ గిరిజన సంక్షేమ శాఖ నుండి కాప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం ఇప్పించుతా గూర్చి దరఖాస్తు చేసినారు

11. మొద్దుల గూడెం గ్రామం గోవిందరావు పేట మండలం ములుగు జిల్లా కి చేసిన భూక్యా శ్రీను తండ్రి సమ్మయ్య మహబూబాబాద్ నుండి ములుగు జిల్లా కు డిప్యూటీషన్ ఇప్పించుతా గర్చి దరఖాస్తు చేసినారు.

12. కన్నాయిగూడెం గ్రామం కన్నయ్య గూడెం మండల్ ములుగు జిల్లా కి చేందిన పోడెం శోభన్ చల్వాయి గ్రామం లో కరెంట్ స్థంభం కూలిపోవడం వల నాలుగు ఇల్లులకు ఇబ్బంది గా ఉన్నందుకు వలన్నా కరెంట్ స్థంభం గురించి దరఖాస్తు చేసినాటు.

13. మదన్ పళ్ళు గగ్రామం ములుగు మండల్ ముక్కుగు జిల్లా కి చేందిన పాలకుర్తి అశోక్ తండ్రి పేరు సమ్మయ్య మహబూబాబాద్ జిల్లా నుండి సీఆర్టీ గా ములుగు జిల్లా కు బదిలీ చేయుట గూర్చి దరఖాస్తు చేసినారు.

14. మదన్ పల్లి గ్రామం ములుగు మండలం ములుగు జిల్లా కి చెందిన పోరిక విజయం తండ్రి చిన్న మహబూబాబాద్ నుండి సీఆర్టీ తెలుగు టీచర్ గా ములుగు జిల్లా కు బదిలీ చేయుట గూర్చి దరఖాస్తు చేసినారు.

15. జాకారం గ్రామం ములుగు మండలం ములుగు జిల్లా కి చేందిన గుగులోతు విజయం భర్త రాగ్య నాయక్ ఎటీసీ జకారం నుండి యూనివర్సిటీ జాకారం లో పని చెద్తున్న దాని గురించి దరఖాస్తు చేసినారు.ఈ కార్యక్రమంలో భీమ్ రావు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, . ఎం. రాజ్ కుమార్ స్టాటిస్టికల్ ఆఫీసర్, అనిల్ , ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రిన్సిపాల్ ఆర్.ఐ.టి.ఐ. ఏటూర్ నాగారం .ఆది నారాయణ మరియు ఇతర సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన పోలీస్ కానిస్టేబుల్ బాల రాజు ని ఘన సత్కారం

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,( నిజం న్యూస్)పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన టీ. బాల రాజు 2334 ని సోమవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ రోజుతో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది.గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించినందుకు ఎస్పీ ప్రత్యేకంగాఅభినందించారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకుసూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన అతని కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలనితెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు.

## బాలికల సంపూర్ణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

**- మహేందర్ జి. అదనపు కలెక్టర్.**

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఈరోజు అనగా 30.09. 2024 రోజున బాలసదనం ములుగు నందు డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్షన్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్పర్సన్ గా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జి హాజరయ్యారు ఈ సందర్భంగా బాలసదినం ద్వారా బాలలకు అందుతున్నటువంటి సేవలు, బాలల యొక్క ఆరోగ్య స్థితిగతులు, బాలల సౌకర్యాలు తదితర విషయాల పైన సమీక్షించడం జరిగింది. కమిటీ సభ్యులతో కలిసి బాలల ప్రొఫైల్సును, మెడికల్ రిపోర్ట్స్ లను, వ్యక్తిగత అభివృద్ధి జాబితాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మహేందర్ జి గారు మాట్లాడుతూ జిల్లాలోని అనాధ బాలలు, వసతి సౌకర్యం అవసరం ఉన్నటువంటి బాలలు, విద్యకు దూరమవుతున్నటువంటి బాలికలను గుర్తించి ఈ బాలసదనంలో చేర్పించాలని తెలిపారు మరియు ఇలాంటి బాలలకు ప్రభుత్వం అనేక రకాలుగా సహాయ సౌకర్యాలను అందిస్తుందని, సిబ్బంది ఎలాంటి జాప్యం లేకుండా బాలికలు అందరికీ తగిన సమయంలో పౌష్టికాహారాన్ని అందించాలని, తగిన రక్షణ కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కమిటీకి సెక్రటరీగా ఉన్న జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ మాట్లాడుతూ జిల్లాలోని రక్షణ ఆదరణ కావలసిన బాలికలను గుర్తించి వారికి బాలసదనం నందు ఆశ్రయము, విద్య, రక్షణ తదితర సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని, వీరందరిని బాలల సంక్షేమ సమితి ముందు హాజరు పరిచి వారి ఆదేశాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు నమ్రత- సైకియాట్రిస్ట్ జిల్లా ఆసుపత్రి, నాగరాజు- ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్, లూర్దు రాజు- కాఫెడ్ ఎన్జీవో వెంకటాపురం, సుమతి- బాలసదనం సూపరిండెంట్, కృష్ణవేణి- ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు బాలసదనం సిబ్బంది బాలికలు, పాల్గొన్నారు.

## ఆమనగల్ , కల్వకుర్తి మార్కెట్ కమిటీలలో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలి



**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం ఇచ్చిన యువజన కాంగ్రెస్ నాయకులు.**

కల్వకుర్తి సెప్టెంబర్ 30 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-ఆమనగల్, కల్వకుర్తి నూతన మార్కెట్ కమిటీలలో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రతిపక్షంలో ఉంటూ అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించామని , పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పిలుపు కార్యక్రమాలను నిర్వహించడమే గాక అనేక ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహించామని , ఎన్నో కేసులు, ఎన్ని ఇబ్బందులు గురిచేసిన పార్టీ జెండా మోసామని గుర్తుచేసారు తెల. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తిస్తామని వారికి వివిధ స్థాయిలలో స్థానం కల్పిస్తామని తెలియజేశారని గుర్తు చేశారు. కాబట్టి రెండు మార్కెట్ కమిటీలలో ఆయా మండలాల్లో ఉన్నటువంటి యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాలరాజు, ఆమనగల్ మండల అధ్యక్షులు రాజశేఖర్, ఆమనగల్ టౌన్ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు జావేద్,పర్వపాకుల రమేష్,రమేష్ గౌడ్ ,గొడుగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 29 మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హయంలో జరిగిన రోడ్ల విస్తరణ, బైపాస్ రోడ్డు, సామూహిక మార్కెట్ యార్డ్, టౌన్ హాల్,వే సైడ్ మార్కెట్ యార్డ్, కందకం కూరగాయల మార్కెట్, తదితర నిలిచిపోయిన అభివృద్ధి పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కలెక్టర్ ఆఫీస్ ప్రజావాణి యందు టిఆర్ఎస్ పార్టీ నాయకులు అదనపు కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ మాజీ మున్సిపల్ చైర్మన్, పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహర్షి పాఠశాల ముందు ఏబీవీపీ నాయకులు ధర్నా



ముస్తాబాద్, సెప్టెంబర్ 30, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మహర్షి పాఠశాల యాజమాన్యం డ్రైవర్ నిర్లక్ష్యం తో మనోజ్ఞ అనే విద్యార్థిని బస్ టైర్ పాప తలపై నుండి వెళ్లడంతో అక్కడిక్కడే మృతి మృతి చెందిన సంఘటన పై ఏబీవీపీ నాయకులు ధర్నా ఆందోళనను మూడు గంటల పాటు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మహర్షి పాఠశాలలో యాజమాన్యం, డ్రైవర్ నిర్లక్ష్యం తోనే విద్యార్థిని మరణించిందని, వెంటనే పాఠశాల పర్మిషన్ రద్దు చేయాలనీ, ప్రభుత్వ ఉపాధ్యయులుగా ఉంటూ మహర్షి యాజమాన్యం ప్రవేట్ పాఠశాల నడిపిస్తూ వున్నారు వారిని సస్పెండ్ చేయాలనీ, చనిపోయిన పాప కుటుంబానికి నష్ట పరిహారం అందించాలని పాఠశాల యాజమాన్యం స్కూల్ బస్ లపైన కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక పాఠశాలలు కనీస వసతులు లేక ఎలాంటి పర్మిషన్ లేకుండా బస్ లకు ఫిట్ నెస్ లేకుండా నడుస్తున్నాయని, అధికారులు పాటించుకో కుండా వారి నిర్లక్ష్యం తోనే ఇలాంటి సంఘటనలు జరుగు తున్నాయని, అధికారులు ప్రైవేట్ పాఠశాలలో లంచాలు తీసుకుంటూ, కాసులకు కక్కుర్తి పడుతూ ఇలాంటి ఘటనలకు కారకులు అవుతున్నారని అన్నారు. జిల్లా విద్య శాఖ అధికారుల పైన, రవాణా శాఖ అధికారుల పైన కుడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు, లా ఫోరమ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్, శ్రీనివాస్, కిషోర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్




సిరిసిల్ల, సెప్టెంబర్ 30(నిజం చెపుతాం)సిపిఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ డ్రాలో రాని వాళ్ళు అదే విధంగా డ్రా లో వచ్చి కూడా డబుల్ బెడ్ రూమ్ రాని వాళ్ళు తమకు వెంటనే డబల్ బెడ్ రూమ్ అందించాలని డిమాండ్ తో సోమవారం రోజున కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ కలెక్టర్ గారు వెంటనే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని అదేవిధంగా డ్రాలో రాని వాళ్ళందరూ సంవత్సరం పాటు పెద్ద ఎత్తున పోరాటం చేసిన సందర్భంగా గత ప్రభుత్వం 963 మందికి డ్రా లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని వాళ్ళందరికీ ఇంటి స్థలం తో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించి 44 మందికి పట్టాలు కూడా ఇవ్వడం జరిగింది కానీ స్థలం చూపించలేదనీ పట్టాలలో కేవలం సర్వే నెంబర్ మాత్రమే వేసి ప్లాట్ నెంబర్ లేకుండా పట్టాలు ఇవ్వడం జరిగిందనీ ఎలక్షన్ రావడంతో కానీ ఎన్నికల కోడ్ రావడంతో పట్టాల పంపిణీ నిలిపివేయడం జరిగిందన్నారు.కాబట్టి సెలెక్ట్ అయి ఉన్న 963 మందికి మళ్లీ సర్వే నిర్వహించకుండా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసి 5 లక్షలు ఇంటి స్థలం అందించాలని, అదేవిధంగా డ్రాలో వచ్చిన వారికి 112 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా వారి స్థానంలో డ్రాలో పేరు రానివారికి ఇవ్వడం జరిగిందినీ వీరికి గత ప్రభుత్వం అన్యాయం చేయడం జరిగిందని వారికి కూడా వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లును అందించాలని అన్నారు .. గత ప్రభుత్వం పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లులో చాలావరకు అనర్హులకు ఇండ్లు రావడం వలన వాళ్ళు డబల్ బెడ్ రూమ్ లో ఉండకుండా ఖాళీగా ఉంటున్నాయనీ కొంతమంది వాటిని గెస్ట్ హౌస్ లుగా ఉపయోగించుకుంటున్నారనీ కొంతమంది అమ్ముకోవడం జరుగుతుందనీ దీనిపై కలెక్టర్ గారు తక్షణం చర్యలు తీసుకుని అధికారులతో రీసర్వే చేయించి అనర్హులను తొలగించి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఎవరైతే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని వాళ్లకు ఇచ్చినట్లయితే చాలామందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ గారు వెంటనే చర్యలు తీసుకొని నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్లతో పాటు రీసర్వే చేయించి అనర్హులను తొలగించి అర్హులైన వారికి న్యాయం చేయాలని అన్నారు. ఈ సమస్య వెంటనే పరిష్కారం జరగకుంటే దశలవారీగా పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ రాని వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ , ఎగమంటి ఎల్లారెడ్డి , సూరం పద్మ , అన్నల్దాస్ గణేష్ , ఎలిగేటి రాజశేఖర్ , సావన పెల్లి రాములు , బెజిగం సురేష్ , ఓడ్నాల వీరేశం , సందుపట్ల పోచమల్లు , గాజుల రూప , నల్ల లావణ్య , స్వప్న , తిరుపతి , బాబు , శ్రీనివాస్ డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు

## సారంపల్లి గౌడ సంఘం నూతన పాలకవర్గం నియామకం




తంగళ్లపల్లి, సెప్టెంబర్ 30, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామములో గ్రామ గీత కార్మికుల సంక్షేమ సంఘం ( గౌడ సంఘం) అధ్యక్షుడిగా గుగ్గిళ్ల నర్సయ్య గౌడ్ నియామక మయ్యారు. ఉపాధ్యక్షునిగా కోల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా గుగ్గిళ్ళ ఆంజనేయులు, కోలా పరశు రాములు, అంబటి రాములు, గుగ్గిళ్ళ మల్లేశం, గుగ్గిళ్ళ శేఖర్, కోలా తిరుపతి, గడ్డమీది సత్తయ్య అను వారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం మాజి నాయకులు, కులస్థులు, పలువురు గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో భాగంగా కోలా గంగారాం, గుగ్గిళ్ళ రాములు, గుగ్గిళ్ళ శ్రీనివాస్, ఎల్లయ్య, భూమేష్, రాజయ్య, బలుసాని దేవరాజు, బుర్ర శ్రీనివాస్, కోలా దేవయ్య, గుగ్గిళ్ళ సాయిరాం, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

### - గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి
### - గ్రామాలలో స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
### - వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



కోనరావుపేట, సెప్టెంబర్ 30(నిజం చెపుతాం)నేరాల నియంత్రణనే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని అందులో భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం సోమవారం కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి, గ్రామంలో సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్స్ లేని 21 ద్విచక్ర వాహనాలు , ఒక ఆటో స్వాధీనం చేసుకోవడం జరిగిందని,సబంధించిన వాహన దారులకు సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకవెల్లచని ఏఎస్పీ తెలిపారు.. అనంతరం ఏఎస్పీ మట్లాడుతు ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు,లేదా డయల్ 100 కాల్ కు చేసి సమాచారం అందించాలని వెంటనే చర్యలు చేపడతాం అన్నారు.గ్రామాల్లో యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో గంజాయి,గుడుంబా తయారీకి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ వారికి అందించాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలల్లో,నేరాల నియంత్రణ లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ వెంజటేశ్వర్లు, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, అశోక్ ,పోలీస్ సిబ్బంది , డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడికి టిఆర్టిఎఫ్ అభినందనలు



సిరిసిల్ల, సెప్టెంబర్ 30(నిజం చెపుతాం) జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన తాడూరి సంపత్ కుమార్ గారికి టిఆర్టిఎఫ్ జిల్లా శాఖ పక్షాన ఘనంగా సన్మానించడం జరిగిందని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయస్థాయిలో ఎన్నిక కావడం అనేది అసాధారణమైన విషయమని, కానీ వారు జాతీయ స్థాయికి ఎంపిక కావడం మన జిల్లాకు మరియు రాష్ట్రానికి గర్వకారణమని తెలియజేశారు. అదేవిధంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ అతని యొక్క లక్ష్యం వందమందిని సైన్స్ లో ఇన్నోవేటర్స్ గా మార్చడమని,ఇప్పటి వరకు 53 మంది ఇన్నోవేటర్స్ గా శాస్త్రవేత్తలుగా ఎదిగారని తెలిపారు. నాకు ఈ అవార్డు వచ్చి నా బాధ్యతను మరింతగా పెంచిందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్,బోయన్న గారి నారాయణ, అవార్డు గ్రహీత తాడూరి సంపత్ కుమార్, టిఆర్టిఎఫ్ నాయకులు పోతుగంటి రమేష్,మహేశుని లక్ష్మీనారాయణ, లక్కే లక్ష్మీరాజం, ఆసాని అనిల్ రెడ్డి, బూట్ల శ్రీనివాస్, గుగులోతు రమేష్ నాయక్, చెక్కిళ్ల శ్రీనివాస్ గౌడ్, కోటగిరి ఆంజనేయులు, మహేశుని లక్ష్మీనారాయణ, గాజంగి విష్ణు తదితరులు పాల్గొన్నారు

## మహర్షి స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### - జిల్లాలో ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి
### - చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలి
### - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు డిమాండ్



సిరిసిల్ల, సెప్టెంబర్ 30(నిజం చెపుతాం)ముస్తాబాద్ మండలంలోని మహర్షి ప్రైవేటు పాఠశాలలో బస్సు టైర్ కింద పడి చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు డిమాండ్ చేశారు..ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పూర్తిగా జిల్లా రవాణా శాఖ అధికారి జిల్లా విద్యాధికారుల నిర్లక్ష్యంతోనే మనోజ్ఞ అనే విద్యార్థి చనిపోయిందని దీనిలో అధికారుల నిర్లక్ష్య లోపం జరిగిందని అన్నారు వెంటనే మహర్షి పాఠశాల యాజమాన్యంపై కేసు నమోదు చేసి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అన్నారు.అదేవిధంగా జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి ప్రతి పాఠశాల బస్సు ఫిట్నెస్ పర్యవేక్షణ చేసి పిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఎం అనిల్, సుమన్ ,సాయి భరత్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి పాఠశాల యజమాన్యం డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం బలి



సిరిసిల్ల, సెప్టెంబర్ 30(నిజం చెపుతాం) భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు . తను మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోమహర్షి పాఠశాల డ్రైవర్ నిర్లక్ష్యంతో చిన్నారి విద్యార్థిని తలపై నుండి స్కూల్ బస్సు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిందని ఆ పాఠశాల పర్మిషన్ రద్దు చేయాలని అలాగే ఈ సంఘటనకి కారణమైన వాళ్లపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల యజమాన్యంపై కేసు పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎలాంటి పర్మిషన్ లేకుండా ఫిట్నెస్ లేకుండా స్కూల్ బస్సులు నడిపిస్తున్నారు అని విద్యార్థులను బస్సులలో అధికంగా పరిమితికి మించి ఎక్కించుకొని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అధికారులు పట్టించుకోక పోవడం ఈలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అని ఈలాంటి సంఘటనలు జరగకుండా రవాణా శాఖ అధికారులు విద్యాశాఖ అధికారులు పట్టించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు కోడం వెంకటేష్, వావిలాల సాయి, శ్రీనివాస్, అరవింద్,సందీప్.,నరేష్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాగంటి గోపినాథ్



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 30 నిజం ప్రతినిధి: జూబ్లీహిల్స్ శాసన సభ్యులు బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ షైక్ పెట్ డివిజన్ వివేకానంద నగర్ కాలనీ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను 14,00,000/- రూపాయల వ్యయంతో మంజూరు అయినా రోడ్డు పనులను మాగంటి గోపినాథ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా మాగంటి గోపినాథ్ మాట్లాడుతూ కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్కు వారు సూచించారు డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ మోహన్ రావు డివిజన్ ప్రెసిడెంట్ దుర్గం ప్రదీప్ కుమార్ కాలనీ ప్రెసిడెంట్ కృష్ణ సెక్రటరీ ప్రవీణ్ శ్రీనివాస్ వెంకటేశ్వర్ రెడ్డి కన్నా మరియు నాయకలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఎం.ఎ నగర్ లో నీటి వృధాను అరికట్టే కార్యక్రమం పై అవగాహన ర్యాలీ




శేరిలింగంపల్లి, 30 సెప్టెంబర్ ( నిజం చెపుతాం ) : - మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ లో వాటర్ ఎయిడ్ ఇండియా కమ్యూనిటీ పేసిలటర్ దేవదాస్ మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టి, లీకేజీల గుర్తించి సత్వరం వాటి మరమ్మత్తులు చేసుకోవాలని అవగాహన కార్యక్రమం గురించి వివరిస్తూ ఎం.ఎ నగర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దోర్నాలరవికుమార్, సురేష్ యాదవ్, కడుకుంట్ల రాంబాబు, బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్, అనిల్ రెడ్డిల బృందం స్థానికంగా ఉన్న ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, విద్యార్థులతో కలిసి ర్యాలీగా బయలుదేరి కాలనీలో వీధి వీధి తిరుగుతూ సేవ్ వాటర్, సేవ్ లైఫ్ అంటూ నినాదాలు చేస్తూ కాలనీ కలియ తిరిగారు. నీటి విలువ గురించి తెలియపర్చుతూ నీటి వృధాను అరికట్టాలని, ప్రతీ ఇంట్లో నీటి నిలువ ట్యాంకులు నిండితే వెంటనే నల్ల కట్టేసి ఇతరుల అవసరాల కోసం వారికి ఆ నీరు ఉపయోగ పడుతుంది అని వృథాగా రోడ్ల పైకి, డ్రైనేజ్ లో కి వదలవద్దు అని తెలియ జేశారు. హైటెక్ జోన్ లో నీటి ఇబ్బందులు రాకుండా ప్రతీ గృహ నిర్మాణ దారుడు ఇంకుడు గుంతలు విధి గా ఏర్పాటు చేసుకోవాలి అని, అలాగే లీకేజీ లాంటివి ఉంటే వెంటనే మరమ్మత్తులు చేసుకోవాలని మానవుని దైనందిన జీవితంలో నీటి యొక్క అవసరత, దాని పొదుపు గా వాడుకోవాలిసిన ఆవశ్యకతను బండి రామకృష్ణ గౌడ్, కడుకుంట్ల రాంబాబు లు వివరిస్తూ భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగితే అవి మనకు ఉపయోగ పడతాయి కాబట్టి దీనిపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ ఉండాలని అన్నారు. లేదంటే పొరుగు రాష్ట్ర మైన కర్ణాటక నీటి కష్టాలు వస్తాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్ నేత, మధు, శ్రీకాంత్, సత్య రాజ్, నాగేష్, హీరా వర్ధన్, సుమన్ లతో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## బాలల లైంగిక వేధింపులపై అవగాహన




చందుర్తి సెప్టెంబర్ 30(నిజం న్యూస్ ): జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాలల లైంగిక వేధింపులపై చందుర్తి మండలంలోని జోగాపూర్ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్, కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పోలీస్ డిపార్ట్మెంట్ చందుర్తి ఏఎస్ఐ బాబు, ఐసిపిఎస్ విజయకుమార్ హాజరై మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాలల హక్కులు మరియు పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఎవరైనా అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే 100 మరియు 1098 కు 871256425 కి సమాచారం ఇవ్వాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రాజూరి సద్గుణ చారి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , మరియు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## క్రిస్టన్ మైనార్టీ ఆధ్వర్యంలో బైబిల్ విజ్ఞాన యాత్ర

### - జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు



(నిజం న్యూస్ షాద్నగర్ )ఆసియాలో పెద్ద చర్చి లలో ఒకటైన క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం కర్ణపుర్ చేర్చి కి నియోజకవర్గ పరిధిలోని చర్చ ఫాదర్ లు ,వారి కుటుంబ సభ్యులతో బైబిల్ విజ్ఞాన యాత్ర కు బయలుదేరి వెళ్తున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ..మానవాళి జీవితం ఎల్లవేళలా సుఖశాంతులతో ,దైవ చింతనతో జీవనం సాగించాలని కోరారు. వరంగల్,మెదక్ జిల్లాల్లో ఆన్న ప్రముఖ చేర్చిలను సందర్శించనున్నట్లు చర్చ్ ఫాదర్ జోసఫ్ గారు తెలిపారు. స్వామి దాస్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది ఈ యాత్రకు వెళ్తున్నారు.యాత్రకు వెళ్తున్న వారిలో చించొడు గ్రామ చర్చి పాస్టర్ దేవయ్య ,కొందుర్గు మండలం పాస్టర్ రవి కుమార్ ,కేశంపేట్ మండలం కృష్ణయ్య పాస్టర్, కొత్తూరు మండలం ఈశ్వర్య పాస్టర్ , నందిగామ మండలం పీటర్ ఫాదర్, చౌదరి గూడెం మండలంలోని మాణిక్యం ఫాస్టర్ , చిన్న రవి తేజ,అనంతం తదితరులు ఉన్నారు.

## డబల్ బెడ్ రూమ్ లను సందర్శించీనా రహమత్ నగర్ కార్పోరేటర్ సి ఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 30 నిజం ప్రతినిధి: జూబ్లీహిల్స్ నియోజక వర్గం రహమత్ నగర్ డివిజన్ లోని కమలానగర్ బస్తి లో ఉన్న డబల్ బెడ్ రూమ్ లను రహ్మత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి సందర్శించారు గత 9 సంవత్సరాల నుండి కొంతమంది అర్హులకు డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని లబ్ధిదారులు తెలియజేశారు గతంలో కొంతమంది కి ఇచ్చినప్పటికి కొంతమంది కి పెండింగ్ వున్నాయి అని రహమత్ నగర్ కార్పోరేటర్ సి ఎన్ రెడ్డి వినతి పత్రం అంధజేశారు ఈ సందర్భంగా రహమత్ నగర్ కార్పోరేటర్ సి ఎన్ రెడ్డి ఈ విషయమై సంబంధిత %=ణా% తో కలెక్టర్ తో మాట్లాడి అర్హులైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ లు మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ని కలిసి వినతి పత్రం అంధజేసిన రహమత్ నగర్ కార్పోరేటర్ సి ఎన్ రెడ్డి



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 30 నిజం ప్రతినిధి: జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ లోని కమలానగర్ లో ఉన్న డబల్ బెడ్ రూమ్ లను అసలైన లబ్దిదారులకు ఇచ్చిన తరువాత మిగతా వాళ్లకు కేటాయించాల్సిందిగా కోరుతూ ఈరోజు రహమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ని కలిసి అదేవిధంగా ఈ విషయమై కలెక్టర్ కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది డబల్ బెడ్ రూమ్ లను గతంలో కేటాయించిన సభ్యులతో పాటు ఇంకా కొంతమంది పెండింగ్ లో వున్న లబ్దిదారులకు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది

## వృద్ధులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

### - సిడిపిఓ శాంతి శ్రీ.



మహేశ్వరం, సెప్టెంబర్ 30 నిజం, న్యూస్ ప్రతినిధి:వృద్ధులు మానసిక ఒత్తిడికి లోను కాకుండా సంతోషంగా ఉండాలని సిడిపిఓ శాంతి శ్రీ అన్నారు. సోమవారం రావిరాల అంగన్వాడీ కేంద్రంలో వృద్ధుల దినోత్సవా న్ని పురస్కరించుకొని వృద్దులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వృద్ధులకు ఏమైనా అత్యవసర సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14567 అనే నెంబర్లను సంప్రదించాలని ఆమె సూచించారు. వృద్ధులు మంచి పోషకాహారం తీసుకొని యోగ మెడిటేషన్ ఎల్లప్పుడూ చేయాలని ఆమె తెలిపారు. ఆహార పదార్థాలను మెత్తగా ఉండే రాగి జావా లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ విద్యావతి, డాక్టర్ తేజస్విని, ప్రధానోపాధ్యాయురాలు హరిత రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఎస్.ఐ మీర్జా నయీమ్ ఉద్దీన్ బేగ్ ను ఘనంగా సన్మానించిన రంగారెడ్డి జిల్లా మాజీ వక్ బోర్డు చైర్మన్ ఎం ఏ సమీర్



మహేశ్వరం, సెప్టెంబర్ 30 నిజం, న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ సిటీ పోలీసులో ఎస్.ఐగా గత 40 సంవత్సరాల పాటు అనేక రకాల సేవలు అందించిన పహడీ షరీఫ్ కు చెందిన ఎస్సై మీర్జా నయీమ్ ఉద్దీన్ బేగ్ ను రంగారెడ్డి జిల్లా మాజీ వక్ఫోర్డ్ చైర్మన్ ఎం.ఏ సమీర్ ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. హెచ్. ఓ సత్యనారాయణ, ఎస్.ఐ శివప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత బియ్యం కమిషన్ డబ్బులను చెల్లించాలి

### - తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్.



మహేశ్వరం, సెప్టెంబర్ 30 నిజం, న్యూస్ ప్రతినిధి:ఉచిత బియ్యం కమిషన్ డబ్బులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిమామిడి లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం హైదరాబాదులోని సివిల్ సప్లై కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్ ఎంకే రాథోడ్ కు వినతి పత్రాన్ని ఆయన రేషన్ డీలర్ల సంఘం నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ డీలర్లకు నెలనెలకు కమిషన్ డబ్బులు రాక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆయన వినతిపత్రంలో తెలిపారు. ఎన్నో సంవత్సరాల తరబడి రేషన్ షాపులను నిర్వహిస్తు, ప్రభుత్వ ఆదేశాలతో రేషన్ బియ్యం ను అందజేస్తున్నామని ఆయన అన్నారు. రోజురోజుకు నిత్యవసర ధరలు పెరుగుతుండడంతో కమిషన్ డబ్బులు రాక డీలర్లు మానసికంగా ఆందోళనలు చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. దసరా పండుగల దృష్ట్యా ఆగస్టు, సెప్టెంబర్ నెల కమిషన్ డబ్బులను వెంటనే అందజేయాలని ఆయన అధికారులను కోరారు. కమిషన్ డబ్బులను తొందరలోనే ఇప్పించే విధంగా కృషి చేయనున్నట్లు అధికారులు వెల్లడించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ, భానుచందర్ గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మాజీ సర్పంచ్ సాయం అభినందనీయం



చేవెళ్ల, సెప్టెంబర్ 30 (నిజం న్యూస్) : చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల బలోపేతానికి దాతగా చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి అందించిన సాయం అభినందనీయమని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో రూపు దిద్దుకుంటుంది. నేటి బాలలను రేపటి భావిపౌరులుగా తీర్చిదిద్దేది పాఠశాలల్లోనే. అందుకే గుడికి చేసే ఉపకారం కంటే బడికి చేసే సాయం ఎక్కువ అంటారు. అటువంటి పాఠశాలకు చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి సంపాదించిన దాంట్లో కొంత మొత్తాన్ని వెచ్చించి పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. ఆ మరుగుదొడ్లను వారు సోమవారం ప్రారంభం చేసి విద్యార్థులకు వినియోగంలోకి తెచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి మాట్లాడుతూ.. బడిలో అన్ని సౌకర్యాలు ఉంటేనే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా వినగలుగుతారని, అయితే బడిలో కనీస సౌకర్యాల్లో ఒకటైన మరుగుదొడ్డి లేకపోతే విద్యార్థులకు అదెంతో ఇబ్బందిగా ఉంటుందని, ముఖ్యంగా బాలికలకైతే మరింత సమస్యగా ఉంటుందని, ఇలాంటి సమస్య తన దృష్టికి రాగానే స్పందించి ఈ కార్యక్రమానికి పూనుకున్నామని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పాటు తమ స్వంత నిధులు రూ.2 లక్షలతో పాఠశాలకు మరుగుదొడ్లను నిర్మాణం చేసి వినియోగంలోకి తేవడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయించిన శైలజా ఆగిరెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ దవాఖానలో అన్ని రకాల వైద్య సేవలను అందిస్తున్నాం

### - సూపరిండెంట్ అమేర్ సిద్దిఖీ.



మహేశ్వరం, సెప్టెంబర్ 30 నిజం, న్యూస్ ప్రతినిధి: ప్రభుత్వ దవాఖానాలలో అన్ని రకాల వైద్య సేవలను శరవేగంగా నిర్వహిస్తున్నామని సూపరిండెంట్ అమీర్ సిద్ధిఖీ అన్నారు. సోమవారం మహేశ్వరం ప్రభుత్వ దవాఖానాలో గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్లను చేసి డెలివరీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానాలోనే ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు ప్రైవేటు దవాఖానాలకు వెళ్లి డబ్బులను వృధా చేసుకోవద్దని ఆయన సూచించారు. ప్రభుత్వ దవాఖానలలో అత్యున్నతమైన వైద్యులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. మహేశ్వరం ప్రభుత్వ దవాఖాలలో ఆపరేషన్ లతోపాటు రోజురోజుకు వైద్య సేవలను విస్తరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్లు గాయత్రి దేవి, నిర్మల, సంపత్ నర్సులు వసంత, నాగలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద విద్యాసంస్థలో ముందస్తు బతుకమ్మ వేడుకలు





చేవెళ్ల, సెప్టెంబర్ 30 (నిజం న్యూస్) :చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద విద్యాసంస్థలో ఆ విద్యాసంస్థ చైర్మన్ లావణ్య నరేష్, డీన్ మోనిక, ప్రిన్సిపాల్ ప్రియాన్షి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాల్లో విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆ విద్యాసంస్థ మేనేజర్ రాచర్ల నరేష్, ప్రిన్సిపాల్ ప్రియాన్షి మాట్లాడుతూ.. పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మను ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని వారు అన్నారు. తొమ్మిది రోజులు జరుపుకునే ఈ బతుకమ్మ పండుగకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు ఈ బతుకమ్మ సంబరాల్లో పాల్గొని రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ సమీపంలో గల పుష్కరిణిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు కుమార్, పాఠశాల మేనేజర్ రాచర్ల నరేష్, ఉపాధ్యాయులు శశికళ, భార్గవి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మీ, అక్షిత, లేఖ, అపర్ణ, మాధవి, భవాని, పురుషోత్తం, శ్రీకాంత్, శ్రీనివాస్, లక్ష్మీకాంత్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో స్వచ్ఛతాహి సేవ ప్రతిజ్ఞ 2024



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(నిజం న్యూస్):- పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశు భ్రత మనందరి బాధ్యత అని, పర్యావరణాన్ని రక్షిద్దాం అని, చెత్తని మురుగు కాలువలో వేయొద్దని, చెత్త డబ్బాలు వినియోగించాలని, ఇంటి ఆవరణలో నీటినిల్వలు ఉండకుండా చూడాలని, డెంగ్యూ మలేరియా వ్యాధులను తరిమి కొడదామని, ప్లాస్టిక్ నిషేధం మరియు పర్యావరణాన్ని కాపాడాలని మనందరం పరిశుభ్రతతో మరియు పర్యావరణాన్ని కాపాడటం లో భాగస్వాములులమయితే మన బాపూజీ గారు కలలు కన్న స్వచ్ఛభారత్ నిజం చేయాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్ ఏ సమద్, ప్రిన్సిపాల్ జే .రవీందర్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## కాటమయ్య రక్ష కవచం సేఫ్టీ కిట్టు పై అవగాహన

### - అమంగల్ ఎక్సైజ్ సిఐ బద్యానాద్ చౌహాన్..



మాడ్గుల సెప్టెంబర్ 30(నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఏర్పాటు చేసిన కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ కిట్ తో గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరగదని ఆమనగల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బద్యా నాద్ చౌహాన్ అన్నారు. ప్రొవిషన్%ం% ఎక్సైజ్ స్టేషన్ ఆమనగల్ పరిధిలోని చరికొండ గ్రామంలో కాటమయ్య రక్షణ సేఫ్టీ కవచం కిట్టు పై సోమవారం బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆమనగల్ ఎక్సైజ్ సీఐ బద్య నాథ్ చౌహాన్ తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతు ఆమనగల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆమనగల్,కడ్తాల్ , తలకొండపల్లి,మాడ్గుల మండలాలకు సంబంధించిన 75 కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు.అందులో భాగంగా కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామంలో 47 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్లు అందజేసి ఆ కిట్టు ఏ విధంగా ఉపయోగపడుతుందో,ఏ విధంగా వాడుకోవాలో అవగాహన కల్పించినట్లు సిఐ బద్యానాద్ చౌహాన్ తెలిపారు.లైసెన్స్ కలిగిన గీత కార్మికులందరికీ విడుదలవారీగా కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్లు అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కృష్ణ ప్రసాద్,మహాదేవ రెడ్డి (బిసి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్),జూనియర్ అసిస్టెంట్ రవీందర్,స్టేట్ కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు,గీత కార్మికులు ఎన్ వెంకన్న,బి నరేష్,నరసింహ,శ్రీకాంత్, నరేందర్,మధు,ప్రవీణ్ తదితర గీత కార్మికులు పాల్గొన్నారు.

## విజయవంతంగా సంక్లిష్ట కాలేయ శస్త్రచికిత్స...



గండిపేట్, సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం): 26 ఏళ్ల వ్యక్తికి కాలేయ శ(స్త్ర చికిత్స నం విజయవంతంగా పూర్తి చేసిన ఘనత ఆలివ్ ఆసుపత్రి వైద్యుల బృందానికి దక్కిందని ప్రముఖ సీనియర్ డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు. ఫోకల్ నోద్యులర్ హైపర్ ప్లాసియా (ఎఫ్ ఎం హెచ్) 2 ఫైబ్రోలామెల్లార్ వేరియంట్ ఆఫ్ హెపాటో సెల్యులర్ కార్సినోమా( హెచ్ సి సి), పిత్తాశయ రాళ్లతో బాధపడుతున్న ఓ 25 సంవత్సరాల వ్యక్తి కి మెహిదిపట్నం నాలానగర్ ఆసుపత్రిలో కొద్దిరోజుల క్రితం ఆపరేషన్ విజయవంతం చేరారు. దీంతో రోగి సాధారణంగా క్షేమంగా ఉన్నాడని తెలిపారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వివిధ రకాల పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స ద్వారా 12 సెంటీమీటర్ల కణితి, పిత్తాశయ రాళ్లను తొలగించినట్లు తెలిపారు.ఆలివ్ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు.

## కేఎల్ఆర్ ను సన్మానించిన నియోజకవర్గం నాయకులు



మహేశ్వరం, సెప్టెంబర్ 30 నిజం, న్యూస్ ప్రతినిధి: గత కొన్ని రోజుల నుండి విదేశీ పర్యటనలను పూర్తి చేసుకొని స్వదేశానికి చేరుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నీ సోమవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుని వలె పని చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గడపకు చేరే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - గిరెడ్డి మహేందర్ రెడ్డి



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం న్యూస్) కొంతమంది బి ఆర్ ఎస్ అవకాశవాదులు ప్రజలను రెచ్చగొట్టే పనిలో ఉన్నారని, కొందరికి రూ.? 5000 దాకా ఇచ్చి వారితో సీఎంపై వ్యతిరేకంగా మాట్లాడిస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. పేదలను నిలబెట్టడమే తప్ప, పడగొట్టడం కాంగ్రెస్ ప్రభుత్వం విధానం కాదన్నారు అక్రమ నిర్మాణాల కూల్చివేతలను కొందరు నేతలు భూతద్దంలో చూపెట్టే పనిలో ఉన్నారని, అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్లు పెడితే తప్ప అని ప్రశ్నించారు అక్రమ నిర్మాణాలకు %దీ=ూ% నేతలు మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు రాజకీయ లబ్ధి కోసం కొందరు %దీ=ూ% నేతలు అత్యుత్సాహంతో చేసే ప్రకటనలతో ప్రజలు ఆందోళనకు గురి కావద్దని, పేదల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ప్రజలు హైడ్రాకు సహకరించాలని గిరెడ్డి మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

## పిట్టలా రాలిపోతున్న గురుకుల,సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు పేరుకే సంక్షేమం అంతా సంక్షోభమే. ఏ ఐ ఎస్ బి జిల్లా అధ్యక్షులు. రవీందర్ గౌడ్



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం న్యూస్) బుక్కెడు బువ్వకోసం"అమ్మ ఓడిని విడిచి ఆస్పత్రుల పాలు అవుతున్న విద్యార్థులుకొన్ని హాస్టలల్లో విద్యార్థుల మరణ మృదంగాలు...చావు డప్పుల మోతలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారానికో జిల్లాలో విషాదచాయా సంఘటనలు సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు చనిపోతున్నా కనీసం స్పందించని రాష్ట్ర ప్రభుత్వం గురుకుల,కేజీబీవీ,సంక్షేమ హాస్టలల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలిసీ.ఎం గారు జెర గురుకుల,సంక్షేమ హాస్టళ్ల వైపు ఒకసారి ద్రుష్టిపేట్టండి(ఏ.ఐ.ఎస్.బీ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే "గురుకులాలు,సంక్షేమ హాస్టళు ,,కేజీవీబీ హాస్టళ్ల నిర్వహణ చాలా అధ్వానంగా తయరయ్యాయాని,విద్యార్థులకూ కనీస రక్షణ కరువైందని (%ూ.×.ా.దీ%) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టలల్లో విద్యార్థులకూ జ్వరాలు వచ్చిన వారి ఆరోగ్యాలు బాగాలేకున్నా కనీసం పట్టించుకునే వారే దిక్కులేరాని,వారు తినే అన్నంలో పురుగులు,బొద్దింకలు,బల్లులు,కప్పలు రోజుకో హాస్టళ్ళల్లో వస్తున్నా సంఘటనలు చూస్తూనే ఉన్నామాని ఆయన అన్నారు.సరిపడా గదులు,నీరు, బాత్రూంలు లేకపోవడం,ఉన్న వాటిని ప్రతి రోజు శుభ్రం చేయకపోవడం వలన విద్యార్థులు చాలా అవస్థలకు గురవుతున్నారని,మరియు డెంగ్యూ,మలేరియా,టైపాడ్ జ్వరాలు వస్తే కనీసం ట్యాబ్లేట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులు ఈ తెలంగాణ రాష్ట్రంలో చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు...ఫూడ్ పాయిజాన్ అయ్యి హాస్పిటలల్లోకి విద్యార్థులు చేరితే మళ్ళీ తిరిగి హాస్టళ్ళల్లోకి వస్తారా రారా అనే భయందోళనలలో విద్యార్థుల తల్లి,తండ్రులు ఉన్నారని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హాస్టలల్లో ఉండే విద్యార్థులు పిట్టలా రాలిపోతున్నారని,మరణ మృదంగాలుగా,చావు డప్పుల మొతలుగా అయితునాయని,బుక్కెడు బువ్వకోసం అమ్మ ఓడిని విడిచి హాస్టలల్లో ఉండి ఆస్పత్రుల పాలు అవుతున్న కనీసం స్పందించని రాష్ట్ర ప్రభుత్వం అని ఆయన అన్నారు.గత నేలలో గురుకుల హాస్టళ్ళల్లో ఐదుగురు విద్యార్థులు చనిపోయిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకునే పరిస్థితులల్లో లేదు...అంటే "పేద మధ్యతరగతి విద్యార్థుల ప్రాణాలు అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వనికి కొద్దిగా అయినా పట్టింపులేదూ అనే విషయాన్ని మనం గమనిస్తూనే ఉన్నాము ఇట్టి సమస్యలనూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కారించి చనిపోయిన విద్యార్థుల తల్లీ,తండ్రుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేశారు

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రైతుల డిమాండ్. ధర్నా రాస్తారోకు



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం సెప్టెంబర్ 30 (నిజం చెపుతాం న్యూస్)రైతులందరికీ రెండు లక్షల రుణం మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు సోమవారం గాంధారి మండల కేంద్రంలో రస్తారోకో నిర్వహించారు పార్టీలకు అతీతంగా జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన రైతులు ప్రధాన రహదారిపై బెటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు పట్టా పాస్ పుస్తకాలే ప్రామాణికంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని రైతు భరోసా కింద 15000 విడుదల చేయాలని పాడి రైతులకు పెండింగ్లో ఉన్న పాల బిల్లు విడుదల చేయాలని అన్ని రకాల ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు ధర్నాలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ పాల్గొని రైతులకు సంఘీభావం ప్రకటించారు రైతులు ట్రాక్టర్లు ప్రైవేట్ వాహనాలలో భారీ .సంఖ్యలో తరలిరావడంతో ప్రధాన రహదారి సంభవించింది ముందస్తుగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు రైతుల డిమాండ్లను నెరవేర్చే వరకు తమ ఉద్యమం ఆగదంటూ రైతు ఐక్యవేదిక నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## భగయత్లో కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా విశేష పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,( నిజం న్యూస్) ఉప్పల్ భాగయత్ స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో బుధవారము తేదీ 02-10-24 న కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా విశేష పూజలు జరుగుతాయి ఉదయం 6:30 నిమిషాలకు అభిషేకం ప్రారంభమవుతుంది ఉదయం 8 గంటలకు 30 నిమిషాలకు కాలభైరవ హెూమం జరుగును మధ్యాహ్నం 12: 30 లకు అన్నదానం కార్యక్రమం జరుగుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమావాస్య సందర్భంగా జరుగు విశేష పూజలను పాల్గొని పూజ విజయవంతం చేయాలని స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని కాలభైరవ స్వామి ఆలయ కమిటీ తెలిపింది ,

# రైతుల సహకారంతోనే సంఘాల అభివృద్ధి..

**- రైతులు పండించిన ప్రతి గింజను కొనే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..**

**- రైతు కూలీలకు సైతం నెలకు వెయ్యి రూపాయలు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వనిది.**

**- గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని బి.ఆర్.ఎస్ బ్రష్టు పట్టించింది..**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30(నిజం న్యూస్):-పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సుల్తానాబాద్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 129 వ సర్వసభ్య సమావేశం సింగిల్ విండో చైర్మన్ లు శ్రీగిరి శ్రీనివాస్ గారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి సోమవారం రోజున ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సోసైటీ సభ్యులకు అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...గత10 సంవత్సరాల పాలనలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించిందని అన్నారు. రైతుల బాధలు పట్టించుకోలేదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు లక్ష రూపాయల రుణమాఫీ చేయని ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని కనీసం రైతుల వడ్డీ మాఫీ చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం బావ బావమరుదులు రాష్ట్ర రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభలో స్పష్టంగా హామీ ఇచ్చిన ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చూపించామని కొన్ని టెక్నికల్ ఇష్యూల వల్ల అక్కడక్కడ రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాలలో ఎక్కడికైనా వచ్చి నిరూపించే దమ్ముందని పేర్కొన్నారు. కేవలం కల్లబొల్లి మాటలతో కాలం గడిపే వారి మాటలు నమ్మవద్దని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం పంటకు ?500 రూపాయల బోనస్ ఇచ్చి తీరుతామని పేర్కొన్నారు. గతంలో రైతుల వద్ద వడ్లు కొనుగోలు చేసి అనేక ఇబ్బందులు పెట్టి కటింగ్ లు పెట్టిన చరిత్ర మీదని కమిషన్లకు కక్కుర్తి పడిన ప్రభుత్వం మీది అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒక్క కిలో కూడా కటింగ్ చేయకుండా రైతుల వడ్లు కొనుగోలు చేస్తున్నామని రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన ఐదు రోజుల్లోనే తమ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని పేర్కొన్నారు. రైతులను మోసం చేసే పార్టీ తమది కాదని రైతన్నలను రాజును చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రైతులు ఏ పంట పండించిన కొనుగోలు చేస్తామని సన్నరకం దొడ్డురకం అంటూ వంకలు పెట్టే ప్రభుత్వం కాదని పేర్కొన్నారు. రైతు కూలీలకు సైతం రైతులకు అందించే విధంగానే నెలకు 1000 రూపాయల చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని పేర్కొన్నారు. నిండు అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రతి సవాలు చేసిన వ్యక్తిని అని తాను అసెంబ్లీలో మాట్లాడినప్పుడు ఏ ఒక్క ప్రతిపక్ష ఎమ్మెల్యే సమాధానం చెప్పలేదని తాను ఉన్నదే రైతుల ప్రజల సేవ చేసేందుకుకనీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు , వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్, బ్యాంకు అధికారులు, సింగల్ విండో డైరెక్టర్లు, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పలువురు పాల్గొన్నారు.

# హిందువుల ఆరాధ్య దైవమైన తిరుమల తిరుపతి లడ్డు లో కల్తీ వ్యతిరేకిస్తున్న విశ్వహిందూ పరిషత్

**- స్వామివారి పవిత్ర లడ్డూ కల్తీ హిందూత్వంపై దాడి**

**-ఘటనపై సిట్టింగ్ జడ్జీచే విచారణ జరిపించాలి.**

**-నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి..**

**- హిందూ వ్యతిరేకులకు బుద్ధి చెప్తాం**

**- విహెచ్పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కరరావు..**

పెద్దపల్లిజిల్లాప్రతి నిధి సెప్టెంబర్30(నిజం న్యూస్ ): - పెద్దపల్లి జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ భాస్కరరావు మాట్లాడుతూ..తిరుమల తిరుపతి దేవస్థానం అందించే స్వామివారి పవిత్ర లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును వినియోగించడం యావత్ హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీనెయ్యి సరఫరా చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలో శాంతియుత ర్యాలీ చేపట్టి జిల్లా అదనపు కలెక్టరుకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జెండా చౌరస్తా వద్ద భాస్కరరావు మాట్లాడుతూ, లక్షలాదిమంది భక్తుల ధార్మిక చింతనను గాయపరచడమేనని, ఘోర అపచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఆలయ వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడం, అన్యమతస్తులను ఆలయ నిర్వహణలో అధికార స్థానాల్లో నియమించడం వల్ల ఈ ఘటన జరిగిందని అభిప్రాయపడ్డారు. హిందూ వ్యతిరేకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. సిట్టింగ్ జడ్జీచే విచారణ..స్వామివారి లడ్డూలో జంతుకొవ్వు వినియోగిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర, నిష్పక్షపాత న్యాయ విచారణ సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో జరిపించాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే హిందూ దేవాలయాలపై తమ నియంత్రణను నిలిపివేయాలని, హిందూ సమాజమే సొంతగా ధార్మిక సంస్థలను నిర్వహించడానికి అనుమతించాలని ఆయన డిమాండ్ చేశారు. హిందుత్వాన్ని గౌరవించే వారికి..హిందూ సంప్రదాయాలను అర్థం చేసుకుని గౌరవించే, అంకితభావం గల వ్యక్తులచే ధార్మిక సంస్థలు నిర్వహించబడాలని ఆయన ప్రభుత్వాలకు సూచించారు. దేవాలయాలు హిందూ సమాజంలోని అన్ని వర్గాల అవసరాలను తీర్చేలా చూసేందుకు ధార్మిక పరిషత్ ఏర్పాటును ప్రతిపాదిస్తున్నట్లు భాస్కరరావు తెలిపారు. శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ



అమర్ నగర్, శివాజీ చౌరస్తా, మెయిన్ రోడ్డు మీదుగా జెండా, కమాన్ వరకు కొనసాగింది. ర్యాలీలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవిందర్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ స్వరూప్ కిరణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం, బజరంగ్ దళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, మంచాల వరప్రసాద్, జుంజుపెల్లి దిలీప్, మాతృశక్తి సంయోజిక తార ఠాగూర్, మద్దెల శ్రీను, శివంగారి సతీష్, రాజం మహంత, మణికంఠ, చారి, తదితరలు పాల్గొన్నారు.

# ఇందిరాపార్క్, రైతుహామీల సాధన సదస్సు

**- మోసానికి దగాకు మారుపేరు రేవంత్ రెడ్డి, మూసి హైదరాబాధితులకు మేము అండగా ఉంటాం,**

**- ఈటల రాజేందర్ మల్కాజ్గిరి ఎంపీ,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30, ( నిజం న్యూస్ ) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి అధికారం నెత్తికి ఎక్కి ఎవరినీ లెక్కజేయని స్థాయికి ఎదిగిండు. కేసీఆర్ కి 6 ఏళు పడితే.. రేవంత్ కి మూడు నెలలే పట్టింది రెండింటి కోసం రేవంత్ ఇదంతా చేస్తున్నాడు,హైడ్రా బూచి చూపు బిల్డర్ల దగ్గర డబ్బులు వసూలు చేసి హైకమాండ్ కి డబ్బులు పంపడానికి. మూసీ ప్రక్షాళన పేరుతో లక్షన్నర కోట్లలో వచ్చే కమీషన్ కోసం. హైకోర్టు హైడ్రాపై స్పందించింది. ఈరోజు శుభదినం. హైకోర్టు తప్పు పట్టింది, అధికారులను కాదు రేవంత్ రెడ్డిని. రేవంత్ నీకు రేషం ఉంటే దిగిపో హామీల మీద రోడ్ మ్యాప్ ప్రకటించాలి. ఇప్పటివరకు ఎంత రుణమాఫీ అయ్యిందో పబ్లిక్ పోర్టలో పెట్టాలని డిమాండ్ చేస్తున్న. రుణమాఫీ చేయకుంటే నీ భరతం పట్టుడు ఖాయం. పేదల కన్నీళ్ళలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది బీ కేర్ ఫుల్.రేవంత్ రెడ్డి అబద్దాల హామీలు ఇస్తే నమ్మి ప్రజలు ఓట్లు వేశారు. మోసానికి, దగాకు మారుపేరు రేవంత్ . రాహుల్ గాంధీని కూడా బోల్తా కొట్టించారు. 2018 లో కూడా కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీ చేస్తా అన్నారు. ఆనాడే సాధ్యం కాదు అని చెప్పిన. మోసపు మాటలు అని చెప్పిన.కేసీఆర్ కూడా అలవికాని హామీ ఇచ్చారు. అడ్రస్ లేకుండా పోయారు. రుణమాఫీ చేస్తా అంటే.. రేవంత్ ను నమ్మి రైతులు ఓట్లు వేశారు. కేసీఆర్ ను ఓడించాలని ప్రజలు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు కాంగ్రెస్ కు ఓటు వేశారు. ఆరు గ్యారంటీలలో ఒక్క ఉచిత బస్సు తప్ప ఏమీ అమలు కాలేదు. 17900 కోట్లు రుణమాఫీ చేశామని సిఎం కార్యాలయం ప్రకటించింది తప్ప ఎక్కడా లెక్కలు చెప్పలేదు. దమ్ముంటే ఎంత అయ్యిందో లెక్కలతో సహా ప్రజా పోర్టల్ లో పెట్టాలని డిమాండ్ చేస్తున్న. బిజెపి, మోడీ మాట ఇస్తే తప్పరు. ఎరువుల కోసం లైన్లు కట్టే దౌర్భాగ్య స్థితి లేకుండా... కాంగ్రెస్ మూసేసిన రామగుండం ఎరువల ఫ్యాక్టరీని 6300 కోట్లతో ప్రారంభించి తెలంగాణలో ఎరువుల కొరత లేకుండా చేసిన మహనీయుడు మోదీ. దేశవ్యాప్తంగా రైతులకు 6 వేల రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం బీజేపీ.మమ్మల్న మీరు ప్రశించేది. రైతులకు అండగా ఉండేందుకే ఈ రోజు దీక్ష చేస్తున్నాం.రుణమాఫీ చేయకుంటే నీ భరతం పట్టుడు ఖాయం. హైడ్రా పేరిట డ్రామా చేస్తూ పేదల ఇళ్లను కూలుస్తున్నారు..మా పక్షాన కూడా దీక్ష చేయండి అని అడుగుతున్నారు. మూసీ ప్రక్షాళన చేస్తా అని మాట తప్పిన బి ఆర్ ఎస్ కు చిత్తశుద్ధి లేదు మీరే కొట్లాడాలి అని ప్రజలు కోరుతున్నారు. చర్లలో మంచినీరు లేదు. డ్రైనేజీ కంపు నీళ్ళతో నిండాయి. ఆ నీళ్లు బొర్లలోకి వచ్చి అవి తాగితే జబ్బులు వస్తున్నాయి. మిస్టర్ రేవంత్ రెడ్డి.. ఇంత పెద్ద నిర్ణయం తీసుకొనే ముందు ప్రజాప్రతినిధులను సంప్రదించావా ?క్యాబినెట్ లో చర్చించావా ? ఎమ్మెల్యే లకు చెప్పావా ? ఈయన్ను చూస్తే పేదల ఇళ్లను కూల్చి పేదల ఉసురు పోసుకున్న సంజయ్ గాంధీ గుర్తుకు వచ్చాడు. ఆయన వారసుడు ఈయన. అప్పట్లోనే మూసీలో రాతి కట్టడాలు కట్టి రక్షణ కల్పించారు. ఇప్పుడు కూడా చేయి. కానీ నీ ఉద్దేశ్యం మూసీ ప్రక్షాళన కాదు.ఎవడబ్బ సొమ్ము.. మా ఇల్లు గుంజుకోవడానికి నువ్వు ఎవరు ? హుస్సేన్ సాగర్ జలవిహార్, ప్రసాద్ ఇమాక్స్ , ప్యారడైజ్ ఎవరు కట్టారు. అవి వదిలిపెట్టి పేదల కొంపలు కూల్చే అధికారం నీకు ఎవడు ఇచ్చాడు పేదల కన్నీళ్ళలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది బీ కేర్ ఫుల్. తెలంగాణ ప్రజలారా మేము చెప్తుంది రాజకీయం కోసం కాదు. 50 రోజులుగా మేము చేసిన ప్రజపొరటానికి ఇప్పుడు హైకోర్టు స్పందించింది. ఈరోజు శుభదినం. హైకోర్టు తప్పు పట్టింది అధికారులను కాదు రేవంత్ రెడ్డిని. రేషం ఉంటే దిగిపో.. రంగనాథ్ నాకు ఎవరు చెప్పాల్సిన అవసరం లేదు అన్నారు,ఇప్పుడు ఏమంటున్నారు. మెదావుల్లారా హైదరాబాద్ చెరువు ఉపయోగపడడం లేదు. ఆ మురికి నీళ్ల తీసి మంచి నీటితో నింపేందుకు పోరాడండి.ఎకోలాజికల్ బ్యాలెన్స్ కాపాడాలంటే చెరువులు మంచి నీటితో నింపండి. సూరరం చెరువు కింద ఎప్పుడో పట్టాలు ఇస్తే 600 మంది ఇల్లు కట్టుకున్నారు. వాటిని కూలుస్తా అంటున్నారు. జొన్నబండలో తాతల కాలం నుండి ఉంటే ఇప్పుడు నోటీసులు ఇచ్చారు. గగన్ పహాడ్ లో బిజెపి కార్పొరేటర్ అని శ్రీనివాస రెడ్డి షెడ్లు కూలగొట్టడమే కాదు ఆ మిషన్ల మీద దోజర్లు ఎక్కించి ధ్వంసం చేశారు. అక్కడే వాటార్ ప్యాకెట్లు అమ్ముకుని బ్రతికే ఆమె నాకు కాన్సర్ కొడుకు ఉన్నారు.. ఇదే నా జీవనాధారం అని కాళ్ళమీద పడ్డా వదల్లేదు. చైతన్యపురి లో రెండు రోజుల్లో డెలివరీ అయ్యే మహిళను కూడా బయటకు నెట్టివేశారు. కిషన్ రెడ్డి హైడ్రా గురించి ఉత్తరం రాస్తే ఇంతవరకు సమాధానం లేదు. రెండింటి కోసం రేవంత్ ఇదంతా చేస్తున్నాడు : బిల్డర్ల దగ్గర డబ్బులు వసూలు చేసి హైకమాండ్ కి డబ్బులు పంపడానికి. మూసీ ప్రక్షాళన కాదు లక్షన్నర కోట్లలో వచ్చే కమీషన్ కోసం. దమ్ముంటే రుణమాఫీ చెయ్యి, రైతుబంధు ఇవ్వు.దమ్ముంటే ఆరు గ్యారంటీలు అమలు చేయి. కానీ ఇలా పేదల ఉసురు పోసుకోవద్దు ఈటల రాజేందర్ అన్నారు

## భగయత్ కాలనీలా డెవలప్మెంట్ కొరకై జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రా పాలి ని కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 30,( నిజం న్యూస్) రామంతపూర్ బాగాయత్ కాలనీలు ఏర్పడి దాదాపు 20 సంవత్సరాలు గడచిన కానీ ఎటువంటి అధికారిక గుర్తింపు లేకుండా ఉన్న కారణంగా ఎటువంటి డెవలప్మెంట్ కు నోచుకోలేకపోయాయి. ల్యాండ్ అక్విసిషన్ 2005-2006 చేయడం జరిగింది ఇది అందరికీ మనందరికీ తెలిసిన విషయమే. అప్పటి ప్రభుత్వం 2020 నవంబర్లో డి నోటిఫికేషన్ చేసి గెజిటెడ్ రావడం జరిగింది. కానీ ఇప్పటివరకు జిహెచ్ఎంసిలో విలీన ప్రక్రియ జరగలేదు. ఎటువంటి అధికారిక గుర్తింపు పనులుజరగలేదు. ఇండ్లు కట్టారు కానీ పర్మిషన్ లేదు ఇంటి నంబర్లు ఇవ్వలేదు. కావున రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు బాగాయత్ కాలనీలా ప్రజలతో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్ర పాలి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి కమిషనర్ సానుకూలంగా స్పందించి జిహెచ్ఎంసిలో విలీన ప్రక్రియ మొదలు పెట్టాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దానితో బాగాయత్ కాలనీల ప్రజలు ఈ యొక్క ప్రక్రియకు సహకరించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులు రాజేశ్వరరావు, తిక్కా రెడ్డి,అల్లాడి నిరంజన్ గౌడ్, పెంటమ్ రాజు, విద్యాసాగర్ శర్మ పాల్గొన్నారు.

